RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :181 బుధవారం , అక్టోబర్ 22, 2025, పేజీలు -20 వెల :5/-





## అమరుడైన పోలీస్ కుటుంబానికి

# రూ.1 కోటి, ఉచితంగా భూమి..

-అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది.
-శ్రమిస్తూ తెలంగాణ పోలీసులు దేశానికే ఆదర్శంగా నిలిచారు.
-'ఫ్రెండ్లీ పోలీసింగ్' అంటే చట్టాన్ని గౌరవించే పౌరుల కోసమే, చట్టాన్ని ఉల్లంఘించే వారికి కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి
-తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలి అనేది మా ప్రభుత్వ సంకల్పం.
- ప్రమోద్ కుటుంబానికి అండగా ఉంటాం
-మెడికల్ సీట్ల లోను పోలీస్ అమరుల పిల్లలకు ప్రత్యేకంగా సీట్లను కేటాయిస్తున్నాం.
-టెక్నాలజీ రూపంలో ఎదురవుతున్న సవాళ్లకు టెక్నాలజీతోనే తెలంగాణ పోలీసులు సమాధానం చెబుతున్న తీరు భేష్.

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** పోలీస్ అంటేనే సమాజానికి ఒక నమ్మకం, భరోసా అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గోషామహాల్?లో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పోలీస్? ఫ్లాగ్? డే పరేడ్ కార్యక్రమానికి సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన పోలీస్ అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరులకు సీఎం నివాళులు అర్పించారు. విధి నిర్వహణలో ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సి వచ్చినా పోలీస్ వెనుకడుగు వేయడని చెప్పారు. ఒకవైపు



 నెత్తురు చిందుతున్నా... మన రక్షణ కోసం ప్రాణాలు అర్పించిన వీరులు ఎందరో ఉన్నారని గుర్తు చేశారు. విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన ఎందరో పోలీసు అమర వీరులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని సీఎం వ్యాఖ్యానించారు. ఆ బాధ్యతతోనే దేశవ్యాప్తంగా ప్రతీ సంవత్సరం 'అక్టోబరు 21'న 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం'గా ఘనంగా నిర్వహించుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో వీరమరణం పొందిన పోలీసు అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా 191 మంది పోలీస్ సిబ్బంది, తెలంగాణ రాష్ట్రంలో ఆరుగురు పోలీసులు విధి నిర్వహణలో ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు.గ్రేహౌండ్స్ -మిగతా2లో



## సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని

# పరామర్శించిన డీజీపీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రౌడీ షీటర్ రియాజ్ చేతులో మృతి చెందిన సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని డీజీపీ శివధర్ రెడ్డి, ఐజి చంద్రశేఖర్ రెడ్డి, సీపీ సాయి చైతన్య పరామర్శించారు. కానిస్టేబుల్ ప్రమోద్ భార్యకు ఆర్థిక సహాయం చెక్కుతో పాటు 300 గజాల ఇంటి స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్స్‌ను డీజీపీ అందజేశారు.ఈ సందర్భంగా కానిస్టేబుల్ ప్రమోద్ భార్య మాట్లాడుతూ.. డీజీపీ సార్ తమ కుటుంబానికి భరోసా ఇచ్చారన్నారు. ఏ సమయంలో ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటామన్నా తెలంగాణ ప్రభుత్వంకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నా భర్త లేని లోటు తీర్చలేరు మిగతా2లో

# రియాజ్ ఎన్‌కౌంటర్

## మానవ హక్కుల వేదిక కీలక ప్రకటన



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులో ప్రధాన నిందితుడైన రియాజ్ పోలీసుల ఎన్‌కౌంటర్ లో మృతి చెందిన ఘటన వివాదాస్పదంగా మారింది. పోలీసులు ఇది ఆత్మరక్షణ కోసం జరిగిన కాల్పులని చెబుతుండగా, ఇది బూటకపు ఎన్‌కౌంటర్ అని ఆరోపిస్తూ తెలంగాణ మానవ హక్కుల వేదిక తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు మానవ హక్కుల వేదిక ఒక ప్రకటన విడుదల చేసింది. "రియాజ్ ఎన్‌కౌంటర్‌లో పాల్గొన్న పోలీసులను వెంటనే సస్పెండ్ చేసి, వారిపై హత్య కేసు నమోదు చేయాలి. ఈ ఘటనను హైకోర్టు, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా స్వీకరించి, చట్టాన్ని ఉల్లంఘించిన వారికి శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి" అని ఆ ప్రకటనలో కోరింది. 2లో




## బీఆర్ఎస్ 40 మంది స్టార్ క్యాంపెయినర్స్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం 40 మంది స్టార్ క్యాంపెయినర్స్ నియమించింది బీఆర్ఎస్ పార్టీ. అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు సహా.. 40 మంది సీనియర్ నేతల పేర్లను విడుదల చేసింది. నవంబర్ 11న జరగనున్న ఈ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గోపీనాథ్‌ను అధికారిక అభ్యర్థిగా ప్రకటించిన బీఆర్ఎస్, క్యాంపెయిన్‌ను మరింత బలోపేతం చేయడానికి ఈ చర్య తీసుకుంది. ఈ జాబితాలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, మహమూద్ అలీ, పి. సబితా ఇంద్రా రెడ్డి, ఎమ్మెల్యేలు కలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు తదితరులు-మిగతా2లో

## పోలీసు వీరులారా.. మీ త్యాగాలను ఈ దేశం ఎన్నటికీ మరవదు

-రాజ్ నాథ్, బండి సంజయ్




ఢిల్లీలోని జాతీయ పోలీస్ స్మారక స్థూపం వద్ద అసువులు బాసిన పోలీస్ అమర వీరుల సేవలను స్మరిస్తూ కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ మేరకు బండి సంజయ్ అధికారికంగా వేదికగా ప్రకటన విడుదల చేశారు. 'పోలీసు వీరులారా.. మీ త్యాగాలను ఈ దేశం ఎన్నటికీ మరవదు. ప్రజాస్వామ్యంలో తుపాకీ ఉండాల్సింది పోలీసుల, సైనికుల చేతుల్లోనే. బుల్లెట్ ను నమ్ముకున్న వాళ్లు కాలగర్భంలో కలిసిపోతారన్నది చరిత్ర చాటిన సత్యం. బ్యాలెట్ ను నమ్ముకున్న వాళ్లను ప్రజాస్వామ్య వాదులంతా స్వాగతించి అక్కున చేర్చుకుంటారన్నది అక్షర సత్యం. బుల్లెట్ ద్వారా సాధించింది. ఏమీ -మిగతా2లో

## ఈ నెల 24న భారత్ బంద్‌కు పిలుపు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఝంద్రం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'కు వ్యతిరేకంగా ఈ నెల 23వరకు నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు మావోయిస్టు పార్టీ ప్రకటించింది. ఈ నెల 24న భారత్ బంద్‌కు పిలుపునిస్తూ పార్టీ కేంద్ర అధికార



ప్రతినిధి అభయ్ పేరుతో లేఖ విడుదల చేసింది. కగార్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చింది. కేంద్రంలోని ప్రతిపక్ష పార్టీలు దీనికి మద్దతివ్వాలని కోరింది.

## ముగిసిన నామినేషన్ల పర్వం..

150కి పైగా నామినేషన్లు దాఖలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికకు నామినేషన్ల గడువు ముగిసింది. ఈ నియోజకవర్గం నుంచి మొత్తం 150కి పైగా నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్ దాఖలు చేయడానికి మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ఉండగా, ఆ సమయానికి గేటు లోపల ఉన్నవారికి నామినేషన్ దాఖలు చేయడానికి అవకాశం -2లో




## జీవన్ రెడ్డి ఆరోపణలపై అధ్యయనం చేస్తాం..

### సురేఖ వివాదం ముగిసింది




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తనను మానసికంగా హింస పెడుతున్నారని.. కాంగ్రెసోడు అడిగితే అభివృద్ధి చేయరా? అంటూ ఆ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి చేసిన భావోద్వేగ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. జీవన్ రెడ్డి తమ సీనియర్ నేత అని.. ఆయన చెప్తున్న అంశాలను పరిశీలిస్తామని చెప్పారు. జీవన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలపై అధ్యయనం చేస్తామన్నారు. జీవన్ రెడ్డికి ఏమైనా సమస్యలుంటే అక్కడి మంత్రి లక్ష్మణ్ పరిష్కరిస్తారని చెప్పారు. మంత్రుల్లో తనకంటే సీనియర్లు ఉన్నారని. తనకంటే జూనియర్లు ఉన్నారని వ్యాఖ్యానించారు. నిన్నటితో మంత్రి కొండా సురేఖ వివాదం ముగిసిందని చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు మాట్లాడేప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు. సున్నితమైన అంశాలపై స్పందించేటప్పుడు సంయమనం పాటించాలన్నారు. కొండా సురేఖతో మాట్లాడమని సీఎం రేవంత్ ఆదేశించారని.. ముఖ్యమంత్రికి మంత్రులందరూ సమానమేనని స్పష్టం చేశారు. 2లో

## హరీష్‌కు మంత్రి అడ్లూరి ఛాలెంజ్ 2

## సర్కార్‌కు బుద్ధి రావాలంటే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి 2

## ఆ ధైర్యం మీకు లేదా.. పార్టీ ఫిరాయింపుదారులకు కేటీఆర్ సూటి ప్రశ్న 2

కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపైనర్స్ లిస్ట్‌లో దానం నాగేందర్ పేరు చేర్చటం సిగ్గు చేటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు.




## నవీ ముంబైలో ఘోర అగ్నిప్రమాదం

చిన్నారి సహా నలుగురి సజీవదహనం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దీపావళి పండుగ వేళ నవీ ముంబైలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వాషి సెక్టార్-14లోని రహేజా రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో గత రాత్రి భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ దుర్ఘటనలో ఆరేళ్ల చిన్నారి సహా మొత్తం నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో పది మంది వరకు గాయపడినట్లు సమాచారం. రహేజా రెసిడెన్సీలోని 10వ అంతస్తులో తొలుత -మిగతా2లో

## దేశరాజధాని ఢిల్లీలో డేంజర్ బెల్స్



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దేశ రాజధాని ఢిల్లీ వాతావరణం పూర్తిగా కలుషితం అయిపోయి ంది. దీనికి దీపావళి పండుగ పూట ఒక్కసారిగి ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 350 దగ్గర నమోదైంది. ప్రమాదకర స్థాయిలో గాలి నాణ్య త నమోదు కావడంతో పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు .వాస్తవంగా ఢిల్లీ లో గ్రీన్ కాకర్స్ కాల్చుకు నేందుకు దేశ సర్వో న్నత న్యాయస్థానం ఆదేశా లు ఇచ్చింది. అంతే కాకుండా దీనికంటూ ఒక సమయాన్ని కూడా కేటాయించింది. కానీ గ్రీన్ కాకర్స్ కాకుండా పెద్ద ఎత్తున మందుగుండు -మిగతా2లో

## సీసీఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబాన్ని పరామర్శించిన డీజీపీ

-మొదటి పేజీ తరువాయి: కానీ, మా కుటుంబానికి జరిగినట్లు మరో కుటుంబానికి జరుగకుండా టాస్క్‌కు వెళ్ళేటప్పుడు పోలీసులకు వెపన్స్ కల్పించాలని ప్రమోద్ భార్య కోరారు. అనంతరం, డీజీపీ శివధర్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రియాజ్‌ను పట్టు కోవడంలో పోలీసులకు సహకరించి గాయపడ్డ ఆసీఫ్‌కు రూ. 50 వేల రివార్డు అందించామన్నారు. కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి కోటిరూపాయల ఎక్స్ గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పిస్తున్నట్లు తెలిపారు. రియాజ్ ఎన్ కౌంటర్‌పై విచారణకు ఆదేశించామని, డీఎస్పీ స్థాయి అధికారితో విచారణ చేయిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో 65 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారని, వారందరూ జన జీవన స్రవంతి లోకి రావాలని డీజీపీ శివధర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## రియాజ్ ఎన్‌కౌంటర్ మానవ హక్కుల వేదిక కీలక ప్రకటన

-మొదటి పేజీ తరువాయి: రియాజ్ చేతిలో ప్రాణాలు కోల్పోయిన కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబానికి తాము ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు పేర్కొంది. మరోవైపు, ఎన్‌కౌంటర్‌కు దారితీసిన పరిస్థితులపై నిజామాబాద్ సీపీ సాయి చైతన్య వివరాలు వెల్లడించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రియాజ్, తాను ఉన్న గది అద్దాలను పగలగొట్టాడని తెలిపారు. ఆ శబ్దం విని తనిఖీ కోసం వెళ్లిన పోలీసుల నుంచి రియాజ్ తుపాకీ లాక్కొని, వారిపైనే కాల్పులు జరిపేందుకు ప్రయత్నించాడని వివరించారు. ఈ క్రమంలో, ఆత్మరక్షణ కోసం ఆర్ఐ (రిజర్వ్ ఇన్‌స్పెక్టర్) గత్యంతరం లేక రియాజ్‌పై కాల్పులు జరపాల్సి వచ్చిందని, ఈ కాల్పుల్లో అతను మరణించాడని సీపీ స్పష్టం చేశారు.

## పోలీసు వీరులారా.. మీ త్యాగాలను ఈ దేశం ఎన్నటికీ మరవదు

-మొదటి పేజీ తరువాయి: ఏమీ లేదు, ప్రపంచ వ్యాప్తంగా బ్యాలెట్ కు, బుల్లెట్ కు మధ్య ప్రతి ఘటనలో చివరకు గెలిచింది బ్యాలెట్ మాత్రమే. భారతీయ జనతా పార్టీ మొదటి నుండి బుల్లెట్ ను వ్యతిరేకిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ హోంమంత్రి అమిత్ షా మార్గదర్శకంలో కొనసాగుతున్న మావోయిస్టు నిర్మూలన తుది అంకానికి చేరుకుంది. బుల్లెట్ ను నమ్ముకున్న వాళ్ల పశ్చాత్తాపంతో ఆయుధాలను వదిలి జన జీవన స్రవంతిలోకి రావడాన్ని స్వాగతిస్తున్నాం. రాబోయే మార్చి నాటికి మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించడం తథ్యం' అని పేర్కొన్నారు.

## ముగిసిన నామినేషన్ల పర్వం..

-మొదటి పేజీ తరువాయి: బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు.ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్రులు, రీజినల్ రింగ్ రోడ్డు బాధిత రైతులు, ఓయూ, నిరుద్యోగ సంఘాల నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. రేపటి నుంచి నామినేషన్లను పరిశీలించనున్నారు. అక్టోబర్ 24 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంది. నవంబర్ 11న పోలింగ్ జరగనుండగా, 14న ఫలితాలు వెల్లడికానున్నాయి.

## నవీ ముంబైలో ఘోర అగ్నిప్రమాదం..

-మొదటి పేజీ తరువాయి: తొలుత మంటలు చెలరేగాయి. అవి వేగంగా పైనున్న 11, 12 అంతస్తులకు కూడా వ్యాపించడంతో దట్టమైన పొగలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మంటలను అదుపులోకి తీసుకువచ్చినప్పటికీ, అప్పటికే నలుగురు మృతి చెందారు. మృతులను వేదిక సుందర్ బాలకృష్ణన్ (6), ఆమె తండ్రి సుందర్ బాలకృష్ణన్ (44), కమలా హీరాలాల్ జైన్ (84), పూజా రాజన్ (39)గా గుర్తించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనలో గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పండుగ రోజు జరిగిన ఈ దుర్ఘటనతో అపార్ట్‌మెంట్ వాసులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మరోవైపు, నిన్న ఉదయం ముంబైలోని కఫే పరేడ్ ప్రాంతంలో జరిగిన మరో అగ్నిప్రమాదంలో 15 ఏళ్ల బాలుడు మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారు. ఎలక్ట్రిక్ వైరింగ్, ఈవీ బ్యాటరీల కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. కేవలం 20 నిమిషాల్లోనే మంటలను అదుపులోకి తెచ్చినట్లు వారు వెల్లడించారు.

## దేశరాజధాని ఢిల్లీలో డేంజర్ బెల్స్

-మొదటి పేజీ తరువాయి: మందుగుండు సామాగ్రి కాల్చినట్లుగా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుతం వాతావరణం చాలా మబ్బుగా కనిపిస్తోంది. పూర్తిగా గాలి నాణ్యత కోల్పోయింది. దీంతో గ్రీన్ క్రాకర్స్ కాకుండా విపరీతంగా రాకెట్లు, బాణాసంచా కాల్చి ఉంటారని అనుమానిస్తున్నారు. ఎక్కువసేపు కాలుష్యానికి గురైతే ఆస్తమా, బ్రోన్కైటిస్ వంటి శ్వాసకోశ వ్యాధులు తీవ్రమవుతాయని.. అంతేకాకుండాగుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయని డాక్టర్లు వార్నింగ్ ఇస్తున్నారు.

## అమరుడైన పోలీస్ కుటుంబానికి రూ.1 కోటి, ఉచితంగా భూమి..

-మొదటి పేజీ తరువాయి: గ్రేహౌండ్స్ కమాండోలు.. టి. సందీప్, వి.శ్రీధర్, ఎన్. పవన్ కళ్యాణ్లు సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ వీరమరణం పొందారని చెప్పారు. అసిస్టెంట్ కమాండెంట్ బానోతు జవహర్లాల్, నల్గొండ కానిస్టేబుల్ బి.సైదులు విధినిర్వహణలో మరణించారని అన్నారు. మూడు రోజుల కింద నిజామాబాద్‌లో సీసీఎస్ కానిస్టేబుల్ ఎంపల్లి ప్రమోద్ కుమార్ విధి నిర్వహణలో వీర మరణం చెందారని గుర్తుచేశారు. భర్త ప్రమోద్ ను పోగొట్టుకున్న అతని భార్య ప్రణీతకు, అతి చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన అతని ముగ్గురు కుమారులకు, వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒక కోటి రూపాయలు ఎక్స్ గ్రేషియా, అమరుడైన కానిస్టేబుల్ పదవీ విరమణ వరకు లాస్ట్ పే డ్రాన్ సాలరీతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 300 గజాల ఇంటి స్థలం మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వీటితోపాటు పోలీస్ భద్రత సంక్షేమం నుండి రూ.16 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటిస్తున్నట్లు తెలిపారు. పోలీస్ వెల్ఫేర్ నుండి రూ.8 లక్షలు ఎక్స్ గ్రేషియాను ప్రమోద్ కుటుంబానికి చెల్లించి వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. 29-06-2008 న ఒరిస్సాలో మావోయిస్టుల దాడిలో మరణించిన 33 మంది పోలీస్ కుటుంబాలకు గాజులరామారంలో 200 గజాల స్థలం కేటాయించామన్నారు. తెలంగాణ పోలీస్ శాఖ అవలంబిస్తున్న విధానాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలవడం మా ప్రభుత్వానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఇండియా జస్టిస్ రిపోర్ట్ 2025 ప్రకారం, దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖకు ప్రథమ స్థానం లభించిందని ట్ తెలిపారు. అదేవిధంగా, పాస్‌పోర్ట్ వెరిఫికేషన్ విధానంలోనూ విదేశాంగ శాఖ నుంచి ప్రత్యేక అభినందనలు పొందిందని చెప్పారు. ఈ విజయాలు తెలంగాణ పోలీస్ సిబ్బంది నిరంతర కృషి, అంకితభావానికి నిదర్శనమని చెప్పారు. ఇలాగే, ప్రజల భద్రత, శాంతిని కాపాడుతూ, తెలంగాణ పోలీస్ శాఖ దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగాలని ఆశిస్తున్నట్లు చెప్పారు.

## బీఆర్ఎస్ 40 మంది స్టార్ క్యాంపెయినర్స్

-మొదటి పేజీ తరువాయి: ఈ నాయకులు రోడ్ షోలు, పబ్లిక్ మీటింగులు, డోర్-టు-డోర్ క్యాంపెయిన్‌ల ద్వారా ఓటర్లను చేరుకుని, పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు కృషి చేస్తారు. కేసీఆర్.. పార్టీ అభ్యర్థికి బీ-ఫారమ్ ఇంకా రూ.40 లక్షల చెక్‌ను అందజేసిన సందర్భంగా, ఈ క్యాంపెయినర్ల జాబితా విడుదల చేసినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ ఉప ఎన్నిక కాంగ్రెస్ ప్రభుత్వంపై రిఫరెండమ్‌లా ఉంటుందని కేటీఆర్ స్పష్టం చేశారు. 'కాంగ్రెస్‌లోని 420 హామీలు ఓటర్లను మోసం చేశాయి. బీఆర్ఎస్ పాలనలో రైతులు, కార్మికులు, మహిళలు అందరూ ప్రయోజనాలు పొందారు' అని ఆయన చెప్పుకొచ్చారు. ఈ క్యాంపెయిన్ ద్వారా బీఆర్ఎస్, సానుభూతి ఫ్యాక్టర్‌ను కూడా ఉపయోగించుకుని, జూబ్లీహిల్స్‌లో విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పార్టీ వార్ రూమ్‌ను కూడా ఏర్పాటుచేసి, క్యాంపెయిన్ వ్యూహాలను రూపొందిస్తోంది.ఈ ఎన్నికలు బీఆర్ఎస్ పునరుద్ధరణకు కీలకమైనవిగా మారతాయని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## జీవన్ రెడ్డి ఆరోపణలపై అధ్యయనం చేస్తాం.. సురేఖ వివాదం ముగిసింది

-మొదటి పేజీ తరువాయి: సురేఖకు ఉన్న ఇబ్బందులను ముఖ్యమంత్రితో చెప్పానని.. తన కూతురు పొరపాటున మాట్లాడిందని కొండా దంపతులు విచారం వ్యక్తం చేశారని తెలిపారు. ఇక నుండి ఏ సమస్య ఉన్నా తనకే చెప్పమని సురేఖతో సీఎం రేవంత్ చెప్పారని వివరించారు. పార్టీలో ఉన్న సమస్యలను క్రమశిక్షణ కమిటీ పరిష్కరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో సమస్యలను చాలా పెద్ద మనసుతో పరిష్కారం చేసుకుంటామని చెప్పారు. తనను హలాల్ చేసి రోజుకింత ఎందుకు చంపేస్తున్నారు? అంటూ సోమవారం జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఒకేసారి చంపండంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముందు అసహనం వ్యక్తం చేశారు. కమిటీలు, కాంట్రాక్టులు బీఆర్ఎస్ నుంచి వచ్చినవారికే ఇస్తున్నారని మండిపడ్డారు. తాము వలసదారులమేమీ కాదని ఆగ్రహించారు. తాము కాంగ్రెస్ కౌలుదారులం కాదని.. పట్టాదారులమంటూ వ్యాఖ్యానించారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై జీవన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. 'వాడెవడు అసలు మా మీద పెత్తనం చెలాయించడానికి? మేము చెప్తే అభివృద్ధి చేయడం లేదు! ఫిరాయింపు ఎమ్మెల్యేల మాటలు వింటున్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు అడిగితేనే అభివృద్ధి చేస్తాం అని బోర్డు పెట్టుకున్నారా?' అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## హరీష్‌కు మంత్రి అడ్లూరి ఛాలెంజ్

-మొదటి పేజీ తరువాయి: మాజీ మంత్రి హరీష్ రావుకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఛాలెంజ్ విసిరారు. కేబినెట్‌పై బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని.. కేబినెట్ సమావేశంలో వ్యక్తిగత అంశాలు చర్చ చేయలేదని తాను ప్రమాణం చేస్తానని మంత్రి స్పష్టం చేశారు. అలాగే ఈ వ్యవహారంపై మాజీ మంత్రికి సవాల్ విసిరారు మంత్రి. 'సిద్దిపేట వెంకటేశ్వర ఆలయంలో ప్రమాణం చేద్దామా? హరీష్ సెంటిమెంట్‌గా భావించే దేవుడిపై ప్రమాణం చేయగలడా? ఇద్దరం తడిబట్టలతో ప్రమాణం చేద్దామా? మా తల్లి తండ్రులపై ప్రమాణం చేసి నేను ప్రమాణం చేస్తాను. నేను ముఖ్యమంత్రి అనుమతి తీసుకొని వస్తాను. నువ్వు (హరీష్) ఆరోపించిన విషయాలను నిజమని ప్రమాణం చేయగలవా? ఏ శనివారం వస్తారో హరీష్ రావు చెప్పాలి. ఛాలెంజ్‌ను హరీష్ స్వీకరించాలి. కొండా సురేఖ బిడ్డ.. మా అందరికీ బిడ్డ లాంటిదే' అంటూ మంత్రి అడ్లూరి పేర్కొన్నారు.హరీష్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేబినెట్ మంత్రులను దండుపాళ్యం బ్యాచ్ అంటారా అంటూ ఫైర్ అయ్యారు. కేబినెట్లో జరగని విషయాలను జరిగాయని ప్రచారం చేయడం దుర్మార్గమని మండిపడ్డారు. అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ పార్టీ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలపై దాదాపు 600 పైగా ఎఫ్ఐఆర్ లు నమోదు చేశారని తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులపై గత ప్రభుత్వం క్రూరంగా ప్రవర్తించిందని విమర్శించారు. రైతుల చేతులకు బేడీలు వేసిన చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిదన్నారు. పదేండ్లు మేమే రాజులం తామే మంత్రులం అన్నట్టు వ్యవహరించారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ దుయ్యబట్టారు.

## సర్కార్‌కు బుద్ధి రావాలంటే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి

-మొదటి పేజీ తరువాయి: బస్తీలో ఉండే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు కేసీఆర్ బస్తీ దవాఖానలు ప్రారంభించారని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు గుర్తుచేశారు. కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కు బుద్ధి రావాలంటే జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం ఓల్డ్ లింగంపల్లి బస్తీ దవాఖానను ఆయన సందర్శించి మాట్లాడారు. 'బస్తీ ప్రజలకు ఇబ్బంది కలగవద్దు. తమ గడప దగ్గరనే, తమ వాకిట్లోనే వైద్యం అందించాలని ఉద్దేశ్యంతో దేశంలోనే మొట్టమొదటిసారిగా బస్తీ దవాఖానలను బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించడం జరిగింది.' అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 450 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తే..ఒక్క హైదరాబాదులోనే 350 బస్తీ దవాఖానలు ఏర్పాటు చేశామని హరీశ్ చెప్పారు. తమ హయాంలో 110 రకాల మందులు ఉచితంగా అందించే వాళ్ళమని పేర్కొన్నారు. 130 రకాల పరీక్షలను ఉచితంగా చేసి పేషంట్ల ఫోన్ లకే రిపోర్టులు పంపించే వాళ్ళమని వివరించారు. ఆరు నెలల నుండి జీతం రావడం లేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. బస్తీ దవాఖానలో పనిచేసే సిబ్బందికి ఆరు నెలల నుంచి జీతాలు రాకపోతే వారు పని ఎలా చేస్తారు? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పేదొకటి చేసేదొకటని ఎద్దేవా చేశారు. ఒకటో తారీకు అందరికీ జీతాలు ఇస్తామని చెప్తున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం బస్తీ దవాఖానాలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరు నెలల నుంచి జీతం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం 60, 70 రకాల మందులు మాత్రమే అందుబాటులో ఉన్నాయని.. 40 రకాల మందులు సప్లై లేదని హరీశ్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో 108 సర్వీస్ సకాలంలో రాకపోవడం వల్ల, వైద్యం అందకపోవడం వల్ల మనిషి ప్రాణం పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్పిటల్లో కేసీఆర్ కిట్టు ఇవ్వకపోవడం వల్ల 20% డెలివరీలు ప్రైవేటు ఆసుపత్రికి బదిలీ అయ్యాయని చెప్పారు. కేసీఆర్ మీద కోపంతో పథకాలను బంద్ చేస్తే పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. ఎంతసేపు మద్యం దుకాణాలు పెంచుదామా, సారా ఎట్లా అమ్ముదామా, పైసలు ఎట్ల సంపాదిద్దామా, అని తప్ప రేవంత్ రెడ్డికి వేరే ఆలోచన లేదన్నారు. వైన్ షాపుల టెండర్లకు రెండు లక్షల నుండి మూడు లక్షలకు పెంచి అడ్డగోలుగా డబ్బు సంపాదించాలని రేవంత్ రెడ్డి చూస్తున్నాడని ఆరోపించారు. జనం తాగాలే ఊగాలే రేవంత్ రెడ్డి కిట్టి నిండాలే కానీ.. ఒకనాడు అయినా ప్రజా ఆరోగ్య వ్యవస్థపై రివ్యూ చేసావా రేవంత్ రెడ్డి? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో బస్తీ ప్రజలు కూడా ప్రశంసించడం లేదన్నారు. తమ హాయంలో ప్రైవేట్ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోతే సేవలు నిలిపివేస్తామని హెచ్చరించాయన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ కింద రూ.7,000 కోట్ల చెల్లింపులు చేసిందని గుర్తు చేశారు. రూ.3000 కోట్లు సీఎంఆర్ఎఫ్ కింద అప్పటికి ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్ పనిచేయడం లేదన్నారు.

## ఆ ధైర్యం మీకు లేదా.. పార్టీ ఫిరాయింపుదారులకు కేటీఆర్ సూటి ప్రశ్న

-మొదటి పేజీ తరువాయి: కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపైనర్స్ లిస్ట్‌లో దానం నాగేందర్ పేరు చేర్చటం సిగ్గు చేటని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఇబ్రహీంనగర్‌లోని బస్తీ దవాఖానను సందర్శించిన కేటీఆర్.. పేషెంట్‌ల సమస్యలపై ఆరా తీశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దానం నాగేందర్ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నారని ఎవరు చెప్పారని ప్రశ్నించారు. ఏ పార్టీలో ఉన్నామో దమ్ముంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలు చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి నీతి ఉందా అంటూ నిలదీశారు. పార్టీ మారినోళ్ళకు సిగ్గు లేదని.. ఏ పార్టీలో ఉన్నామో చెప్పే ధైర్యం లేదంటూ మండిపడ్డారు. పార్టీ మారలేదని స్పీకర్ దగ్గర అబద్ధాలు చెప్తున్నారన్నారు. ఏఐసీసీ అంటే.. ఆల్ ఇండియా కరపర్షన్ కమిటీ అంటూ మాజీ మంత్రి దుయ్యబట్టారు. విజయోత్సవాలు ఎందుకు చేయాలో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలన్నారు. ప్రజారోగ్యం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లెక్కలేదని విమర్శించారు. రాజకీయాలు కాదని.. ప్రజల ప్రాణాలను ముఖ్యమంత్రి పట్టించుకోవాలని హితవుపలికారు. మున్సిపల్ మంత్రి లేక.. పట్టించుకునే వారు లేక హైదరాబాద్ అనాధగా మారిందన్నారు. హైదరాబాద్ సిటీ చెత్త చెదారంతో నిండిపోయిందని విమర్శించారు. బస్తీ దావాఖాన సిబ్బందికి జీతాలు ఇవ్వాలని... ఆశా వర్కర్లు, అంగన్ వాడీ సిబ్బందికి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బస్తీ దవాఖానలకు సుస్తీ చేసిందంటూ మండిపడ్డారు. నిర్మాణ పనులు పూర్తి చేయకుంటే.. టిమ్స్ ఆసుపత్రుల ముందు వెయ్యి మందితో ధర్నా చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వానికి గుర్తు చేయటం కోసమే బస్తీ దవాఖానాల్లో ఆకస్మిక తనిఖీలను చేపట్టామని తెలిపారు. బస్తీ దవాఖానాల్లో కనీసం మందులు కూడా అందుబాటులో లేవన్నారు. కేసీఆర్ ముందు చూపుతో కరోనా సమయంలో కూడా ప్రజలు వైద్యం కోసం ఇబ్బందులు పడలేదని గుర్తుచేశారు. పట్టణంలో ఉండే పేదల కోసమే కేసీఆర్ 450 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారని తెలిపారు. వైద్య పరీక్షలు ఉచితంగా చేసే టీ డయాగ్నస్టిక్స్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర గీతా పనివారుల సంఘం 68వ ఆవిర్భవ దినోత్సవం

**కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 21.**

కోటగిరి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గీతా పనివార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గీతా పనివారుల సంఘం 68 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా కోటగిరి బస్టాండ్ ఆవరణలో సంఘం జెండాను తెలంగాణ గీత పని వారుల సంఘం మండల అధ్యక్షులు బి. వెంకట్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గీతా పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి విట్టల్ గౌడ్ మాట్లాడుతూ.... ప్రముఖ స్వతంత్ర సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ ధర్మబిక్షం (మాజీ పార్లమెంటు సభ్యులు) వారి నాయకత్వాన ఖమ్మం జిల్లాలో 1957లో గీతా పనివాళ్ల సంఘం స్థాపించడం జరిగిందన్నారు.ఆయన చూపిన



దారితోని గీత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడి హక్కులు సాధించుకోవడం జరిగింతుందన్నారు. నల్గొండ జిల్లా నుండి మూడు సార్లు పార్లమెంటు సభ్యుడిగా, రెండుసార్లు ఎమ్మెల్యేగా కొనసాగారన్నారు. ధర్మబిక్షం గీత కార్మికుల సమస్యలపై పార్లమెంటులో ఇటు శాసనసభల్లో నిరంతరం పోరాడిన నాయకుడన్నారు. గీతా సొసైటీలు గీత కార్మికులకు పెన్షన్లు గీతా సొసైటీలకు ఐదు ఎకరాల వన పెంపకానికి గీతా పని వాళ్ళ సంఘం ఎంతో కృషి చేసి పోరాడి హక్కులు సాధించుకుందని గీతా పని వాళ్ళ సంఘం అంటే ఒక చరిత్ర గల సంఘం అని అన్నారు. రాబోయే రోజుల్లో గీత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో గీతా పనివారు సంఘం నాయకులు గీతా కార్మికులు ఎం. కృష్ణ గౌడ్ అర్జున్ గౌడ్ సాయికృష్ణ గౌడ్ శ్రీధర్ గౌడ్ రాజా గౌడ్ యాదిరి గౌడ్ మొగులాగౌడ్ బాలాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ హత్య కేసులో నిందితుడు రియాజ్ ఎన్కౌంటర్

**తెలంగాణ పత్రిక బోధన్ అక్టోబర్ 21.**

నిజాంబాద్ లో సోమవారం ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో రియాజ్ చికిత్స పొందుతున్నారు. అదే సమయంలో బయటకు పారిపోయే ప్రయత్నం చేస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు పోలీసుల చేతిలో ఉన్న గన్ను లాక్కొని ప్రయత్నం చేయగా ఆత్మరక్షణలో భాగంగా రియాజుని ఎన్కౌంటర్ చేసి హతమార్చారు అయితే రియాజ్ ను ఆదివారం ఆరవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అంతకుముందు అతడు ఆసిఫ్ అనే వ్యక్తిపై దాడి



చేసి ఆత్మహత్యానికి పాల్పడ్డాడు ఈ ఘర్షణలో ఇద్దరికీ గాయాలయ్యాయి అనంతరం పోలీసులు రియాజ్ను పట్టుకొని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు అయితే చికిత్స నిమిత్తం ఆస్పత్రి నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయగా ఈ కాల్పుల ఘటన జరిగింది రాష్ట్ర డిజిపి శశిధర్ రెడ్డి ఈ విషయాన్ని ధ్రువీకరించారు పోలీసులు ఆత్మ రక్షణ లో భాగంగా కాల్పులు జరిపారు అని తెలిపారు. నిజాంబాద్ కమిషనరేట్లో భద్రత కట్టుదిట్లు ఏర్పాటు చేశారు.

# పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం

**-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్**
**-పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా ఎస్పీ**

**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 21(తెలంగాణ పత్రిక)**

రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని చందుర్తి మండలం లింగంపెట గ్రామ శివారులో గల అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం (ఫ్లాగ్ డే)ను ఘనంగా నిర్వహించి అమరవీరుల కుటుంబ సభ్యులు,పోలీస్ అధికారులతో ఎస్పీ కలసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం సాయుధ పోలీసులు"శోక్ శస్త్" చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు,సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన192 మంది పోలీస్ అమరవీరుల పేర్లను చదివి వినిపించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతారని ఎస్పీ తెలిపారు.జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 08 మందికి పైగా పోలీసులు అసువులు బాసారని వారి త్యాగఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని



పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.అమరవీరులు అందించిన స్ఫూర్తితో ప్రజల భద్రత,రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందుకు సాగుతున్నామన్నారు.అమరుల త్యాగాలను స్మరించుకోవాల్సిన బాధ్యత అన్ని వర్గాల ప్రజలపై ఉందని,దేశ సరిహద్దుల్లోని ఆక్సాయ్ చిన్ ప్రాంతంలో పహార కాస్తున్న 10 మంది సిఆర్పిఎఫ్ పోలీసులను 1959లో ఇదే రోజున చైనా దేశానికి చెందిన సైనికులు హతమార్చారని,అప్పటినుండి వారి త్యాగాలను స్మరిస్తూ అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల దినం జరుపుకోవడం జరుగుతున్నదని పేర్కొన్నారు.విధి నిర్వహణ సందర్భంగా ఎన్నో జటిలమైన సవాళ్లు ఎదురవుతున్నా వాటిని అధిగమిస్తూ ముందుకు సాగుతున్నామని చెప్పారు.ఇట్టి కార్యక్రమానికి హాజరైన అమరవీరుల



కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థుతులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైనంత తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించడం జరిగింది.పోలీస్ అమరవీరుల స్మరిస్తూ పోలీస్ వారి ఆధ్వర్యంలో ఈ రోజు నుండి 31 తేదీ వరకు రక్తదాన శిబిరాలు,సైకిల్ ర్యాలీ,క్యాండిల్ ర్యాలీ,2కే రన్,ఓపెన్ హౌస్,వ్యాసరచన పోటీలు,ఫోటో,వీడియో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,అదనపు ఎస్పీ చంద్రయ్య,డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి,సిఐ లు వెంకటేశ్వర్లు,వీరప్రసాద్, శ్రీనివాస్,మొగిలి,శ్రీనివాస్,నటేష్,ఆర్ఐ రమేష్,యాదగిరి,ఎస్ఐ లు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరులకు నివాళులర్పించిన ఎమ్మెల్యే నాయిని, నాగరాజు

**తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 21**

హనుమకొండ జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్‌లో నేడు పోలీస్ స్మృతి పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు స్నేహ శబరీష్, సత్య శారద, వరంగల్ నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఎన్పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరులైన పోలీస్ అధికారులకు



నివాళులు అర్పించగా, అమరవీరుల కుటుంబాలను గౌరవిస్తూ వారికి బహుమతులు అందజేశారు. అనంతరం పోలీస్ హెడ్క్వార్టర్ నుంచి అశోక జంక్షన్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యేలు, అధికారులు, పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో



పాపాలక మండలి సభ్యులు E V% శ్రీనివాస్ రావు, పోలీస్ ఉన్నతాధికారులు, అమరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారుల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర .

# మృతుని కుటుంబానికి పరామర్శించిన శ్రీ తోట ఆగన్న

**సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 21, తెలంగాణ పత్రిక**

శనివారం రోజున వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామానికి చెందిన కేడీసిసి డైరెక్టర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గజ్జల ఆనందం అకాల మరణం మరణించగా మంగళవారం వారి ఇంటికి వెళ్లి ఆనందం కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ తోట ఆగన్న ఇటీవల మరణించిన గజ్జల ఆనందం చిత్రపటానికి శ్రీ తోట ఆగన్న పూలమాలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పారు.వారితో పాటు సెస్ డైరెక్టర్ మాడుగుల



మల్లేశం , బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జుల రాజిరెడ్డి , మాజీ జిల్లా జడ్పీ కో-ఆప్షన్ ఎండి చాంద్ పాషా , ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షులు బీఆర్ఎస్ నాయకులు గూగులోత్ సురేష్ నాయక్ గారు, ఎల్లాడిపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అందే సుభాష్ , మాజీ ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు బోయిని రవి , తాజా మాజీ సర్పంచ్ కరుణా రంజిత్ , బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపెల్లి రాజు , ఉమ్మడి జిపి గ్రామ శాఖ అధ్యక్షులు, ఉమ్మడి జిపి తాజా మాజీ సర్పంచులు, పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎలగందుల చిరంజీవి , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దీపావళి పండుగ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**-మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు.**
**-బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ .**

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబరు 21.**




యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంఘం గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంఘం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ. దీపావళి పండుగ ఆనందోత్సవాలతో భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని వారు మండల ప్రజలకు తెలిపారు. దీపావళి పర్వదినం చీకటిని చీల్చి వెలుగును చిమ్ముతూ మండల ప్రజలు దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీదేవి అమ్మవారి దీవెనలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ధన ధాన్యాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విలసిల్లే విధంగా అమ్మవారి కరుణ కటాక్షం మండల ప్రజల పై ఉండాలని అమ్మవారిని కోరుతూ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపినారు.

# మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ .**

**తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబరు 21.**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని నర్సాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ. దీపావళి పండుగ ఆనందోత్సవాలతో భక్తి శ్రద్ధలతో ఆనందంగా జరుపుకోవాలని వారు మండల ప్రజలకు తెలిపారు. దీపావళి పర్వదినం చీకటిని చీల్చి వెలుగును చిమ్ముతూ మండల ప్రజలు దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీదేవి అమ్మవారి దీవెనలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ధన ధాన్యాలతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విలసిల్లే విధంగా అమ్మవారి కరుణ కటాక్షం మండల ప్రజల పై ఉండాలని అమ్మవారిని కోరుతూ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపినారు.

# ఎంబీబీఎస్ లో సీటు పొందిన విద్యార్థికి సన్మానం



**ముధోల్:21అక్టోబర్(తెలంగాణ పత్రిక)**

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ కు చెందిన లైన్ఇన్స్ పెక్టర్ సిరిగిరి సాయినాథ్ కుమార్తె సిరిగిరి సౌమ్య ఇటీవలే విడుదలైన ఎంబీబీఎస్ పరీక్ష ఫలితాలు ఉత్తమ ప్రతిభ కనబరిచి అదిలాబాద్ లో సీటు సాధించింది. దీంతో ముధోల్ గ్రామ పెద్దలు సిరిగిరి సౌమ్యను ఘనంగా సన్మానించి మిఠాయిలను తినిపించారు. ముధోల్ గ్రామం నుండి ఎంబీబీఎస్ లో సీటు సాధించడం ఎంతో అభినందనీయమని వారు కొనియాడారు.ఈ కార్యక్రమం లో తాలూకా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రోళ్ళ రమేష్, వీడిసి కార్యవర్గ సభ్యులు పోతన్న, భోజన్న, జంగిలి పోతన్న,చిన్నకరోళ్ళ బాబు, విడిసి మాజీ అధ్యక్షులు నారాయణ, మాజీ క్యాషియర్ సాయినాథ్, గడ్డం సురేష్,సంగోళ్ల సాయినాథ్, గణేష్, మాజీ వార్డ్ సభ్యులు వెంకటేష్, మేత్రి విట్టల్, బాగెల్లి భూమేష్, సాయినాథ్, బీసీ జేఏసీ ముధోల్ మండల ఉపాధ్యక్షులు గడ్డం సుభాష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను జయప్రదం చేయండి

**మఠంపల్లి, అక్టోబర్ 21(తెలంగాణ పత్రిక)**



రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సారద్యంలో ఈనెల 25న సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో జరుగు జాబ్ మేళా ను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాలోతు నాగ నాయక్ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 150ప్రవైట్ కంపినీలు, రెండు వేల నుండి ఐదు వేల ఉద్యోగాలు వచ్చే అవకాశం ఈఅవకాశాన్ని సద్వినియాగం చేసుకొని నిరుద్యోగులు వారి బంగారు భవిష్యత్ కు దారులు వేసుకోవాలని ఆయన కోరారు.

# భవన నిర్మాణ సుతారి సంఘం ఎన్నిక

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 21)**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం విలాసాగర్ లో గ్రామ భవన నిర్మాణ సుతారి సంఘం ఎన్నికలు జరగగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, సంఘం అధ్యక్షుడిగా గజ్జెల బాబు, ఉపాధ్యక్షుడిగా దోమకొండ కిరణ్, కోశాధికారిగా బొడ్డు శంకర్ ఎన్నికయ్యారు.కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు గ్రామ అభివృద్ధి, సుతారి వృత్తి అభివృద్ధి కోసం కృషి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు,గ్రామ ప్రజలు పలువురు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి కి నావంతు సహకారం చేస్తా...

మఠంపల్లి, అక్టోబర్ 21(తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరా శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేయనున్నట్లు మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొబ్బా రవీందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం గ్రామంలోని గంగమ్మ గుడి పక్కన ఉన్న గ్రామపంచాయతీ బోరు కంపెచెట్లు ఉండడంతో తన స్వంత ఖర్చులతో జెసి బి ద్వారా చెట్లను తొలగించడం జరిగింది. ఈసందర్భంగా పలువురు గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలో ఏసమస్య ఉన్న నేను ఉన్నానంటూ ముందుకు వస్తున్న రవీందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## న్యాయవాది తులసిరామ్ ఆధ్వర్యంలో దీపావళి సంబరాలు ఘనంగా జరిగాయి



సంగారెడ్డి అక్టోబర్ 21(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి జిల్లా నాగలగిద్ద మండలంలోని ఇరాక్ పల్లి పంచాయతీలో న్యాయవాది తులసిరాం ఆధ్వర్యంలో దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగలిగిద్ద మండలంలోని వివిధ గ్రామాల మహారాజులు, కరీబరీలు నాయకులు ఒక చోట చేరి సంబరాలు జరుపుకున్నారు. ప్రతి ఏటా ఆనవాయితీగా నిర్వహిస్తున్న ఈ సంబరాలు ఈసారి కూడా ఘనంగా జరుపుకున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా నాగలిగిద్ద గ్రామంలో ఇలాంటి దీపావళి జరుపుకోవడం కొత్త విశేషమని ప్రజలు వారి వారి దినచర్యలో భాగంగా ఆ యొక్క దేవుడికి ప్రార్థిస్తూ దేవుడు ఆశీస్సులు మా వెంటే ఉండాలని వారు సముద్రం అడ్డుకు వెళ్లి నది తీరాన ప్రార్థన చేశారు. ఇలాంటప్పుడు అన్నివేళలా ఆదుకునే దేవుడు ఉండంగా మనం ఎందుకు భయపడాలని ఆలోచనతో అందరు కలిసి ఓన్లీ మగవారు ,కట్టుబట్టలతో ,కొత్త బట్టలతో వెళ్లి అక్కడ ప్రార్థనలు చేసుకుని దేవుని ప్రార్థించుకొని ఈసారి కూడా ఘనంగా జరుపుకున్నట్లు తెలిపారు.

## పీఏసీ చైర్మన్ 'అరేకపూడి'కి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన రమేష్

కూకట్‌పల్లి అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)



ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికేపూడి గాంధీని వివేకానందనగర్ కాలనీలోని నివాసంలో రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సత్కరించి దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజల ఆదరాభిమానాలతో అరెకపూడి గాంధీ వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపించడంతోపాటు పీఏసీ చైర్మన్ గా తెలంగాణ రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని కితాబిచ్చారు.

## చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్జగ్గారెడ్డి పూజలు



సంగారెడ్డి అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

దీపావళి పర్వదినం సందర్భంగా హైదరాబాదులోని చార్మినార్ లో భాగ్యలక్ష్మి ఆలయంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సన్మానించారు. తెలంగాణలో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు జగ్గారెడ్డి తెలిపారు. అనుకున్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల ప్రజలను ఆదుకుంటుందని అలాంటప్పుడు అమ్మవారు కూడా అందరి ప్రజలను ఆదుకొని ఇలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని దీపావళి సందర్భంగా భాగ్యలక్ష్మి అమ్మవారిని జగ్గారెడ్డి కోరుకోవడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పోలీసు అమరుల త్యాగాలు వెలకట్టలేనివి

**-సంస్మరణ దినోత్సవంలో ఐ.జీ, కలెక్టర్, సీ.పీ**

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 21, తెలంగాణ పత్రిక,





శాంతి భద్రతల పరిరక్షణ కోసం అహరహం శ్రమిస్తూ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని మల్టీ జోన్ ఐ.జీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ, అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు. పోలీసు అమరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మల్టీ జోన్ ఐ.జీ, కలెక్టర్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్యతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, విరామం లేకుండా అనునిత్యం, ప్రతి క్షణం పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో నిమగ్నం అయి ఉంటారని అన్నారు. ఈ క్రమంలో ఎదురయ్యే అనేక సవాళ్లను తమ ప్రాణాలను పణంగా పెట్టి ధైర్యంగా ఎదుర్కొంటారని ఐ.జీ అన్నారు. ఈ నేపథ్యంలోనే ఇటీవలే నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అసాంఘిక శక్తుల చేతిలో ప్రమోద్ కుమార్ అనే పోలీసు వీర మరణం పొందారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరుల త్యాగాలను వృధా కానివ్వమని, వారి స్ఫూర్తితో మరింత బాధ్యతాయుతంగా శాంతి భద్రతల పరిరక్షణ విధుల్లో నిమగ్నం కావాలని పిలుపునిచ్చారు. శాంతి భద్రతలు సజావుగా ఉన్నప్పుడే సమాజం, దేశం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు సమర్ధవంతంగా అందాలంటే శాంతిభద్రతలు నెలకొని ఉన్నప్పుడే సాధ్యపడుతుందని అన్నారు. ఈ దిశగా అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసుల సేవలు, వారి త్యాగాలు అనన్యసామాన్యమైనవని కొనియాడారు. కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాకుండా ఎలాంటి విపత్తు సంభవించినా, ముందుగా స్పందించేది పోలీసులేనని గుర్తు చేశారు. పండుగలు, వీ.వీ.ఐ.పీల పర్యటనలు ఇలా ఏ రకంగా చూసినా పోలీసులు అందిస్తున్న సేవలు అనితర సాధ్యమైనవని కలెక్టర్ శ్లాఘించారు. మన దేశంలో, ముఖ్యంగా రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ ఎంతో పటిష్టంగా ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో మారుతున్న నేర స్వరూపానికి అనుగుణంగా పోలీసులు సైతం ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూ అతి తక్కువ వ్యవధిలో ఎంతో చాకచక్యంగా సైబర్ నేరాలను ఛేదిస్తూ, నేరస్థుల ఆటకట్టిస్తున్నారని అన్నారు. పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మాట్లాడుతూ, ఈ ఏడాది దేశవ్యాప్తంగా 191 మంది పోలీసులు అమరులయ్యారని అన్నారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో 1986 నుండి ఇప్పటివరకు 18 మంది పోలీసులు అసాంఘిక శక్తులతో పోరాడుతూ అసువులు బాశారని ఆవేదన వ్యక్తం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా తమ కర్తవ్య నిర్వహణలో ఎల్లవేళలా పోలీసులు ముందంజలో నిలుస్తున్నారని అన్నారు. అమరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లవేళలా చేదోడువాదోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా జిల్లాలో విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబీకులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ( అడ్మిన్ ) బస్వారెడ్డి, అదనపు డి. సి. పి ( ఎ. ఆర్ ) రామ్ చందర్ రావ్, నిజామాబాద్ , ఆర్మూర్ , బోధన్ , సిసిఎస్ , ట్రాఫిక్, సి.టి.సి ఏసీపీలు , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ , సీఐలు, ఎస్.ఐలు , పోలీసు సిబ్బంది , అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు...

## లేబర్ వెల్ఫేర్ సంక్షేమ బోర్డును ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీ అప్పజెప్పడాన్ని వెనక్కు తీసుకోవాలి

**-భవన నిర్మాణ కార్మికులకు రక్త పరీక్ష పేరిట కార్యక్రమాన్ని నిలుపుదల చేయాలి.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 21)



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో పత్రికా ముఖంగా భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో డిమాండ్ చేయడం ఏమనగా ఈ మధ్యకాలంలో లేబర్ కార్డులు ఉన్న ప్రతి భవన నిర్మాణ రంగం కార్మికులకు రక్త పరీక్షల పేరిట కార్మికుల ఇండ్ల వద్దకు వెళ్లి రక్తం తీసుకుంటూ హెల్త్ చెకప్ పేరిట కార్మికులను అమాయకులను చేసి దగా చేస్తున్న తీరును జిల్లా భవన నిర్మాణ సంఘం యూనియన్ సిఐటియు పక్షాన తీవ్రంగా ఖండించడం జరుగుతుంది. లేబర్ కార్డు కలిగిన ప్రతి కార్మికుడు, కార్మికురాలు రక్తపరీక్షలు చేసుకోవద్దు. రక్త పరీక్ష పేరిట కార్యక్రమం ఏదైతే ఉందో నిలుపుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర లేబరు సంక్షేమ బోర్డు కార్యాలయాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఇప్పటికే లేబర్ వెల్ఫేర్ సంక్షేమ బోర్డు ద్వారా భవన నిర్మాణ రంగం కార్మికులకు చెందాల్సిన కోట్ల రూపాయల,సొమ్మును కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బోర్డు నుంచి లాగేసుకోవడం జరిగింది. భవన నిర్మాణ కార్మికులకు చెందాల్సిన క్లైములు సకాలంలో చెల్లించకపోవడం వల్ల, ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అలాగే రెన్యువల్ చేసుకున్న కూడా రెన్యువల్ ఇంప్రూవ్మెంట్ కాకపోవడం వల్ల కార్మికులు బెనిఫిట్,కోల్పోతున్నారు. జిల్లా లేబర్ ఆఫీసర్, సానుకూలంగా స్పందిస్తున్నప్పటికీ,రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ సంక్షేమ బోర్డుఅధికారులు నిర్లక్ష్యం మూలంగా భవనం నిర్మాణ రంగం కార్మికులు తీవ్రంగా నష్ట పోతున్నారు. కాబట్టి. సకాలంలో సహజ మరణం క్లైములు, యాక్సిడెంట్ క్లైములు అందే విధంగా రాష్ట్ర వెల్పర్ సంక్షేమ బోర్డు కార్యాలయం దృష్టి పెట్టాలని జిల్లా భవన నిర్మాణరంగం యూనియన్ సిఐటియు పక్షాన డిమాండ్ చేస్తూ, అదే సందర్భంలో ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీకి అప్పజెప్పడాన్ని ప్రభుత్వం పునర్ ఆలోచించి వెనక్కు తీసుకోవాలి ప్రభుత్వ ఆధీనంలో నడిచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని భవన నిర్మాణ రంగంయూనియన్ కార్మికుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా భవన నిర్మాణ రంగం యూనియన్ సిఐటియు ఉపాధ్యక్షులు గురజాల శ్రీధర్, నాయకులు రామంచా అశోక్, మరియు భవన నిర్మాణ కార్మికులు అంజయ్య, లచ్చయ్య, పొత్తూరి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బస్తీ దావఖానాల్లో మందులు అందుబాటులో ఉంచాలి : ఎమ్మెల్యే

కూకట్‌పల్లి అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)



మూసాపేట్ లోని జనతానగర్ బస్తీ దవాఖానను కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం పరిశీలించారు. బస్తీ దవాఖానలో ప్రజలకు కావాల్సిన మందులు అందుబాటులో లేకపోవడంతో ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే ఉద్యోగులకు జీతాలు కూడా సక్రమంగా అందడం లేదని, వెంటనే ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో కావాల్సినవి అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంతో ప్రతిష్టాత్మకంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు బస్తీ దవాఖానలు అందుబాటులోకి తీసుకొస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వాటిలో కనీస మౌలిక సదుపాయాలు కూడా లేకుండా గాలికి వదిలేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలపై ఉన్న చిత్తశుద్ధి ఏంటో కళ్ళకు కట్టినట్లు కనబడుతుందని, ఇప్పటికైనా మేల్కొని నిరుపేదలకు ఉపయోగపడే బస్తీ దవాఖానాల విషయంలో సరైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, పగుడాల బాబురావు, అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, అంబటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

దేవరుప్పుల, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక):




రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో జాతీయ స్థాయిలో అమలు అవుతున్న జాతీయ ఆహార భద్రత, పోషణ మిషన్ (ప్యాడీ), జాతీయ నూనెగింజల మిషన్ (గ్రౌండ్‌నట్) కార్యక్రమాల కింద రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. రైతు దేశానికి వెన్నెముక అని, రైతు బలంగా ఉంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతోందన్నారు. అందుకే ప్రభుత్వం వివిధ పథకాలను అమలుపరిచి రైతులకు అండగా నిలుస్తోందన్నారు. రైతులు పండించే ప్రతి గింజకు విలువ దక్కేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నాణ్యమైన విత్తనాల పంపిణీతో పాటు వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం ద్వారా దిగుబడులు పెంచడమే లక్ష్యమని తెలిపారు. అలాగే రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, మద్దతు ధరలు, సాంకేతిక సాయం ద్వారా తమ వ్యవసాయాన్ని రైతులు మరింత లాభదాయకంగా మార్చుకోవాలని సూచించారు. ప్రతి రైతు సంతోషంగా ఉండటమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతు కష్టానికి గౌరవం దక్కేలా కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో విజయ డైరీ జనగామ జిల్లా అధ్యక్షులు కాసారపు ధర్మారెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సొసైటీ సభ్యులు, రైతు సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీజేపీ విజయం ఖాయం : అల్లూరి రామరాజు

**కూకట్‌పల్లి అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)**

నగరంలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నికలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఎల్.దీపక్ రెడ్డి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఖాయమని మేడ్చల్ జిల్లా పార్టీ మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు అన్నారు. పార్టీ అభ్యర్థి దీపక్ రెడ్డి నామినేషన్ దాఖలు చేస్తున్న శుభ సందర్భంగా మంగళవారం అల్లూరి రామరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివెళ్లి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీకి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అన్నివర్గాల ప్రజల నుంచి విశేష ఆధరాభిమానాలు లభిస్తున్నాయని చెప్పారు.



వాగ్దానాలు నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను అన్నివిధాలా మోసగించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్లు ఉపఎన్నికలో తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ అభ్యర్థి ఎల్.దీపక్ రెడ్డి మంచి మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఖాయమని అల్లూరి రామరాజు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు వీరమల్ల కేశవరావు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మణిభూషణ్ చారి, రామ్ రెడ్డి, పెద్దసంఖ్యలో ఆల్విన్ కాలనీ డివిజన్ కు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వామ్మో ముళ్ళకంప చెట్లు, వాహనదారులకు భయం భయం

**-సర్కార్ కంప చెట్లతో రోడ్డు మార్గం స్పందించని అధికారులు**

**అనంతగిరి : అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)**

సర్కార్ కంప చెట్లతో ప్రమాదంగా మారిన బొజ్జ గూడెం తండా, అనంతగిరి మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు మార్గం ఈ మార్గం గుండా వాహనదారులు అనంతగిరి మండల కేంద్రానికి వెళ్లడానికి సులువైన రోడ్డు అవ్వడంతో ఈ రహదారి మార్గం గుండా ఇరువైపులా రోడ్డుకు కంప చెట్లు పెరిగి రోడ్లను కమ్మేస్తూ ఉండడంతో ఈ దారి గుండా పోయే వాహనదారులకు ప్రమాదం అంచున ప్రయాణం చేయవలసి వస్తుంది. వాహనదారులకు ఎదురుగా



వచ్చే వాహనాలు కనిపించకపోవడం, రెండు వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది ఎదురుగా వచ్చే వాహనం వెళ్లేందుకు ప్రయత్నం చేస్తే ముళ్ళ కంప చెట్లు గిరుకు పోయి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఎదురుగా కారు వచ్చిన దారి ఇవ్వలేని పరిస్థితులు ఉండడంతో ఒక్కసారిగా వాహనదారులు గొడవలకు దిగుతున్నారు. ఇప్పటికైనా రోడ్డు మార్గాన్ని అధికారులు ప్రమాదాలు జరగకముందే స్పందించి వెంటనే రహదారుల్లో ఉన్న ముళ్ళపోదల కంప చెట్లను తొలగించాలని మండల స్థానిక ప్రజలు, స్థానిక వాహనదారులు కోరుతున్నారు.

## అమరవీరుల త్యాగనిరతి ఫలితమే నేడు కనిపిస్తున్న శాంతి, సౌభ్రాతృత్వం

**-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

**కామారెడ్డి ,అక్టోబర్ 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

పోలీస్ అమరవీరుల త్యాగనిరతి ఫలితమే నేడు కనిపిస్తున్న ఈ శాంతి సౌభాతృత్వం అని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సన్ వన్పో పోలీసులుఅమరవీరుల త్యాగాలను స్మరిస్తూ, వారి ఆశయాలను కొనసాగిద్దాం జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఐపిఎస్. పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ .జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో అమరవీరుల స్తూపం వద్ద అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులతో కలసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ . కామారెడ్డి జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో 07 మంది పోలీసులు అసువులు బాసారని,వారి త్యాగ ఫలం వల్లే గతం కంటే ప్రస్తుత పరిస్థితి మెరుగ్గా ఉందని,పోలీసుల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. ప్రజల రక్షణ, భద్రత, శాంతి స్థాపన కోసం అంకితభావంతో సేవలందించే వ్యవస్థ పోలీస్ వ్యవస్థ" అని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, దేశ అంతర్గత భద్రత, ప్రజల రక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మన జిల్లాలో ఏడుగురు



పోలీసు సిబ్బంది అమరులయ్యారని వారికి గౌరవప్రదంగా నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి సంక్షేమానికి అన్ని విధాల సహాయం అందిస్తామని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ "సమాజంలో శాంతి భద్రతల స్థాపన కోసం అసాంఘిక శక్తులతో పోరాడుతూ ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమైనవి. వారు చూపిన స్ఫూర్తితో ప్రజల భద్రత, రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ కర్తవ్యనిష్ఠతో ముందుకు సాగుతున్నారని" తెలిపారు. "అమరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. ఆర్మీ జవానులు, పోలీసులు విధి నిర్వాహణలో ఎల్లప్పుడూ దేశ రక్షణకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. 1959 అక్టోబర్ 21న లడక్‌లోని అక్సాయ్ చిన్ వద్ద చైనా దళాల దాడిలో 10 మంది సిఆర్పిఎఫ్ జవాన్లు వీరమరణం పొందిన సందర్భాన్ని గుర్తుగా ప్రతి సంవత్సరం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించడం సంప్రదాయంగా కొనసాగుతోంది" అని చెప్పారు. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా అసాంఘిక శక్తులతో పోరాటంలో 191 మంది పోలీసు సిబ్బంది వీరమరణం పొందగా, తెలంగాణ రాష్ట్రం నుండి 5 మంది – అసిస్టెంట్ కమాండెంట్ బానోత్ జవహర్‌లాల్, కానిస్టేబుళ్లు టి. సందీప్, వడ్ల. శ్రీధర్, యం. పవన్ కళ్యాణ్ , బి. సైదులు – అమరులయ్యారని ఎస్పీ తెలిపారు. విధి నిర్వాహణలో ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకుంటూ, వారి ఆశయాలను నెరవేర్చడం, వారి కుటుంబాల సంక్షేమం కోసం కృషి చేయడం, ఆర్థిక పరమైన ప్రయోజనాలు సమయానికి అందేలా చూడడం, మానసిక బలాన్ని అందించడం ు ఇవే పోలీస్ అమరవీరులకు మనం అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. పోలీస్ అమరవీరుల స్మరణార్థం జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో ఈ రోజు నుండి అక్టోబర్ 31 వరకు రక్తదాన శిబిరాలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, వ్యాసరచన, ఫోటో , వీడియో పోటీలు నిర్వహించబడతాయని, అలాగే అమరవీరుల కుటుంబాలను స్వయంగా సందర్శించి వారికి గౌరవప్రదంగా నివాళులు అర్పిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి , కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి ఐపిఎస్, సిఐలు నరహరి, రామన్, సంతోష్ కుమార్, ఆర్ఐ కు నవీన్ కుమార్, సంతోష్ కుమార్, కృష్ణ, ఎస్ఐలు, సిబ్బంది అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

**దేవరుప్పుల, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక):**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన దేవరుప్పులలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనంతరం రైతులు పండించిన వారి ధాన్యం కుప్పలను పరిశీలించి, కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటుచేసిన సదుపాయాలపై ఆమె ఆరా తీశారు. ఈ సందర్భంగా లిఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఇబ్బందులు



ఎదుర్కోకుండా, పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. వరి కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలని ఆమె ఆదేశించారు. రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని, కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తూకాలు, తేమ శాతం కొలిచే పరికరాలు సక్రమంగా పనిచేయాలని, చెల్లింపులు సమయానికి జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి రైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతున్నారు. రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధికి మూలమని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ, రెవెన్యూ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ మండలంలోనీ అర్పపెల్లి గ్రామంలో పొలం బాట చేపట్టిన విద్యుత్ అధికారులు..

**సారంగాపూర్ మండలం ( తెలంగాణ పత్రిక) అక్టోబర్ 21**

సారంగాపూర్ మండలం అర్పపెల్లి గ్రామంలో విద్యుత్ అధికారులు మంగళవారం ఉదయం పొలం బాట కార్యక్రమాన్ని చేపట్టారు. పొలం బాటలో భాగంగా విద్యుత్ అధికారులు ఏర్పపెల్లి గ్రామ శివారులోని వ్యవసాయ బావుల వద్ద డి టి ఆర్ ల పర్యవేక్షణ, ఓవర్ లోడ్లను గుర్తించుట, లో వోల్టేజ్ ట్రాన్స్ఫర్లను గుర్తించుట, వంగి ఉన్న కరెంట్ ఫోల్ గుర్తించుట, లూస్ విద్యుత్తు లైను సరి చేయుట, రైతు సోదరులకు వ్యవసాయానికి సరిపడా నాణ్యమైన విద్యుత్ సరఫరా లో అంతరాయాలను గుర్తించుట, డి టి ఆర్ ల వద్ద ఎర్త్ పైపులను సరి చేయుట, ఏబీ స్విచ్ లను సరి చేయుట,రైతులకు వర్షాకాలంలో ఎదురయ్యే విద్యుత్ సమస్యలు సమస్యలను తెలియపరస్తూ, పొలం బాట అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.



## సంగారెడ్డిలో విద్యుత్ శాఖ అధికారుల బస్తి బాట



**సంగారెడ్డి అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక) న్యూస్**

సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదో బాటలో మంగళవారం విద్యుత్ శాఖ అధికారులు బస్తి బాట కార్యక్రమం నిర్వహించారు. ఏఈ స్వామి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి విద్యుత్ సరఫరా నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. కొన్నిచోట్ల లో వోల్టేజ్ సమస్య ఉందని, దానిని పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. నిన్న అనగా పండగ రోజు దీపావళి వేల రుద్ర నుంచి సాయంత్రం వరకు కరెంట్ లేకపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు కష్టపడి ట్రాన్స్ఫర్ ను పెట్టడం జరిగినది. కావున విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు. సంగారెడ్డి ఏ వార్డులో అయినా ఫోన్ చేస్తే చాలు బస్తి బాట పడతామని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్ జన్మదిన వేడుకలు



**తెలంగాణ పత్రిక, నిజాంపేట్, అక్టోబర్ 21:**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్ జన్మదిన వేడుకలు అంబేద్కర్ సర్కిల్ సమీపంలోని బవార్చి హోటల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసి అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే వివేకానంద గౌడ్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అభిమానులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రియాజ్ ఎన్కౌంటర్ పై కమిషనర్ సి పి సాయి చైతన్య ప్రెస్ మీట్




**తెలంగాణ పత్రిక బోధన్ అక్టోబర్ 21.**

నిజాంబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో రియాజ్ అనే నిందితున్ని చికిత్స నిమిత్తం ఆస్పత్రిలో ఉంచగా అతడు కిటికీ అద్దాలు పగలగొట్టడం మరియు డోర్ గుద్దడం సౌండ్ బాగా వస్తుందని గమనించిన ఆర్ ఐ అక్కడ ఉన్న పోలీస్ సిబ్బంది హాస్పిటల్స్ సిబ్బందిని పిలిపించి ఆయన కూర్చోబెట్టడం జరిగింది అతను ఎంత చెప్పినా వినకపోవడంతో మా కానిస్టేబుల్ దగ్గర ఉన్న గన్ తీసుకొని కానిస్టేబుల్ కి కాల్చపోయే ప్రయత్నంలో అక్కడే డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ తుపాకితో రియాజును కాల్చి వేయడం జరిగింది అయితే ప్రెస్మీట్లో సిపి సాయి చైతన్య వివరించడం జరిగింది. మీడియా మిత్రులు సాయి చైతన్యను అసిఫ్ అనేమరో నిందితుని గురించి అడగగా ఆయన హైదరాబాదులో మల్లారెడ్డి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడని ఈరోజు ఉదయం ఆపరేషన్ కూడా జరిగిందని అతనికి ఒక సంవత్సర కాలం పట్టవచ్చు అని చెప్పడం జరిగింది.

# పత్తి రైతులు స్లాట్ బుక్ చేసుకోవాలి

-కలెక్టర్ రాహుల్ రాజ్.



(తెలంగాణ పత్రిక రేగోడు అక్టోబర్ 21):

పత్తి అమ్ముకునే రైతులు స్లాట్ బుక్ చేసుకొని పత్తి మిల్లులో పత్తిని అమ్ముకోవచ్చని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు , మంగళవారం రేగోడు లోని రైతు వేదిక ను కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి జాతీయ ఆహార భద్రత పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క పత్తి రైతు వేసిన పంటను పత్తి పంటను అమ్ముకునేటప్పుడు స్లాట్ బుక్ చేసుకొని సీసీఐలో పత్తిని అమ్ముకొని ప్రభుత్వం అందించే మద్దతు ధర ను పొందాలని రైతులకు సూచించారు, అదేవిధంగా రైతులకు శనగ విత్తనాలను సన్ ఫ్లవర్ విత్తనాలను పంపిణీ చేశారు. అనంతరం రేగోడు లోని పశు వైద్యశాల ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, ఏ డి ఏ రాంప్రసాద్, ఏ డి ఏ టెక్నికల్ వినయ్ విన్సెంట్ ,ఏవో జావిద్, తాసిల్దార్ దత్త రెడ్డి , పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, రైతులు పాల్గొన్నారు.

## టీజీ గౌడ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా ప్రణయ్ గౌడ్

మల్లాపూర్ అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ గౌడ యువజన సంఘం కురుట్ల నియోజకవర్గం అధ్యక్షునిగా బాలసాని ప్రణయ్ గౌడ్ ను నియమిస్తూ మంగళవారం మంగళవారం ప్రకటించారు. జగిత్యాల జిల్లా అధ్యక్షులు బొంగాని పవన్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. జాతీయ అధ్యక్షుడు అమరవేణి నరస గౌడ్ జాతీయ సెక్రెటరీ జనరల్ రాగుల సిద్ధరామయ్య గౌడ్ ఆదేశాల మేరకు నియామకం జరిగినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రణయ గౌడ్ ఎన్నుకున్నందుకు ఆయన అభినందనలు తెలిపారు అలాగే గౌడ కులస్తుల కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## బోధన్ పట్టడానికి చెందిన ప్రమోదనే కానిస్టేబుల్. ను హత్య చేసిన రియాజ్ ను పోలీస్ శాఖ వారు రియాజును ఎన్కౌంటర్ చేయడం కానిస్టేబుల్ ప్రమోద్ ఆత్మ శాంతిస్తుంది




తెలంగాణ పత్రిక బోధన్ అక్టోబర్ 21.

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని బిజెపి పట్టణ అధ్యక్షుడు గోపి కిషన్ మాట్లాడడం జరిగింది ఏదైతే మొన్న బోధన్ పట్టణానికి చెందిన సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ ను హత్య చేసి చంపాడు రియాజ్.అనే నిందితుడు అతనికి కూడా పోలీసులు ఎన్కౌంటర్ చేసి హతమార్చడం సరైనదేనని ఇలాంటి ఉగ్రవాద టెర్రరిస్టులను ఇలాగే చేయడం చాలా మంచిదని బోధన్ పట్టణ ప్రజలు మరియు అనేక సంఘాల వారు పోలీస్ శాఖకు జై పోలీస్ జై పోలీస్ అనే నినాదాలు చేస్తూ స్వీట్లు పంచుకోవడం జరిగింది. ఈరోజు నిజంగా సిసిఎస్ కానిస్టేబుల్ ప్రమోదు ఆత్మకు శాంతి కలిగిందని బిజెపి పార్టీ తరపున బోధన్ పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. జై పోలీస్ జై జై పోలీస్ అంటూ నినాదాలు చేయడం జరిగింది.

## ఎండిపోతున్న పంటలను కాపాడాలి రైతు సంఘం

తల్లాడ తెలంగాణ పత్రిక అక్టోబర్ 21



తెలగవరం మైనర్ కింద వరి పంటలు పొట్ట దశలో ఉండగా సాగర్ కాలువ చివరి భూములు అయినటువంటి రేజర్ల అంజనాపురం గ్రామాలలో పొట్ట దశలో ఉన్నటువంటి వరి పొలాలు ఎండి పోతున్నాయి ఆ గ్రామాల రైతులు ఈరోజు తల్లాడ ఎన్ఎస్పి ఆఫీసు నందు రైతులు ఎండిపోతున్న పంటలను కాపాడాలని ధర్నా చేసినారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి నలమోతు మోహన్ రావు మాట్లాడుతూ సాగర్ ఆయకట్టు చివరి భూములైన తెలగవరం అంజనాపురం గ్రామాలకు సాగర్ నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా సాగునీటి పారుదల శాఖ డిఇ స్పందించి వెంటనే సిబ్బందిని సమస్య ఉన్న ప్రాంతానికి పంపించి సమస్య పరిష్కార మార్గాలు అన్వేషించారుఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నల్లమోతు మోహన్ రావు అయినాల రామలింగేశ్వర రావు పులి కృష్ణయ్య ,అనుములు కృష్ణయ్య ,సత్తెనపల్లి నరేష్ ,చల్లా నాగేశ్వరావు , అంకుల్ నరేష్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల త్యాగం చిరస్మరణీయం

-శాంతి భద్రతలలో పోలీస్ కీలకం

-పోలీసు ధైర్య సాహసాలకు ప్రజలు అండగా ఉండాలి

- అమరవీరుల సంస్మరణ దినోత్సవం లో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య .

సంగారెడ్డి అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....





పోలీసు అమరుల త్యాగాన్ని స్మరించుకుంటూ సంగారెడ్డి పట్టణంలోని ఎస్పీ పేరేడు గ్రౌండ్లో పోలీస్ అమరవీరుల దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్కు జిల్లా ఎస్పీ పంకజ్ పరితోష్ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అంతరం కలెక్టర్ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీస్ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు.పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరిస్తూ, వారి కుటుంబ సభ్యులతో వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పోలీస్ అమరవీరుల కుటుంబాల సభ్యులను శాలువా తో సన్మానించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ పిప్రావీణ్య మాట్లాడుతూ... దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా (పోలీస్ ఫ్లాగ్ డే) గా నిర్వహించడం జరుగుతుందని అన్నారు . సంగారెడ్డి పోలీస్ అంటేనే ధైర్యానికి చిరునామన్నారు. విధి నిర్వహణలో తమ విలువైన ప్రాణాలను ప్రజల కోసం త్యాగం చేశారని కొనియాడారు.శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు ధైర్యసహసాలె ప్రధానమన్నారు. ప్రజలందరూ నిర్భయంగా ఏ విధమైన విఘాతాలు కలగకుండా నివసించడంలో పోలీసుల ప్రధాన పాత్ర ఉందన్నారు. దేశవ్యాప్తంగా సంఘవిద్రోహం శక్తుల కారణంగా విధినిర్వహణలో ఇప్పటివరకు 191 మంది పోలీసులు జవానులు అధికారులు అమరులు కాగా సంగారెడ్డి జిల్లాలో ఐదుగురు అమరులైనట్లు కలెక్టర్ తెలిపారు. వీరమరణం పొందిన వారి ప్రాణత్యాగాలను స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో సంగారెడ్డి పోలీసులకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు శాంతిభద్రతల పరిరక్షణ పరంగా జిల్లా పోలీసులు రాష్ట్రంలోనే ఉన్నత స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఎలాంటి విపత్కర పరిస్థితిలలోనైనా పోలీసు శాఖ ఎదురు నిలబడి, పోరాడటం జరుగుతుందని, అలాంటి పోలీసుల సేవలు మనందరి మదిలో చిరస్మరణీయం అన్నారు. గత జూన్ నెలలో జరిగిన సిగాచి పరిశ్రమ పేలుడు ఘటనలో ఎంతోమంది పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా శిధిలాల క్రింద చిక్కుకు పోయిన మృతదేహాలను వెలికి తీసి, తమ ధైర్య సహసాలను చాటుకున్నారు అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర మరువలేనిది అన్నారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసులను స్మరించుకోవడం, వారి కుటుంబ సభ్యులకు స్మరించుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. జిల్లా ఎస్పీ పంకజ్ పరితోష్ మాట్లాడుతూ ..... దేశ సరిహద్దుల్లో 1959లో జరిగిన చైనా దళాల దాడిలో ప్రాణాలు కోల్పోయిన 10 మంది వీరుల స్మారకార్థంగా ఈ రోజును జరుపుకోవడం మనందరి బాధ్యత అని వారి ధైర్యసాహసాలు, దేశభక్తి భావితరాలకు ఎంతో ఆదర్శమన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో మన జవాన్లు చేసిన, చేస్తున్న కృషి వెలకట్టలేనిది. వారి నిస్వార్థ సేవ మరియు త్యాగాలు జిల్లా పోలీసులకు నిత్య స్ఫూర్తిగా నిలుస్తాయని ఆయన అన్నారు. అమరవీరుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా నేటి నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన "జాతీయ ఐక్యత దినోత్సవం" అక్టోబర్ 31వ వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్నిరకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ. రఘునందన్ రావ్, శ్రీనివాస రావ్, సంగారెడ్డి డియస్పి. సత్యయ్య గౌడ్, జహీరాబాద్ డియస్పి సైదా నాయక్, పటాన్ చెర్వు డియస్పి ప్రభాకర్, నారాయణఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, ఎఆర్.డియస్పి. నరేందర్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ. కళ్యాణి, యస్.బి. ఇన్స్పెక్టర్స్ కిరణ్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, జిల్లా ఇన్స్పెక్టర్స్, ఆర్.ఐ.లు రామరావ్, పరేడ్ కమాండర్ %-% రాజశేఖర్ రెడ్డి, పరేడ్ కమాండర్ డానియెల్అ, మరవీరుల కుటుంబ సభ్యులు హాజరై నివాళ్లులు అర్పించడం జరిగింది.

# వేర్ హౌస్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే

దేవరుప్పుల, అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక):



మండలంలోని మంతహాడ్ గ్రామ శివారులోని దాదాసాహెబ్ కాలనీ సమీపంలో వేర్ హౌస్(గోదాం) నిర్మాణం కోసం ప్రభుత్వ స్థలాన్ని మంగళవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు వీలుగా పండించిన ఉత్పత్తులను గిట్టుబాటు ధర వచ్చాక విక్రయించుకునేందుకు నిల్వ చేసుకునేందుకు కోసం ఇట్టి గోదాం నిర్మిస్తున్నట్టు వెల్లడించారు. గోదాములో రైతులు నిల్వ ఉంచిన సరుకులకు 70 శాతం రుణ సదుపాయం కూడా ప్రభుత్వం కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. గత కొన్ని నెలలుగా రైతుల సమస్యలను సమీక్షించి, గోదాం అవసరాన్ని గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్టు ఆమె వివరించారు. గోదాం నిర్మాణం కోసం సీఎం రేవంత్ రెడ్డి సుముఖంగా ఉన్నారని, నిధుల కేటాయింపుకు ఆయన హామీ ఇచ్చారన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖలతో సమన్వయం జరిపిన ఫలితంగానే ఇట్టి గోదాం నిర్మాణానికి సాధ్యమైందన్నారు. పంట పండించి రైతు ఇబ్బందులు పడకూడదని, పంట కోసిన తర్వాత నిల్వ సదుపాయం లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇట్టి వేర్ హౌస్ నిర్మాణం పూర్తయితే, రైతులు తమ ధాన్యాన్ని, నూనెగింజలను, పప్పుదినుసులను సురక్షితంగా నిల్వ చేసి తగిన సమయంలో మంచి ధరకు విక్రయాలు జరుపుకుంటారన్నారు. అదేవిధంగా రైతుల ఆదాయాన్ని పెంచి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోందని ఆమె పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతి మండలంలో వ్యవసాయ రంగం అభివృద్ధి చెందేలా కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్ తరపున విస్తృత ప్రచారం

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక




జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, దివంగత నేత మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత విజయం కోసం విస్తృత స్థాయిలో ప్రచారం సాగుతోంది. నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని 101వ డివిజన్, ఎర్రగడ్డ ప్రాంతం 385వ బూత్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జిలు సత్యనారాయణ, సందీప్ గిరి గోస్వామి, ఐలాపూర్ మాణిక్ యాదవ్, MKY యువసేన సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ, "రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా సంక్షేమ పథకాలను అందించిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే. బడుగు, బలహీన వర్గాల అండగా నిలిచింది కేవలం కెసిఆర్ పాలనలోనే. చేతకాని కాంగ్రెస్ పాలనతో ప్రజలు విసిగిపోయారు. ఫార్మేట్ ఏదైనా, ప్రజల మనసుల్లో ఉన్న పార్టీ బీఆర్ఎస్నే," అని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ బండ్లగూడ టౌన్ ప్రెసిడెంట్ భరత్ కుమార్, అజ్జు అజ్మత్ తదితరులు పాల్గొన్నారు.

# కూకట్పల్లిలో అంబరాన్నంటిన దీపావళి సంబరాలు

కూకట్పల్లి అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక):

చీకట్లను తొలగించి వెలుగులు విరజిమ్మే దీపావళి పర్వదిన వేడుకలను నియోజకవర్గంలో ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. బస్తీలు కాలనీలతోపాటు వ్యాపార, వాణిజ్య సముదాయాల వద్ద భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. లక్ష్మీదేవి పూజలు, కేదారేశ్వర నోములు, వ్రతాలతో పండగ సందడి నెలకొంది. ఇళ్లతోపాటు వ్యాపార సముదాయాలను రంగురంగుల విద్యుత్ దీపాలు, రకరకాల పూలతో సుందరంగా అలంకరించారు. వివేకానందనగర్ కాలనీలో ప్రముఖ బంగారు నగల వ్యాపారి కాళిదాసు కుటుంబ సమేతంగా సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా అంగరంగ వైభవంగా దీపావళి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాళిదాసు మాట్లాడుతూ, ప్రజల జీవితాల్లో దీపావళి పండగ నూతన ఉత్సాహం తీసుకురావాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. దీపావళి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆనందోత్సాహాల మధ్య బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. వివేకానందనగర్, కేపీహెచ్బీ కాలనీ, జగద్గిరిగుట్ట, హైదర్ నగర్, బాలాజీనగర్, మూసాపేట, భరత్ నగర్ తదితర



ప్రాంతాల్లో అంబరాన్నంటేలా బాణాసంచా కాల్చి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు.

# రైతు వేదికలో కపాస్ కిసాన్ యాప్, సెనగ విత్తనాల పంపిణీ ప్రారంభం

సంగారెడ్డి అక్టోబర్ 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి జిల్లారాయికోడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రాయికోడు సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో రైతులకు పలు అంశాలపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కపాస్ కిసాన్ యాప్ వినియోగ విధానం,స్లాట్ బుక్ చేసుకొనుట గురించి రైతులకు పలు సలహాలు సూచనలు చేయడం జరిగింది. ఎన్ఎఫ్ఎస్ఎం (NFSM) పథకం ద్వారా శనగ విత్తనాల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం ను ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రారంభించారు. శనగ పంట యొక్క యాజమాన్య పద్ధతుల గురించి అవగాహన మరియు శిక్షణ



ఇచ్చారు. లి కొత్త పట్టా పాస్ పుస్తకాలు రాని రైతులు,వక్ఫ్ బోర్డు భూములు ఉన్న రైతులు పంట నమోదు తప్పనిసరిగా ఈ నెల 23 వ తేదీ వరకు నమోదు చేసుకోవాలి,లేని యెడల వారి పంట కొనుగోలు కేంద్రంలో అమ్ముకొనుటకు వీలు కాదు అని తెలియజేశారు. రైతులు ఎవరైనా 2018 సంవత్సరం తర్వాత మొబైల్ నంబరు మార్చి కొత్త నంబరు తీసుకున్న వారు కానీ,లేదా ఏదైనా కారణాల రీత్యా మొబైల్ నంబరు మార్చుకున్న వారు మీ యొక్క వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి మీ మొబైల్ నెంబర్ను అప్డేట్ చేసుకోగలరు అని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో రాయికోడ్ ADA సత్యనారాయణ గారు,MAO సారిక గారు,రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలాజీ నర్సింలు, రాయికోడ్ మండల దేవాదయ శాఖ చైర్మన్ సతీష్ కులకర్ణి,PACS చైర్మన్ నాగశెట్టి పాటిల్,AMC వైస్ చైర్మన్ వినయ్ కుమార్, రాయికోడ్ మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పాటిల్,వ్యవసాయ శాఖ సిబ్బంది AEO లు మరియు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్ జన్మదిన వేడుకలు

తెలంగాణ పత్రిక, నిజాంపేట్, అక్టోబర్ 21:

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించిన ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్ జన్మదిన వేడుకలు అంబేద్కర్ సర్కిల్ సమీపంలోని బవార్చి హెూటల్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసి అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బిఆర్ఎస్ పార్టీ సంయుక్త కార్యదర్శి దండుగుల స్వామి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే




వివేకానంద గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దండుగుల స్వామి మాట్లాడుతూ – "ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ ప్రజల కోసం రాత్రింబగళ్లు శ్రమించే అభ్యుదయ నాయకుడని, ఆయన నేతృత్వంలో కుత్బుల్లాపూర్ అభివృద్ధి కొత్త దిశగా సాగుతోందన్నారు. ఆయనకు దీర్ఘాయుష్షు కలగాలని, ముందు ముందు మరెన్నో విజయాలు సాధించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరెడ్డి, కుత్బుల్లాపూర్ ప్రధాన కార్యదర్శి జాతీయ వడ్డెర సంఘం పీట్ల శివకుమార్, బోదాస్ సాయి, ధ్యారంగుల రాజు, గణేష్, బిఆర్ఎస్ అభిమానులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్యధిక గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించిన శివాలి

-మరో రెండు సరికొత్త రికార్డులు

- మొత్తం 21 రికార్డులు

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక

ప్రతిభకు చిరునామాగా నిలిచిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిని శివాలి జోహ్రి శ్రీవాస్తవ (స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, 2016-2020 బ్యాచ్, సీఎస్ఈ) మరో ఘనత సాధించింది. తన తల్లిదండ్రులు కవితా జోహ్రి శ్రీవాస్తవతో కలిసి ప్రపంచంలోనే అతిపెద్ద ఓరిగామి ప్రదర్శన నిర్వహించి, రెండు కొత్త గిన్నిస్ వరల్డ్ రికార్డులు సొంతం చేసుకుంది. ఈ తాజా విజయాలతో శివాలి మొత్తం 21 గిన్నిస్ వరల్డ్ రికార్డులు సాధించి, దేశంలోనే అత్యధిక గిన్నిస్ రికార్డులు కలిగిన వ్యక్తిగా నిలిచింది.గతంలో శివాలి 19 రికార్డులను సొంతం చేసుకుంది. వాటిలో 1,251 చేతితో చేసిన కాగితపు



బొమ్మలు, 7,011 క్విల్డ్ పువ్వులు, 2,111 పేపర్ క్విల్డ్ బొమ్మలు, 3,501 ఓరిగామి తిమింగలాలు, 2,100 పెంగ్విన్లు, 6,132 సిట్రస్ పండ్లు, 6,001 తిమింగలాలు, 1,993 మాపుల్ ఆకులు, 6,500 గబ్బిలాలు, 5,500 కార్లు, 3,400 డైనోసార్లు, 1,900 కుక్కలు, 3,400 నెమళ్ళు, 3,200 పందులు, 4,400 చొక్కాలు, 2,200 క్విల్డ్ బొమ్మలు, 3,200 సీల్స్, 3,400 రిబ్బన్ టైలు ముఖ్యమైనవి. ఇవే కాకుండా, ఆమె 15 అసిస్ట్ వరల్డ్ రికార్డులు, 4 యూనిక్ వరల్డ్ రికార్డులు సాధించి తన సృజనాత్మకత, పట్టుదల, కళ పట్ల మక్కువను మరోసారి చాటుకుంది. శివాలి విజయాన్ని గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్. వర్మ, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, గణితశాస్త్ర ఆచార్యుడు డా. డి. మల్లికార్జునరెడ్డి, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు హర్షించి అభినందించారు.




# పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, అక్టోబర్, 21)

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం 1959 అక్టోబరు 21న డీఎస్పీ కరమ్ సింగ్, నేతృత్వంలో పంజాబ్ కు చెందిన 21 మంది సభ్యుల బృందం సరిహద్దుల్లో విధులు నిర్వర్తిస్తుండగా, చైనా రక్షణ బలగాలు సియాచెన్ భూభాగాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించడంతో సీఆర్పీఎఫ్ దళం హాట్ స్ప్రింగ్స్ ప్రాంతంలో దీటుగా ఎదురొడ్డి పోరాడింది.ఆ పోరాటంలో పది మంది భారత జవాన్లు ప్రాణాలను కోల్పోయారు. హాట్ స్ప్రింగ్స్ అంటే వేడి నీటిబుగ్గ అని అర్థం. కానీ భారత జవాన్ల రక్తంతో తడిచిన హాట్ స్ప్రింగ్స్ నెత్తుటి బుగ్గగా మారి పవిత్రస్థలంగా రూపు దిద్దుకుంది. ప్రతి ఏడాదీ అన్ని రాష్ట్రాల పోలీసులతో కూడిన బృందం ఈ పవిత్ర స్థలాన్ని సందర్శించి నివాళులు అర్పించడం ఆనవాయితీ .పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ మాట్లాడుతూ. విధి నిర్వహణలో



అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేము, వారిని స్మరించుకోవడం అందరి బాధ్యత. నేర పరిశోధన, ప్రజల సంరక్షణలో పోలీసుల సేవలు అజరామమం. మన కళ్ల ముందు నిత్యం ఏ కష్టం కలిగినా ముందుగా గుర్తొచ్చేది పోలీసు, ఖాకి డ్రస్ ఖరుకుదనం వెనుకాల ఉన్నది మనిషే కాబట్టి వారందరికీ మర్యాద, గౌరవం, విలువ ఇవ్వాల్సిన అవసరం ఉంది. నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు, వీరోచిత సాహస చర్యలను మనం చూస్తున్నాం. వీరందరూ తమ కుటుంబాన్ని, వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం , ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకితం చేసిన వారందరికీ పాదాభివందనం. అసువులు బాసిన భరతమాత ముద్దు బిడ్డలందరికీ జోహార్లు, ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసులు మేల్కొని శాంతిభద్రతల పరిరక్షణ కోసం కాపలా ఉంటారు. ఎండా, వాన, పగలు, రాత్రి అని తేడా లేకుండా, కుటుంబంతో కలిసి జరుపుకునే పండుగ ,పబ్బాల్ని కూడా త్యజించి ప్రజల కోసం జీవించి మరణించే పోలీసులు, అందురు ప్రాణాలని ఫణంగా పెట్టి ప్రజల కోసం పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత. భవిష్యత్‌లో పోలీసులుగా బాధ్యత నిర్వర్తించడానికి ముందుకురాబోతున్న వారికి విధి నిర్వహణలో నూతనోత్తేజాన్ని, స్ఫూర్తిని నింపడం కోసమే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం ప్రధాన ఉద్దేశం.అని అన్నారు.

# విన్నపాలు వినవలె వింత వింతలు

-అంబేద్కర్ కు వినతి పత్రం అందించిన యువకుడు

మల్లాపూర్ అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)

మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన ఏనుగు వెంకట్ రెడ్డి అనే యువకుడు మంగళవారం రోజున మల్లాపూర్ మండల కేంద్రం లో స్మశాన వాటిక లో నీటి సౌకర్యము గత సంవత్సరం నుండి లేక పోవడం వలన దహన సంస్కారాలకు వెళ్లిన మా గ్రామస్థులం అందరం స్నానాలు చేయడం లేదు. ఎవరైనా చనిపోతే ఆ వ్యక్తి దహన సంస్కారాలు చేసిన అనంతరం "ముట్టుడు " తోనే మా ఇండ్లళ్లకు చేరుకొని ఇండ్లల్లోనే స్నానం చేస్తున్నాము మరియు ఇతర సమస్యలపై అధికారులు మరియు నాయకులు ఎవరూ పట్టించుకోవడం లేదు అని అంబేద్కర్ విగ్రహం నకు వినతి పత్రము అందించినారు. 1)మల్లాపూర్ స్మశాన వాటికలో నీటి సౌకర్యం కలిపించగలరు. 2) మల్లాపూర్ మోడల్ స్కూల్ కు వెళ్లే దారిలో హై లెవెల్ వంతెన నిర్మాణం 3)బస్సు స్టాండ్ లో విద్యుత్తు, త్రాగు నీరు సౌకర్యం 4)ప్రభుత్వ జూనియర్ కాలేజీ ముందు మరియు కస్తూరిభా విద్యాలయం ముందు బస్సు షెల్టర్ ల నిర్మాణం 5)పాత బస్ స్టాండ్ లో మరుగుదొడ్ల నిర్మాణం 6) మల్లాపూర్ లో ముఖ్యమైన చౌరస్తా " మందాటి " మీద అంబేద్కర్ విగ్రహం దగ్గర ప్రతీ వర్షా కాలం వాన నీరు కొందరి ఇళ్ల లోపలికి వచ్చి చాలా నష్టం జరుగుతుంది కావున వెడల్పుయిన డ్రైనేజీ నిర్మాణం



## మధ్యాహ్నం సమయంలో మల్లారం గ్రామ పంచాయితీ నందు జిల్లా పంచాయితీఅధికారి ఆర్. ఎస్. పి లత ఆకస్మిక తనికి... రికార్డ్ పరిశీలన..



తల్లాడ, తెలంగాణ పత్రిక అక్టోబర్ 21

పంచాయితీ రాజ్ విభాగంలో ప్రతి వారం తనిఖీ యాప్ నిర్వహించవలసి ఉంటుంది దానిలో భాగంగా మల్లారం గ్రామ పంచాయితీ ని జిల్లా పంచాయితీ అధికారి తనిఖీ చేయడం జరిగింది... అట్టి తనిఖీల్లో భాగంగా గ్రామ పంచాయితీ రికార్డు, నర్సరీ, సెగ్రిగేషన్ షెడ్, వైకుంఠ ధామం లను పరిశీలించారు.తదుపరి కార్యదర్శి కి ఇంటి పన్నుల వసూళ్లు గురించి మరియు పారిశుధ్యం గురించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది... ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపిడిఓ సురేష్ బాబు , పంచాయితీ కార్యదర్శి సిద్దిక్ మియ మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## 23న తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముఖ్య సమావేశం

-పార్టీ జిల్లా నాయకులు గైని సాయి మోహన్

ముధోల్:21అక్టోబర్(తెలంగాణ పత్రిక)

ఈనెల 23వ తేదీన తెలంగాణ రాజ్యాధికార పార్టీ (తెరెపా) సంస్థ గత నిర్మాణానికి ముఖ్య సమావేశాన్ని నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవనంలో నిర్వహించడం జరుగుతుందని పార్టీ జిల్లా నాయకులు గైని సాయి మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా



ఇంచార్జీ కొమ్ముల ప్రవీణ్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతం, సంస్థ గత నిర్మాణం కోసం ముఖ్య సమావేశం కానున్నట్లు పేర్కొన్నారు. పార్టీ నియోజకవర్గ స్థాయి ఇంచార్జీల నియమకాలు చేపట్టనున్నామన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ ని గ్రామస్థాయి వరకు విస్తరించి ప్రజల సమస్యలకు నిజమైన ప్రతినిధులుగా నిలబడటమే నా లక్ష్యమన్నారు.పార్టీ అభివృద్ధి కోసం కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

## విద్యార్థినికి ఘన సన్మానం



ముధోల్:21అక్టోబర్(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ కు చెందిన విద్యార్థిని సిరిగిరి సౌమ్య నీట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకును సాధించి ఎంబీబీఎస్ లో సీటును సాధించింది. దీంతో మంగళవారం కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సన్మానించి మిఠాయిలను తినిపించారు. మరిన్ని ఉన్నత చదువులు చదవాలని సంఘ సభ్యులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దేవోజీ భూమేష్, కురుమ సంఘ సభ్యులు శంకర్, పోతాజీ,సాయినాథ్ తో పాటు తదితరులున్నారు.

## అనుమానాస్పద మృతిలో సౌత్ ఆఫ్రికాలో భిక్కనుర్ యువకుడు మృతి

భిక్నూర్, అక్టోబర్ 21, ( తెలంగాణ మండల ప్రతినిధి )

బిక్నూర్ మండల కేంద్రానికి చెందిన బత్తుల శ్రీనివాస్ 32 సం బోర్ డ్రిల్లింగ్ ఆపరేటర్ గా పనిచేస్తుండేవాడు. బతుకుదెరువు కోసం సౌత్ ఆఫ్రికా కు ఆరు నెలల క్రితం వెళ్ళాడు. ఇతనికి తల్లి బత్తుల స్వరూప, తండ్రి బలరామ్ బతుకుదెరువు కోసం కెమెరాన్ కు 10 నెలల క్రితం అతని తండ్రి వెళ్లడం జరిగింది. కుమారుడు మరణించిన వార్త వారి తండ్రికి తెలియగానే ఇంటికి ఫోన్ చేసి నా చిన్న కుమారునికి ఇక లేడు అన్న విషయంతో కన్నీరుతో వారి కుటుంబానికి ఈ విషయాన్ని తెలియజేశాడు. మృతునికి భార్య



నవనీత 28 సం,, ఇద్దరు చిన్నపిల్లలు, కూతురు లాస్య 10 సం, కుమారుడు నిహాన్ 3 సం, కలరు ఈ విషయం తెలవగానే గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. నా కుమారు న్ని ఈ విధంగా జరగడం నేను తట్టుకోలేకపోతున్నా , ఇది ఎవరో చేసి ఈ విధంగా చెట్టుకు వేలాడదీసి నాకు పంపడం తట్టుకోలేకపోతున్నాను అని చెప్పి తెలియజేశాడు..

## మానవత్వం చాటుకున్న ఇందిరానగర్ వాసులు



వాంకిడి, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని ఇందిరా నగర్ కాలనీలో గత పది సంవత్సరాలుగా ఇతంకర్ పత్రు ఇంట్లో ఉంటూ వ్యవసాయ పనులు చేస్తూ నివసిస్తున్న జార?ండ్ కు చెందిన రాజు గుండె నొప్పితో కన్నుమూశాడు. ఆసిఫాబాద్, మంచిర్యాల ఆసుపత్రి నుంచి కరీంనగర్ తరలించే ప్రయత్నంలో మార్గమధ్యలో మృతి చెందాడు. మృతదేహాన్ని వాంకిడి కి తీసుకువచ్చి, స్థానికులు సటోనే దశరథ్, రేఖల రమేష్, ఇటంకర్ మారుతీ లు మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు మృతునికి కుటుంబ సభ్యులు లేని పరిస్థితిలో మానవత్వంతో వ్యవహరించిన ఇందిరానగర్ వాసులను మండల కేంద్రంలోని ప్రజలు ప్రశంసిస్తున్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లి చిత్రపటానికి పాలాభిషేకం



ఇల్లంతకుంట, అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక

వరిపంట కొనుగోలు కేంద్రాన్ని నిర్వహణ బాధ్యతను గాలి పల్లి సొసైటీ నుండి తాళ్ల పల్లి మహిళా సంఘానికి అప్పగించినందుకు కృతజ్ఞతగా తాళ్ల పల్లి మహిళలు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.సోమవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని తాళ్ల పల్లి ఓం సాయి మహిళా గ్రామైక్య సంఘం సభ్యులు, వివో సభ్యులు కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా మండలి సభ్యులు మాట్లాడుతూ మేము నిర్వహించాల్సిన వరి కొనుగోలు కేంద్రాన్ని గాలిపెల్లి సొసైటీ తీసుకోవడంతో, మా సమస్యను ఎమ్మెల్యే కు తెలియజేశాం. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మహిళలే నిర్వహించాలన్న ఆలోచనతో మా సంఘానికి ఆ బాధ్యతను అప్పగించారు. ఆయన నిర్ణయానికి కృతజ్ఞతగా ఈ పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించాము అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షురాలు సింగిరెడ్డి మాధవి, ఉపాధ్యక్షురాలు ఎలుక ఇందిరా, కార్యదర్శి ఎలుక బాలమణి, సహాయ కార్యదర్శి బట్టు సంతోష, కోశాధికారిణి అబ్బు ఉమా, మండల కాంగ్రెస్ నాయకులు ఎలుక రామస్వామి, ఏఎంసీ డైరెక్టర్ తిరుపతి గౌడ్, కాంగ్రెస్ నాయకులు బోడ కమలాకర్ రెడ్డి, మాడుగుల మహేందర్ రెడ్డి, గుర్రం ఆదిరెడ్డి, జేరిపోతు చంద్రయ్య, సింగిరెడ్డి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటు చోరీ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 21

గ్రేటర్ వరంగల్ 50 వ డివిజన్ లో పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్లో AICC ఇచ్చిన పిలుపులో భాగంగా ఓటు చోరీ అవగాహన కార్యక్రమాన్ని చేయడం జరిగింది. 50 వ డివిజన్ కార్పొరేటర్ నెక్కొండ కవిత కిషన్ మరియు డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ అఫ్సర్ పాషా ఆధ్వర్యంలో మరియు ముఖ్య కార్యకర్తలతోసమావేశం ఏర్పాటు ప్రతి ఇంటికి వెళ్లి ఓటు చోరీ కార్యక్రమాన్ని వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ బషీ, బోట్ల నితిన్ కుమార్ శ్రీకాంత్ సునీత, దివ్య, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి

**-పోలీస్ అమరుల త్యాగాన్ని స్మరిస్తూ నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ,కలెక్టర్.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 21

విధి నిర్వహణలో,దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని జిల్లా లో ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్,ఎస్పీ,పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ర చేసి మరణించిన పోలీసు అమరవీరులకు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధి నిర్వహణలో మరణించిన అమరుల పేర్లను చదివి వినిపించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ మాట్లాడుతూ సమాజం కోరుకునేది శాంతి, స్థిరత్వం,అభివృద్ధి.పోలీస్ శాఖ వారి త్యాగాల ద్వారా ఎన్నో దశాబ్దాలుగా సమాజంలో ప్రతి ఒక్కరికి రక్షణ కల్పిస్తూ,సామాజిక రుగ్మతలను పారద్రోలడం వరకు పోలీసు వ్యవస్థ ఎల్లప్పుడూ కార్యదీక్షతో,సేవాతత్పరత తో పని చేస్తుందన్నారు.విధి నిర్వహణలో ప్రాణాలర్పించి అమరవీరులైన పోలీసుల త్యాగాలు వెలకట్టలేనివని వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రభుత్వం క్రమం తప్పకుండా ప్రతి ఏటా అక్టోబరు 21న పోలీసు అమరుల సంస్మరణార్థం ఫ్లాగ్ డే ను ఘనంగా నిర్వహిస్తోంది. అమరులైన పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి 31వ వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని పోలీసుస్టేషన్ల లో అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా 31 తేదీ వరకు రక్తదాన శిబిరాలు, సైకిల్ ర్యాలీ,క్యాండిల్ ర్యాలీ, 2కె రన్,ఓపెన్ హౌస్,వ్యాసరచన పోటీలు,ఫోటో,వీడియో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఐఏఎస్ మాట్లాడుతూ పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ,ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు.శాంతిభద్రతలు సక్రమంగా ఉంటే మారుమూల గ్రామాలకు కూడా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 21 నుంచి అక్టోబర్ 31 వరకు ప్రజలకు పోలీసులు మరింత చేరువయ్యేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారని , ఇది అభినందనీయమని కలెక్టర్ అన్నారు. విధి నిర్వహణలో అమరులైన వారికి, వారి కుటుంబ సభ్యులకు సహాయ సహకారాలు అందిస్తూనే వారికి ఎల్లప్పుడూ అండగా పోలీస్ ఆఫీసర్స్, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన అమరవీరుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు,సమస్యలను అడిగి వాటిని సాధ్యమైన%శీ%త తొందరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పిలు వెంకటరమణ,రఘుచంధర్, రాములు,రిజర్వ్ ఇన్స్ పెక్టర్ లు కిరణ్ కుమార్ ,వేణు, సైదులు, సిఐ లు,ఎస్ఐ లు,పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణలో జాప్యానికి తావులేకుండా పకడ్బందీ చర్యలు

**-కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 21, తెలంగాణ పత్రిక

కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ వేగవంతంగా జరిగేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు గాను సంబంధిత అధికారులు కేంద్రాల వద్ద ఉంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ ధాన్యం సేకరణను నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. బోధన్ మండలం పెగడాపల్లి, సాలురా మండలం సాలంపాడ్ క్యాంప్ లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ మంగళవారం సందర్శించారు. రైతులు తరలించిన ధాన్యం నిల్వలను పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, మిల్లులకు తరలించిన ధాన్యం గురించి నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. కౌలు రైతులకు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లలో ఒకింత జాప్యం జరుగుతోందని రైతులు కలెక్టర్ దృష్టికి తేగా, కేంద్రం నిర్వాహకులకు కలెక్టర్



స్పష్టమైన సూచనలు చేశారు. పంట సాగు చేసిన ప్రతి రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని, క్రాప్ బుకింగ్ డేటాలో కౌలు రైతుల పేర్లు లేని పక్షంలో వారు వరి పంట సాగు చేశారా లేదా అన్నది వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ధృవీకరణ పత్రం అందించాలని, రైతుల వివరాలలో ఏమైనా పొరపాట్లు ఉంటే వాటిని కూడా సరిచేయాలని ఆదేశించారు. వరుస క్రమంలో రైతుల వివరాలు నమోదు చేసుకుని, ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని వెంటవెంటనే తూకం వేయించాలన్నారు. మిల్లుల వద్ద ధాన్యం వేగంగా దిగుమతి చేసుకుని, సత్వరమే ట్రక్ షీట్లు అందించేలా చూడాలని తహసీల్దార్ ను ఆదేశించారు. కాగా, రైతుల అవసరాలకు అనుగుణంగా ఎన్ని కొనుగోలు కేంద్రాలనైనా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్



రైతులకు తెలిపారు. గత సీజన్ లో 600 కేంద్రాలు ఉండగా, ఈసారి 670 కేంద్రాలు నెలకొల్పుతున్నామని, అవసరమైన చోట అదనంగా కూడా కేంద్రాలను అందుబాటులో ఉంచుతామని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు ఇబ్బందులు పడకూడదని, కేంద్రాలకు ధాన్యం తెచ్చిన వెంటనే నాణ్యాతా ప్రమాణాలను పరిశీలించి తూకం జరిపించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రాన్ని సందర్శిస్తూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు, తహసీల్దార్ విఠల్, ఏ.ఓ సంతోష్, స్థానిక అధికారులు ఉన్నారు..

## వైరా పట్టణంతో నాకు విడదీయరాని అనుబంధం ఉంది. ఇక్కడే పుట్టి, పెరిగి, రాజకీయ ప్రస్థానం ప్రారంభించాను

**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

తెలంగాణ పత్రిక మధిర (21.10.2025)

వైరా పట్టణంలో వివిధ పార్టీల నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గారి సమక్షంలో జిల్లా డీసీసీ గారి ఆధ్వర్యంలో 500 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం గారు మాట్లాడుతూ : వైరా పట్టణం ఎప్పటినుంచో కాంగ్రెస్ కంచుకోట. పరిసర గ్రామాల్లో వేరే పార్టీలు ఉన్నా, వైరా పట్టణంలో మాత్రం కాంగ్రెస్ జెండా ఎగురుతూ వచ్చింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడాలని కోరుకున్న మీ అంచనాల మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రాష్ట్రంలో ఎన్నడూ లేనంతగా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోంది.సామాజిక పరివర్తన కోసం కొద్ది మంది యువకులం కలిసి వైరాలో రాజకీయ ప్రస్థానం ప్రారంభించాం. ఆ రోజుల్లో దుర్గాప్రసాద్, నాయుడు సత్యం, నూతి సత్యనారాయణ, పుల్లయ్య చౌదరి లాంటి నాయకులతో కలిసి కాంగ్రెస్‌కు బలమైన పునాది వేసాం ఈ రోజు నేను ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, చీఫ్ విప్‌గా, ఉప సభాపతిగా, సీఎల్పీ నేతగా, ఇప్పుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్నత స్థాయికి రావడం



వైరా ప్రజల ప్రేమ, నాయకుల ప్రోత్సాహం వల్లే సాధ్యమైంది.వ్యవసాయంపై ఆధారపడిన ఈ ప్రాంత అభివృద్ధి కోసం, గతంలో పొలాలకు నీళ్లు అందించేందుకు సత్యాగ్రహం చేసి వైరా చెరువు గేట్లు ఎత్తించాం. ఆ తపనకు ప్రతిఫలంగా ఇప్పుడు వైరా చెరువులోకి గోదావరి నీళ్ల తీసుకురావడానికి 100 కోట్లు కేటాయించాం. వైరా, సత్తుపల్లి, పాలేరు నియోజకవర్గాల నీటి అవసరాల కోసం నిధులు విడుదల చేస్తున్నాం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ఆలోచనతో ప్రతి నియోజకవర్గంలో ఒక్కో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మిస్తున్నాం. ఒక్కో పాఠశాల 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లతో నిర్మాణం జరుగుతుంది. వైరా నియోజకవర్గానికి కూడా పాఠశాల మంజూరు చేశాం వైరా పట్టణ అభివృద్ధికి ఇటీవలే 15 కోట్లు కేటాయించాం. పాలిటెక్నిక్ కళాశాల, 100 పడకల ఆసుపత్రి, అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లాంటి సదుపాయాలు కల్పించాం. వైరా ప్రాజెక్టును అద్భుతమైన టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దుతాం ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు 96 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం రైతులకు తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు భరోసా నిధులుయువతకు ఉద్యోగ నియామకాలు ధరణి' చట్టాన్ని రద్దు చేసి 'భూభారతి'ను తీసుకువచ్చాం. గత ప్రభుత్వం నిర్లక్ష్యపరిచిన బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలను చెల్లించి 25 వేల మంది విద్యార్థులకు సహాయం చేశాం.వైరా పట్టణంలో ప్రతి పేద కుటుంబం తలదాచుకునే ఇల్లు కలిగింది అంటే, అది కాంగ్రెస్ పుణ్యమే. ఇప్పుడు మళ్లీ 'ఇందిరమ్మ ఇళ్లు' పథకం ద్వారా ఒక్కో ఇంటికి రూ.5 లక్షలతో నిర్మాణం చేపడుతున్నాం.వైరా అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూనే ఉంటాం. పాత– కొత్త నాయకులందరూ ఐకమత్యంగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని మరింత బలంగా నిలబెట్టాలి అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు గారు అన్నారు.

# ఘనంగా దీపదాన్ ఉత్సవం

వాంకిడి, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో అంబేద్కర్ యువజన సంఘం, భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో సోమవారం బౌద్ధ దీపదాన్ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుద్ధుని చిత్రపటం ముందు కొవ్వొత్తులు వెలిగించి త్రీ శరన్ పంచశీల ను ఆలపించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు ఉప్రే జై రాం మాట్లాడుతూ, సిద్ధార్థ గౌతముడు జ్ఞానోదయం పొంది బుద్ధుడు అయినా తరువాత కపిలవస్తు రాజ్యాన్ని సందర్శించినప్పుడు ప్రజలు దీపాలు వెలిగించి



స్వాగతం పలికారని, అప్పటినుంచి అశ్వయుజ అమావాస్యను ధమ్మ దీపావళిగా జరుపుకుంటారని తెలిపారు. భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ.. నిజమైన బౌద్ధ దీపావళి అంటే బాహ్య దీపాల ఉత్సవం కాదు, మన లోపల ఉన్న అజ్ఞానాన్ని ప్రజ్ఞా దీపంతో తూర్పు చేస్తేనే దానికి అర్థం ఉంటుందని చెప్పారు. కరుణ, సమానత్వం, తర్కం అనే మానవ విలువలే అసలైన బౌద్ధ దీపాలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దుర్గం దుర్గాజీ, ప్రధాన కార్యదర్శి విజయ్, సమాజ అధ్యక్షుడు రాజేశ్వర్ ఉప్రే, దుర్గం శ్యాం రావు, లహుజి దుర్గం, ఉప్రే రోషన్, జిల్లా సమత సైనిక్ దళ్ అధ్యక్షుడు దుర్గం సందీప్, ఉప్రే నాగ సేన్, జాడి సంజీవ్, దుర్గం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాలుర వసతి గృహంలో దీపావళి సంబరాలు: ఆనందంతో మెరిసిన క్షణాలు

బిక్నూర్, అక్టోబర్ 21 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )



బిక్నూర్‌లోని బాలుర వసతి గృహంలో దీపావళి పండుగ సందర్భంగా ఘనంగా సంబరాలు జరిగాయి. ఈ వేడుకలు వసతి గృహంలోని విద్యార్థులకు ఆనందం, సాంస్కృతిక స్ఫూర్తిని అందించాయి. దీపాల వెలుగులో, సంగీతం, నృత్యం, సాంప్రదాయ తీపి పదార్థాలతో ఈ కార్యక్రమం హృదయాలను ఆకర్షించింది. వసతి గృహం ఆవరణను రంగురంగుల దీపాలు, రంగోలీలతో అలంకరించారు. విద్యార్థులు తమ చేతులతో దీపాలను వెలిగించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. కార్యక్రమంలో భాగంగా దీపావళి ప్రాముఖ్యత, సాంప్రదాయాల గురించి విద్యార్థులకు వివరించేందుకు ఒక చిన్న అవగాహన సదస్సు కూడా జరిగింది. స్థానిక సామాజిక సేవకులు, వసతి గృహ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులకు స్వీట్లు పంచుకొన్నారు. “ఈ పిల్లల మొహాల్లో చిరస్థాయిగా నవ్వులు చూడటం మాకు ఆనందాన్నిచ్చింది,” అని వసతి గృహ నిర్వాహకురాలు సునీత తెలిపారు. దీపావళి సందర్భంగా జరిగిన ఈ సంబరాలు విద్యార్థుల్లో ఐక్యత, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాయి. “ఈ రోజు మేము కలిసి పండుగ జరుపుకున్నాం, ఇది మా జీవితంలో మరపురాని క్షణం,” అని ఒక విద్యార్థి తన ఆనందాన్ని వ్యక్తం చేశాడు. ఈ దీపావళి వేడుకలు బాలుర వసతి గృహంలోని పిల్లలకు కేవలం పండుగ సంబరాలను మాత్రమే కాక, ప్రేమ, సహకారం, సాంస్కృతిక విలువలను కూడా అందించాయి. ఈ కార్యక్రమం భవిష్యత్తులో మరిన్ని సామాజిక కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తుందని నిర్వాహకులు ఆశిస్తున్నారు.

# గ్లోబల్ అయోడిన్ డెఫిషియన్సీ డే

-బిక్నూర్ పి హెచ్ సి పరిధిలో అవగాహన కార్యక్రమాలు

బిక్నూర్, అక్టోబర్ 21 ( తెలంగాణ మండల ప్రతినిధి)



ప్రపంచవ్యాప్తంగా అయోడిన్ లోపం రుగ్మతలపై అవగాహన కల్పించే లక్ష్యంతో గ్లోబల్ అయోడిన్ డెఫిషియన్సీ డే (అక్టోబర్ 21) సందర్భంగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి ఎచ్ సి) బిక్నూర్ పరిధిలోని అన్ని గ్రామాల్లో విస్తృతమైన అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో జరిగాయి, ఇందులో అయోడిన్ లోపం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, నివారణ చర్యలు ప్రధానంగా చర్చించబడ్డాయి. అయోడిన్ లోపం ప్రపంచంలోని అనేక దేశాల్లో ప్రజారోగ్య సమస్యగా మారింది. ఇది థైరాయిడ్ గ్రంథి సమస్యలు, మానసిక వికాస లోపాలు రుగ్మతలకు దారితీస్తుంది. భారతదేశంలోనూ ఈ సమస్య ఉందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో, బిక్నూర్ పి ఎచ్ సి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులు స్థానికులకు అయోడిన్ యుక్త ఉప్పు వినియోగం, ఆహారపు అలవాట్లలో మార్పులు వంటి సూచనలు ఇచ్చాయి. సదస్సుల్లో గ్రామస్థులు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు. ఆరోగ్య సిబ్బంది పోస్టర్లు, పాంప్లెట్లు, చర్చల ద్వారా అవగాహన కల్పించారు. “అయోడిన్ లోపం నివారణకు అవగాహనే ముఖ్యమైనది” అని పి ఎచ్ సి అధికారి డా. దివ్య తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో ప్రశాంత్, రజిత పాల్గొన్నారు ఈ కార్యక్రమాలు వారం రోజుల పాటు కొనసాగుతాయి అని తెలిపారు. ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న ఇలాంటి కార్యక్రమాలు అయోడిన్ లోపం నిర్మూలనకు దోహదపడుతాయి. బిక్నూర్ ప్రాంతంలో ఈ చొరవ స్థానిక సమాజానికి ఉపయోగకరంగా ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# పేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం పాలన







- కూసుమంచి మండల పర్యటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కూసుమంచి : పేదల పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం పాలన చేస్తున్నదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి కూసుమంచి మండలంలో మంగళవారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.... నేలపట్ల గ్రామంలో ముదిగొండ రోడ్డు నుంచి కొత్త చెరువు వరకు రూ. 2 కోట్ల 75 లక్షలతో బీటి రోడ్డు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. మునిగేపల్లి నుంచి వీరేంద్ర స్వామి దేవస్థానం వయా వెంకటాపురం మీదుగా 8 కిలోమీటర్ల మట్టి రోడ్డు రూ. 3 కోట్లతో మంజూరు చేశామని, త్వరలోనే ఆ పనులకు శంకుస్థాపన చేస్తామని అన్నారు. నేలపట్ల గ్రామంలో రూ. 34 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, మరో 15 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. అంగన్వాడి భవనానికి రూ. 5 లక్షలు, త్రాగునీటి మరమ్మతు పనులకు రెండు లక్షల రూపాయలు, ప్రజా ప్రభుత్వంలో గడిచిన 22 నెలల కాలంలో మొత్తంగా రూ. 6 కోట్ల 31 లక్షల రూపాయలు నేలపట్ల గ్రామ అభివృద్ధికి మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ధర్మతండ గ్రామంలో రూ. 3 కోట్ల 75 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. లోక్య తండా నుంచి ధర్మ తండా వరకు కోటి 26 లక్షల రూపాయలతో నిర్మించ తలపెట్టిన రోడ్డు ప్రస్తుతం టెండర్ దశలో ఉందని, వర్షాకాలం లోపు ఆ రోడ్డు శంకుస్థాపన చేస్తామని, రాబోయే వర్షాకాలంలోపు ఈ రోడ్లు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వస్తామని అన్నారు. గత 22 నెలల కాలంలో ప్రజల ఆశీర్వాదంతో ధర్మతండా గ్రామానికి రూ. 46 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించుకున్నామని అన్నారు. రూ. 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనం నిర్మించామని, మొత్తం ధర్మతండా గ్రామానికి రూ. 5 కోట్ల 95 లక్షల నిధులు అభివృద్ధి కోసం మంజూరు చేయడం జరిగిందని అన్నారు. పేదల ఆశీర్వాదంతో వచ్చిన ప్రజా ప్రభుత్వం పేద కుటుంబాలకు ఉచితంగా 200 యూనిట్ల విద్యుత్తు, ఉగాది నుంచి రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం, నూతనంగా పేద కుటుంబాలకు రేషన్ కార్డుల జారి, పాత రేషన్ కార్డులలో నూతన సభ్యుల పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతును రాజు చేయడంలో భాగంగా మొదటి ఏడాదిలో 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయల 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని, ప్రస్తుత సీజన్లో కూడా బోనస్ ఇవ్వడానికి క్యాబినెట్ నిర్ణయించిందని, రాబోయే వారం నుంచి పది రోజులలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని తెలిపారు. పేద ప్రజలకు భరోసా, ధైర్యం అందించేలా ఇందిరమ్మ ఇండ్లను ప్రజా ప్రభుత్వం నిర్మిస్తుందని, పేద ప్రజలకు ఇచ్చిన మాట మేరకు మొదటి దఫాలోనే ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3500 చొప్పున రాష్ట్రంలో మొత్తం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, మన నేలపట్ల గ్రామంలో మొదటి విడత క్రింద 18 ఇండ్లు మంజూరు చేశామని, పేదలు ఎక్కడా ఇబ్బంది పడకుండా ప్రతి సోమవారం డబ్బులు విడుదల చేస్తున్నామని అన్నారు. పేదల పక్షపాతిగా ఉన్న ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినా భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్ నిర్మాణానికి డీసీసీ అధ్యక్షుడికి కృతజ్ఞతలు

వాంకిడి, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలో సమేల నుండి కోమటిగూడ వరకు రూ.3 కోట్ల వ్యయంతో బీటీ రోడ్ నిర్మాణానికి కృషి చేసిన డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ కు మండల కాంగ్రెస్ నాయకులు ఆసిఫాబాద్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వప్రసాద్ మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాలకు త్వరలో బీటీ రోడ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

**అంగన్వాడీ భవనాల కోసం వినతిపత్రం**

వాంకిడి మండలం లోని లంజన్వీర, కనర్ గాం, కొత్త దుబ్బగూడ గ్రామాల్లో కొత్త అంగన్వాడీ భవనాల మంజూరుకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్నులే నారాయణ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మన్ మండోకర్ దాదాజీ, మాజీ నియోజకవర్గ అధ్యక్షుడు దుర్గం జీవన్, మాజీ ఉప సర్పంచ్ పెంటు, పట్టణ అధ్యక్షుడు అనిల్, సీనియర్ నాయకులు ఖొబ్రగడె విలాస్ పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు స్వీట్ బాక్స్ పంపిణీ చేసిన టిఆర్ఎస్ నాయకులు దేవేందర్ కుమార్

-ముఖ్యఅతిథి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

-కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక

దీపావళి పండుగ సందర్భంగా హెచ్ బీ కాలనీ ఫేజ్-1 లో బీఆర్ఎస్ నాయకులు దేవేందర్ కుమార్ పారిశుధ్య కార్మికుల కోసం ఏర్పాటు చేసిన స్వీట్ బాక్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు స్వీట్ బాక్స్ పంపిణీ చేయడం మంచి కార్యక్రమం అంటూ దేవేందర్ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫేజ్-1 అధ్యక్షులు శివరాం ప్రసాద్ ప్రతాప్ రెడ్డి, ప్రసాద్ చక్రవర్తి పూస రమేష్ మరియు పరిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మాధవ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి



ముధోల్:23అక్టోబర్(తెలంగాణ పత్రిక)

గత నాలుగు రోజుల క్రితం బీసీలను కించపరిచే విధంగా మాట్లాడిన మాధవరెడ్డి పై చర్యలు తీసుకోవాలని మంగళవారం ముధోల్ ఎస్సై బిట్ల పెర్సిస్ కు ముధోల్ బీసీ కుల సంఘసభ్యులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘం అధ్యక్షులు బోయిడి అనిల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షులు మాధవరెడ్డి హైదరాబాద్ లో బీ సీ కుల సంఘాలను కించపరిచే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. తెలంగా ణలో బీసీలు అందరూ రెడ్డిలు లేనిదే బీసీలకు పూట గడవదన్నారు. రెడ్డిలకు ఎదిరించే ధైర్యం వచ్చిందా బిడ్డలారా.. జాగ్రత్త అంటూ బీసీ కులస్తులందరి మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడారన్నారు. కావున మాధవరెడ్డి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష జేఏసీ బీసీ సంఘం నాయకులు రోళ్ళ రమేష్,ఉపాధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య, గడ్డం సుభాష్,నాయకులు ధర్మపురి సుదర్శన్,దేవోజీ భూమేష్, సుంకేట పోశెట్టి,తాటివార్ రమేష్, జీవన్, బత్తినోళ్ళ సాయి, పోలాస సుధాకర్ ,మైత్రి సాయినాథ్,వంశీ, లవన్,తో పాటు తదితరులున్నారు.

# ఇంద్రనగర్ బస్తీ దవాఖానను సందర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ జారిపోతున్న ప్రభుదాస్

-ఎక్స్పైరీ అయిన టాబ్లెట్స్ బాక్సును గుర్తించిన ఎమ్మెల్యే బండారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక

బీఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ బస్తీ దవాఖానను సందర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి బస్తీ దవాఖానను సందర్శించిన ఎమ్మెల్యే వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు గత ఆరు నెలలుగా డాక్టర్ల వేతనాలు రావడం లేదని తెలిపారు. అనంతరం ఫార్మసీని తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఎక్స్పైరీ టాబ్లెట్స్ గుర్తించడంతో పాటు ఒక బాక్స్ లో వేరొక టాబ్లెట్ ఉండడం గుర్తించారు కాంగ్రెస్ పాలనలో బస్తి దావకానల పరిస్థితి అధ్వానంగా మారిందని విమర్శించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సందీప్, సిబ్బంది స్థానిక నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, ఉల్లెం బాలరాజు సాయి కుమార నవీన్ గౌడ్ కుమార్ పూస రమేష్ శేఖర్ గౌడ్ దండెం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దివాలి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 21

లోకమంతా వెలుగులు నింపే దివ్యమైన దీపావళి పండుగ పర్వదినం సందర్భంగా హనుమకొండ జిల్లా ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలందరికీ నాయిని రాజేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. చీకటిని తరిమికొట్టి, వెలుగును ఆహ్వానించే ఈ పండుగ అందరి జీవితాల్లో కొత్త కాంతులు నింపాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ పండుగ సందర్భంగా లక్ష్మీదేవి ఆశీస్సులు మీ కుటుంబాలపై ఎల్లప్పుడూ ఉండాలని, సిరిసంపదలు, సుఖసంతోషాలు మీ ఇంట నిత్యం వెలగాలని ఆకాంక్షించారు. ఈ దీపాల పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలి.

# నూతన దంపతులను ఆశీర్వదించిన నాయిని కుటుంబ సభ్యులు



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 21

వరంగల్ ఉర్సుగుట్ట సమీపంలో ని నాని గార్డెన్స్ లో జరిగిన మాజీ కార్పొరేటర్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు నసిన్ జహాన్-నసీర్ అహ్మద్ ల కుమార్తె నిషాన్ నస్రీన్ వెడ్స్ మొహమ్మద్ అబ్దుల్ గఫూర్ ల వివాహ వేడుకలో కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నీలిమ రెడ్డి, కుమార్తె, అల్లుడు. ఈ వేడుకలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

# 24న జరిగే మహా ధర్నా విజయవంతం చేయాలి

చిట్యాల, అక్టోబర్ 21( తెలంగాణ పత్రిక):



42 శాతం రిజర్వేషన్ ను 9 వ షెడ్యూల్లో చేర్చాలని, ఈనెల 24న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద తలపెట్టిన మహా ధర్నా ను విజయవంతం చేయాలని బిసి, ఎస్సీ, ఎస్టీ, జేఏసీ కోఆర్డినేటర్ పర్లపల్లి కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్య ఉద్యోగ స్థానిక సంస్థలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ ను తక్షణమే కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్లో చేర్చాలని తెలిపారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వలన బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వెంటనే రద్దుచేసి, బీసీ, ఎస్సీ, ఎస్టీలలో నిరుపేద వర్గాలకు ఇందులో ఆకాశం కల్పించి, రెండు లక్షల ఉద్యోగాల భర్తీని వెంటనే ప్రారంభించాలి. ప్రవేశ పరీక్షలకు సంబంధించిన జీవో 29 ని రద్దు జేసి పాత జీవో 55 ను పునరుద్ధరించాలని అన్నారు. నామినేటెడ్ కార్పొరేషన్ పదవులలో సామాజిక న్యాయం పాటించి బీసీ, ఎస్సీ ,ఎస్టీలకు జనాభా దమాషా ప్రకారం నియమించడానికి ఈనెల 24న జరిగే మహా ధర్నా కార్యక్రమంలో మండలంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ కోఆర్డినేటర్ పుల్లా అశోక్, మట్టేవాడ కుమార్ పాల్గొన్నారు.

# కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు

వనపర్తి జిల్లా పెబ్బేరు అక్టోబర్21 (తెలంగాణ పత్రిక)



జడ్చర్లలో అక్టోబర్ 19న నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో పెబ్బేరుకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ప్రతిభ కనబర్చి మెడల్స్ సాధించినట్టు కరాటే కోచ్ శ్రీనివాసులు విలేకరులకు తెలిపారు. జడ్చర్లలో సెకండ్ నేషనల్ లెవెల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఇందులో పెబ్బేరుకు చెందిన సుమన్ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని గెలుపొందారు. వీరిలో బాలికల కథస్ విభాగంలో మానస, జాహ్నవి, జనని గెలుపొందారు. సీనియర్ బాలికల వెపన్స్ విభాగంలో మేఘన, జోషిక, వేదవతి గెలుపొందారు. బాలుర స్పారింగ్ విభాగంలో ట్వింకిల్ రెడ్డి,ధనుష్ గెలుపొందారని. రన్నర్ కప్పును ధనుష్ కైవసం చేసుకున్నారని కరాటే మాస్టర్ శ్రీనివాసులు తెలిపారు.

# ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌కు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

-హాజరైన పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 21:





బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని, కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాసంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో మాజీ మంత్రులు, ప్రస్తుత ఎమ్మెల్యేలు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్ రావు, శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, హుజూర్ నగర్ ఇంచార్జ్ ఓ.నర్సింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువా కప్పి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఎమ్మెల్యేను అభినందించారు.

# అయ్యప్ప స్వామికి ఘన స్వాగతం పలికిన గ్రామస్థులు

ఇల్లంతకుంట, అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట గ్రామానికి చెందిన అయ్యప్ప భక్తుడు అంతటి రామచంద్రం గౌడ్ చేపట్టిన అయ్యప్ప స్వామి మహా పాదయాత్ర విజయవంతంగా పూర్తయింది. ముస్తాబాద్ గురుస్వామి రాజు వారి ఆధ్వర్యంలో 60 రోజుల క్రితం ప్రారంభమైన ఈ పాదయాత్రలో భాగంగా ఆయన సుమారు 1400 కిలోమీటర్లు నడిచి పవిత్ర శబరిమలలో స్వామివారి దర్శనం పూర్తి చేశారు. సోమవారం స్వగ్రామానికి తిరిగి చేరుకున్న ఆయనకు గ్రామ ప్రవేశద్వారంలో పూలమాలలు, శాలువాలతో గ్రామస్తులు, అయ్యప్ప సేవా సంఘ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ, రామచంద్రం స్వామి చూపిన భక్తి, నిబద్ధత ప్రతి అయ్యప్ప భక్తుడికి ఆదర్శంగా నిలుస్తుంది”అని పేర్కొన్నారు. గ్రామ యువత, పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమం భక్తి పరవశ వాతావరణంలో సాగింది. స్వామి సన్నిధిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. భక్తులు “పవిత్రమైన నిష్ఠతో అయ్యప్ప మాల ధరించి యాత్ర చేస్తే తప్పక అయ్యప్ప ఆశీర్వాదం లభిస్తుంది” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రోజు గోపాల్ చారి, ఈదుల రవీందర్ రెడ్డి, మంద చక్రదర్ రెడ్డి, కట్ట ఎల్లా రెడ్డి, ముంజ భూపతి, ఎర్రోజు సత్యం, కొయ్యడ రాజయ్య, అంతటి రమేష్, అంతటి శ్రీకాంత్, బండారి నర్సయ్య, కోయ్యడ భాస్కర్, సార్ రమేష్ , టెలిఫోన్ వెంకన్న, నాగసముద్రాల కృష్ణ, కర్ణాకర్ రెడ్డి, యాదన్న, జింకే రవి, కొయ్యడ రాజయ్య, గోడుగు హరి, శ్రీనివాస్, , మెట్ట రాములు, రమేష్, బాల గౌడ్, రవి తేజ, భాను, రవి, రాజు, ప్రశాంత్, శేఖర్, అంజి, శ్రీనివాస్, రాకేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దహార్తి తీర్చిన బండి సంజయ్ కి కృతజ్ఞతలు

-బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 21



భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ రాజన్న సిరిసిల్ల జిల్లా రథసారథి రెడ్డబోయిన గోపి కి గంభీరావుపేటలో తాగునీటి సమస్య గురించి తెలుపగా తక్షణమే స్పందించి పట్టణ కేంద్రానికి ఎంపీ నిధుల నుండి రెండు బోర్లతో పాటు మోటార్లను అనుమతిని ఇవ్వగా నేడు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని బీసీ కాలనీ డబుల్ బెడ్ రూమ్ వద్ద ఒక బోరు మోటారు గాంధీ విగ్రహం వద్ద గల జిపి వాటర్ ట్యాంక్ వద్ద బోరు మోటారు బిగించారు అడగగానే ఎంపీ నిధుల నుండి 2 లక్షల రూపాయల బోర్లతో పాటు మోటార్ల సామాగ్రిని సాంక్షన్ చేయడంతో పాటు మండల అభివృద్ధి కి మరిన్ని నిధులు కేటాయిస్తానని బండి సంజయ్ కుమార్ తెలియజేశారని మండల అధ్యక్షులు కోడె రమేష్ తెలిపారు పట్టణ ప్రజల దాహార్తిని తీర్చినందున మండల శాఖ తరపున గ్రామస్తుల తరపున ఎంపీ బండి సంజయ్ కుమార్ కి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ సీనియర్ నాయకులు గంట అశోక్ నాగరాజుగౌడ్ సర్వోత్తమ్ కిషన్ రావు డాక్టర్ సత్యనారాయణ దేవేందర్ యాదవ్ నర్సింలు నరేష్ స్వామి హన్మండ్లు రాజేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ బగాయత్ లో వెలసిన కాలబైరవ స్వామి ఆలయంలో ఘనంగా అమావాస్య పూజలు







మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక

ఉప్పల్ హెచ యం డీ ఏ లేఅవుట్ భగయత్ లో స్వయంభుగా వెలసి భక్తుల కోరికలను నెరవేర్చి ప్రతిరోజు ధూప దీప నైవేద్యాలు అందుకుంటున్న కాలభైరవ స్వామి ఆలయం నందు మంగళవారం అమావాస్య పూజలను ఆలయ కమిటీ ఘనంగా నిర్వహించారు స్వామి వారికి ఉదయం 7.గం పంచామృత అభిషేకం మహా హారతి హోమము అన్నదానం తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు ముఖ్యంగా అమావాస్య హోమాలు సుమారు 30 జంటలు పాల్గొన్నారు అమావాస్య సందర్భంగా భక్తులు కూష్మా0డ దీపారాధన, కాకర,నారీకేల, కంద, దీపారాధన చేసి భైరవ అనుగ్రహం తో పాటు ఆలయ అర్చకులు కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు దీవెనలు తీసుకొని ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు శ్రీ స్వయంబు కాలభైరవ స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఇన్చార్జ్ పూజల ప్రభాకర్ షామీర్పేట రాకేష్ రెడ్డి షామీర్పేట వినోద్ రెడ్డి కంచ మీది శివయ్య కమ్మ లక్ష్మణ్ పొట్లూరి ఉపేందర్ బొమ్మల సుధాకర్ యం రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్ రెడ్డి గారి సంజీవరెడ్డి ఏలూరి నరసింహారెడ్డి స్వామి వారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు హెచ్ఐవి,ఎయిడ్స్ పై అవగాహన సదస్సు

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 21(తెలంగాణ పత్రిక):-





తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా దిశా సపోర్టుతో వైఆర్ జి కేర్ స్వచ్ఛంద సంస్థ లింకు వర్కర్ స్కీం ప్రాజెక్టు ద్వారా మంగళవారం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్ఐవి,ఎయిడ్స్,సుఖ వ్యాధులు క్షయ వ్యాధి పైన జిల్లా కోఆర్డినేటర్ టి.రామిరెడ్డి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరిలో ముఖ్యంగా యువతీ యువకులు హెచ్ఐవి,ఎయిడ్స్ ఎలా వస్తుంది,రాకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి ఖచ్చితంగా తెలుసుకోవాలని చెప్పారు. తెలియని మనుషులతో అలైంగిక సెక్సువల్ సంబంధాలు,సుదక్షితం కానీ నీడిల్స్,సురక్షితం కానీ రక్తము ఎక్కించుకోవడం వల్ల హెచ్ఐవి వచ్చే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ప్రతి ఒక్కరు హెచ్ఐవి ఉన్నదా లేదా తెలుసుకొనే పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేయబడతాయని అందరూ చేయించుకోవాలని చెప్పారు. హెచ్ఐవి వచ్చిన మనిషిని తాకినా,మనిషితో మాట్లాడినా,కలిసి భోజనం చేసినా,బట్టలు మార్చుకున్నా ఎయిడ్స్ రాదని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని చెప్పారు. నేటి యువత రేపటి పౌరులు కాబట్టి ప్రతి ఒక్కరు హెచ్ఐవి మీద సుఖ వ్యాధుల మీద అవగాహన కలిగి స్నేహితులకి పేరెంట్స్ కి కూడా చెప్పాలని చెప్పారు. క్షయ వ్యాధి,టీ.బి క్షయ వ్యాధి అంటువ్యాధిని మనిషిలో ఇమ్యూనిటీ పవర్ బలము తక్కువగా ఉన్న యెడల గాలి ద్వారా ఒకరి నుండి ఇంకొకరికి వచ్చే అవకాశం ఉన్నదని తెలియజేశారు. క్షయ వ్యాధి లక్షణాలు కంటిన్యూగా పది రోజులు కంటే ఎక్కువగా సాయంకాలం పూట దగ్గు రావటము,చలి జ్వరము రావటము,దగ్గినప్పుడు తేమడ రావటము,బరువు తగ్గటం ఇలాంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వాసుపత్రిలో పరీక్షలు చేయించు కోవాలని చెప్పారు. క్షయ వ్యాధికి పూర్తిగా ఉచితంగా మందులు ఉన్నాయని ఆరు నెలలపాటు ప్రభుత్వం ఉచిత మందులు ఇస్తుందని తెలియజేశారు. ఇలాంటి అన్ని రకాల వ్యాధుల పైన యువతి,యువకులు అవగాహన కలిగి మంచి ఆరోగ్యవంతులుగా ఉండాలని జిల్లా కోఆర్డినేటర్ రామిరెడ్డి చెప్పారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటిసి కౌన్సిలర్ అనిల్ కుమార్,కాలేజీ లెక్చరర్స్,ఫీల్డ్ సిబ్బంది రచిత,సులోచన తదితరులు పాల్గొన్నారు.

# అమరుల త్యాగాలు వెల కట్టలేనివి

**-సంస్మరణ దినోత్సవంలో రాచకొండ సిపి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక**

పోలీసు అరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ అంబర్ పేట కార్ హెడ్ క్వార్టర్ లో డీసీపీలతో కలిసి పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్చాలు సమర్పించి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు శాంతి భద్రతల పరిరక్షణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని సమాజం ఎల్లవేళలా వారికి రుణపడి ఉంటుందని అన్నారు విధి నిర్వహణలో భాగంగా సంఘ విద్రోహ శక్తులతో పోరాడుతూ, అమరులైన పోలీసులను స్మరించుకోవడం వారి కుటుంబాల త్యాగాలను గుర్తించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని గుర్తు చేశారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో తీవ్ర వాదుల చేతులలో అమరవీరులైన 16 పోలీస్ అమర వీరుల కుటుంబ సభ్యులను సత్కరించి, వారి యొక్క మంచి, చెడులను



తెలుసుకొని మేము ఉన్నామని బరోసా ఇచ్చినారు.

**రక్తదాన శిబిరం ఏర్పాటు**

అంబర్పేట్ కార్ హెడ్ క్వార్టర్ లో అమరవీరుల జ్ఞాపకార్థం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ నుండి వందలాది పోలీస్ అధికారులు



పాల్గొని రక్తదానం చేశారుఈ సందర్భంగా కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ.. అమరవీరుల త్యాగాలు మరువలేనివని వారి జ్ఞాపకార్థంగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు ఈ క్రమంలో మల్కాజిగిరి డిసిపి పద్మజా ఐపీఎస్ ఎల్బీనగర్ డీసీపీ అనురాధ ఐపిఎస్ డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు డీసీపీ అడ్మిన్ ఇందిరా డీసీపీ విమెన్ సేఫ్టీ ఉషా రాణి డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి డీసీపీ ట్రాఫిక్ -1 శ్రీనివాస్ డీసీపీ ట్రాఫిక్ -2 శ్రీనివాసులు సైబర్ క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి, రోడ్ సేఫ్టీ డీసీపీ మనోహర్ డీసీపీ హెడ్ క్వార్టర్ శ్యామ్ సుందర్ అడిషనల్ డీసీపీలు ఏసిపి లు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్నగర్ జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

**-అనంతగిరి మండల అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి**

**అనంతగిరి : అక్టోబర్ 21 ( తెలంగాణ పత్రిక )**

రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో హుజూర్నగర్ పట్టణం నందు నిర్వహించే మెగా జాబ్ మేళాను మండల నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలిపారు.సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్,తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సహకారంతో హైదరాబాద్ వెళ్లకుండానే హుజూర్నగర్ కోదాడ నియోజకవర్గ యువకులకు 150 ప్రైవేట్ సంస్థల నుండి సుమారు 2 వేల నుండి 5వేల ఉద్యోగ



అవకాశం కల్పించడం సంతోషకరమన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో యువతి,యువకులు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోయారని అన్నారు.ఉత్తమ్ దంపతుల ముందు చూపుతో రెండు నియోజకవర్గాల్లో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాన్ని కల్పించేందుకు జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈనెల 25న నిరుద్యోగులు కావాల్సిన పత్రాలతో హుజూర్నగర్ పట్టణం సకాలంలో చేరుకొని మెగా జాబ్ మేళా లో పాల్గొనాలని కోరారు.

# జాగృతి జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**కరీంనగర్ టౌన్,అక్టోబర్21(తెలంగాణ పత్రిక)**

కరీంనగర్ జిల్లాలో జాగృతి అధ్యక్షురాలు చెపట్టబోయే జాగృతి జనం బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాగృతి జనం బాట కార్యక్రమ ఇంచార్జ్, జాగృతి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఎల్ రూప్ సింగ్ పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా ఉద్యమాలకు ఖిల్లా అని అటువంటి కరీంనగర్ జిల్లాలో కవిత చేపట్టే జాగృతి జనం బాట కార్యక్రమంలో ప్రతి జాగృతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని భవిష్యత్తులో జాగృతి బలోపేతం కోసం కవిత కరీంనగర్ జిల్లాలో రెండు రోజులపాటు కరీంనగర్ జిల్లాలో పర్యటించి ఇక్కడి మేధావులతో, కవులు కళాకారులతో, వ్యాపార వర్గాలతో, కుల సంఘాల నాయకులతో, ఉద్యోగాలు, నిరుద్యోగులతో



సమావేశమై వారి సలహాలు, సూచనల మేరకు తెలంగాణ జాగృతిని ఈ రాష్ట్రంలో తిరుగులేని శక్తిగా మార్చబోతుందని వారు అన్నారు.కవిత కరీంనగర్ జిల్లాకు వచ్చినప్పుడు ఇక్కడి సమస్యలను తెలుసు కోవడంతో పాటు కరీంనగర్ జిల్లాలో ఉన్న పరిస్థితులను కూడ అవగాహన చేసుకుని భవిష్యత్తులో కరీంనగర్ జిల్లా సమగ్ర అభివృద్ధికి వారి పర్యటన దహోదపడుతుందని వారు అన్నారు.రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులై మొదటిసారి కరీంనగర్ జిల్లా విచ్చేసిన రూప్ సింగ్ జిల్లా జాగృతి పక్షాన సన్మానం చేసినారు. సమావేశం లో జిల్లా జాగృతి అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అధ్యక్షత వహించగా మహిళా విభాగం కన్వీనర్ అంకం శివరాణి, ఆరోగ్య విభాగం కన్వీనర్ మేకల తిరుపతి, స్టూడెంట్ వింగ్ కన్వీనర్ ఎంఎ రజీ, జాగృతి జిల్లా నాయకులు శ్రీరాముల రమేష్, రంగరవేణి లక్ష్మణ్, పొద్దిల్ల సదసందం, తోగోటి తిరుపతి, సురేందర్ రెడ్డి, దయ్యాల ఓంప్రసాద్, సంగీతారెడ్డి, అపర్ణ, హుస్సేన్, గాలిపెల్లి రత్నాకర, పూసల పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాలు గ్రామదేవతల పండుగలు ప్రజల ఐక్యతను చాటి చెపుతాయి

**-మత సామరస్యానికి ప్రతీక ఉర్సు ఉత్సవాలు**

**-ఉర్సు ఉత్సవంలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

**వనపర్తి జిల్లా పెబ్బేరు అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)**

ఉర్సు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీక అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.సోమవారం పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో ముస్లిం మైనారిటీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 39వ ఉర్సట షరీఫ్ ఉత్సవం "హజ్రత్ షేఖ్ అలీషా చిస్తీ-అల్-ఖాధ్రె మీర్ జాయి సుల్లనీ అసది హోరుని మదని రెహ్మతుల్లు అల్లట ( షేఖ్ అలీషా తాతయ్య)ఉర్సు ఉత్సవంలో సోమవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చాదర్ తలపై



మోస్తూ వచ్చి దర్గా లోపల సమర్పించారు అనంత ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో నిర్వహించే ఇలాంటి ఉర్సు ఉత్సవాలు గ్రామదేవతల పండుగలు ప్రజల ఐక్యతను చాటి చెబుతాయన్నారు. పల్లెల్లో సర్వమత సమ్మేళనంగా అందరూ అన్ని పండుగలను జరుపుకుంటారని ఈ విధమైన పండగల ద్వారా కొత్త వ్యక్తుల మధ్య సైతం స్నేహబంధం ఏర్పడుతుందన్నారు.అనంతరం భక్తులకు ఆయన అన్న ప్రసాదాన్ని పంచిపెట్టారు. కార్యక్రమంలో పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి,ఉపాధ్యక్షులు విజయ వర్ధన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,రంజిత్ కుమార్,సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, యాపర్ల రాంరెడ్డి, యుగేందర్ రెడ్డి, గుమ్మడం వెంకట్రాంరెడ్డి మైనార్టీ నాయకులు షకీల్, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,మత పెద్దలు,పట్టణ మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దీపావళి పండుగ రోజున లక్ష్మీ పూజను నిర్వహించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

**సదాశివపేట,అక్టోబర్ 21,(తెలంగాణ పత్రిక )**

సదాశివపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన అనుచరులతో కలిసి పురోహితులు జంగం మహేష్ స్వామి ఆధ్వర్యంలో లక్ష్మీ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ ముందుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.మన రాష్ట్ర దీపావళి అనగా చెడుపై మంచిని సాధించినందుకుగాను, శ్రీకృష్ణుడు నరకాసురున్ని వదించి ప్రజలను కష్టాలనుండి ముక్తి కలిగించి ఆనందాన్ని కలిగించిన వేళ ఈ దీపావళి పండుగను జరుపుకుంటామని, మనుషుల స్వభావాలు దీపాలాంటివే అని, కొందరు వెలగని దీపాలు తమో గుణానికి ప్రతీకలు! అంతరంగం నిండా అజ్ఞానమే. కొందరు గుడ్డి దీపాలు, రజోగుణ స్వరూపాలు అని ప్రజలకు తెలియ పరిచారు. ఈ దీపావళి పండుగ ప్రజలకు సుఖసంతోషాలను, అష్టైశ్వర్యాలను, ఆయురారోగ్యాలను కలుగజేయాలని ఆ లక్ష్మీ



దేవతను ప్రార్థించడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో తాలెల్మ రాము, రాగం అనిల్, శ్రీశైలం, బండి రాజు, మనోజ్, పరమేష్, అఖిల్, సోమ శంకర్ మరియు పి. ఎం. ఆర్ యువసేన నాయకులు పాల్గొన్నారు.

## సేవ భారతి ఆధ్వర్యంలో దీపావళి పండుగ సందర్భంగా సంసార జాతుల చిన్నారులకు నూతన వస్త్రాలను అందించిన

**-ఎంబీసీ కుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామ్ జోష్ హనుమంత్**

**సంగారెడ్డి అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..**



సంగారెడ్డి జిల్లా కంది మండలంలో సంచార జాతులకు కుల సంఘాలకు గంగరెద్దుల వారికి అందరికీ అండగా ఉంటానని ఎంబిసి కుల సంఘం జిల్లా అధ్యక్షుడు రామ్ జోషి హనుమంతు. దీపావళి సందర్భంగా మరియు చిన్న పిల్లలందరికీ నూతన వస్త్రాలను అందజేయడం జరిగినది. ఇలాంటి శివ భావంతో సంగారెడ్డి జిల్లాలో ఎక్కడైనా సంచార జాతుల్లో ఎంబీసీ కులాల వారికి అతని యొక్క సహకారం ఉంటుందని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో ఎక్కడ ఉన్నా సంచార జాతుల వారికి మేలు చేసే విధంగా ఉంటారని అలాంటప్పుడు మంచి పేరు తెచ్చుకునే విధంగా ఎంబీసీ కులాల అధ్యక్షుడు రామ్ జోషి హనుమంతును అందరూ అభిమానిస్తున్నారు.

## గంభీరావుపేటలో ఘనంగా దీపావళి పండుగ వేడుకలు

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 21**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో దీపావళి పండుగను ఘనంగా నిర్వహించారు సోమవారం ఉదయం హారతులు అందుకున్నారు వ్యాపారులు సాయంత్రం సమయంలో లక్ష్మీదేవి పూజలు నిర్వహించగా, మంగళవారం కేదారేశ్వర వ్రతం, సత్యనారాయణ స్వామి వ్రతాలు నిష్ఠగా ఆచరించారు ప్రతి ఇంటి ముంగిట దుకాణాల సముదాయాల ముందు యువకులు పెద్ద ఎత్తున బాణసంచాలు పేల్చి పండుగ వాతావరణాన్ని ఉత్సాహభరితంగా జరుపుకున్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేము

**-ఎస్సై వంశీకృష్ణ**



**గంగాధర అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక) :**

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా 2008లో బలిమెల వద్ద నక్సలైట్ల దాడిలో వీరమరణం పొందిన గంగాధర మండలానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ గుజ్జేటి మహేష్ స్మరణ ప్రత్యేక కార్యక్రమం గంగాధర పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై వంశీకృష్ణ, ఎంపీడీఓ, తహసిల్దార్, మహేష్ కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అమరవీరుడైన మహేష్‌కు ఘన నివాళులు అర్పించగా, ఆయన కుటుంబ సభ్యులను అధికారులు సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ మాట్లాడుతూ, "మహేష్ వంటి వీరులు ధైర్యసాహసాలతో ప్రజల రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన ఘనతను ఎప్పటికీ మరవలేం," అని అన్నారు.

## నేడు జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్. క్రికెట్ పోటీలు

**పెద్దపల్లి, జిల్లా ఆర్సి అక్టోబర్ 20 (తెలంగాణ పత్రిక):**

నేటి నుండి పెద్దపల్లి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ తెలిపారు. పెద్దపల్లి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.జి.ఎఫ్.) ఆధ్వర్యంలో జె.ఎన్.టి.యు. కళాశాల క్రీడా మైదానంలో 22 తేదీన 17 సంవత్సరాల బాలబాలికలకు,23 వ తేదీన 14 సంవత్సరాల బాలురకు క్రికెట్ సెలక్షన్స్ నిర్వహించడం జరుగుతుందని,అర్హులైన క్రీడాకారులు ఉదయం 9 గంటలకు ఎంట్రీ ఫారంతో రిపోర్ట్ చేయాలని, ఇతర వివరాల కోసం పిడి కే. శ్రీనివాస్ 9440394743 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

## తెలంగాణ మహిళలకు గుడ్ న్యూస్...



**(తెలంగాణ పత్రిక అక్టోబర్ 21 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**

నవంబర్ 19న చీరల పంపిణీ...! తెలంగాణ మహిళలకు గుడ్ న్యూస్. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా, నవంబర్ 19న 'ఇందిరా మహిళా శక్తి' పేరుతో ఉచిత చీరల పంపిణీ ప్రారంభించనుంది. బతుకమ్మ కానుకగా ఇవ్వాల్సిన చీరలు పండుగ నాటికి సిద్ధం కాకపోవడంతో వాయిదా పడ్డాయి. నవంబర్ 15 నాటికి తయారీ పూర్తిచేసి 19న చీరలను పంపిణీ చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.94 లక్షల మహిళలకు సిరిసిల్ల, వరంగల్, కరీంనగర్‌లో తయారైన రూ.800 విలువ గల నాణ్యమైన చీరలు అందించనున్నారు.

## అట్టహాసంగా ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగ పోటీలు

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 21 ( తెలంగాణ పత్రిక )

కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగ పోటీలు పెద్దపల్లి జిల్లా కేంద్రం రిక్రియేషన్ క్లబ్లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 69వ ఎస్ జి ఎఫ్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి 14,సంవత్సరాల బాలబాలికల చదరంగ పోటీలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రిక్రియేషన్ క్లబ్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను పెద్దపల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ ప్రారంభించారు.ఈ పోటీలకు ఉమ్మడి నాలుగు కరీంనగర్, పెద్దపల్లి,సిరిసిల్ల,జగిత్యాల జిల్లాలోని 40 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ చదరంగం గొప్ప ఆలోచనా శక్తిని ఇస్తుందన్నారు.విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల, జ్ఞాపకశక్తి పెరుగుతుందని చెప్పారు. మేధో సంపత్తికి చెందిన క్రీడ కావడంతో విద్యార్థినీ విద్యార్థులు ఈ క్రీడపై ఎక్కువ దృష్టి సారించాలని, క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, ఓడిపోతే కసి పెంచుకొని మళ్లీ గెలవడానికి ప్రయత్నించాలే గానీ, కుంగిపోవద్దని సూచించారు.ఇందులో గెలుపొందిన క్రీడాకారులు వచ్చేనెల పెద్దపల్లి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గడ్డాలా శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా పేట అధ్యక్షులు వేల్పుల సురేందర్,అర్బీటర్ కర్ణాకర్ రెడ్డి ఓదెల, ఎలిగేడ్ మండలాల చెస్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, సతీష్ బాబు, భరోసా నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ,వెంకటేష్, ఖాజాబీ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా పోలీస్ అమరవీరుల స్మరక దినోత్సవం విజయవంతం చేయండి

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 21 :-



తెలంగాణ పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా కేంద్రం ఆదిలాబాద్ లో ఈ నెల 22వ తేదీన రక్త దాన శిబిరం మరియు 24 వ తేదీన 5కె రన్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కావున మండలం లోని యువజన సంఘాల సభ్యులు,యువకులు రక్త దాతలు ఈ కార్యక్రమం లో పాల్గొనే వాళ్లు మీ మీ పేర్లను స్థానిక పోలీస్ స్టేక్షన్ లో నమోదు చేసుకో గలరు.( నోట్ ) ఆదిలాబాద్ లో నిర్వహించే కార్యక్రమంకు ప్రత్యేక వాహనాల్లో వెళ్లడం జరుగుతుంది.మీ బోథ్ సీఐ, వెంకటేశ్వర రావు,ఎస్ఐ శ్రీ సాయి తెలిపారు.

## కల్పవల్లి గంగమ్మ...!

## “జాతరెల్లిపోదామే జాతరో జాతర..

వనపర్తి జిల్లా వీపనగండ్ల మండలం తెలనగాణ పత్రిక అక్టోబర్ 21:




మూడు రోజుల జాతరంట ముచ్చటైన జాతర.. పాముకాటు జాతర గంగమ్మ జాతర..!దివి నుండి భువికి వెలసిన కల్పవల్లి గంగమ్మ తల్లి..!! వీపనగండ్ల ఇలలో వెలసి, మాలోగిల్లో నడయాడిన యాదవుల ఇలవేల్పు బోడగుండయ్య (వెంకన్న) ముద్దులచెల్లెలు అందాలభరిణా..!! సుక్కల్లో జాబిల్లి సక్కానైన తల్లి. మాగ్రామపాలవెల్లి ఆదిపరాశక్తి గంగమ్మతల్లి..!! జగమంతాసంబరంగా దీపావళి కాంతులతో.. ఆశ్వయుజ బహుళ అమావాస్యవేళ, ఆకాశమంత పందిరిలో మల్లేలహారం హారతిపట్టి.. నిష్ఠగానోమును నోమి, పాలతో పాయసం నైవేద్యమివ్వగా.. అవనికి వెలుగునిచ్చే, బంగారు కొండ అలకనందాదేవి..!!!! పసుపు కుంకుమ తిలకం దిద్ది.. శరణు కోరినభక్తుల కోరికలుతీర్చే, జలదార కరుణామూర్తి గంగమ్మ..!!!!! ఆరాధ్య జగన్మాతకు డప్పుల మోతలు, డిల్లెం బల్లెండోలు చిందులు.. సుద్దులు కథలా లపించగా, శివసత్తులు సిగమెత్తగా.. జలఘటరంగ తరంగానికి.. జననీరాజనం హారతిపలకగా, కోటి కాంతులు ప్రసరించే చల్లని తల్లి అమ్మలగన్న అమ్మ గంగమ్మ . కరువు కాటకాలుతొలగించ. పాడిపంటలు తులతూగా, పసిడి సిరులు నిండుగా కురియగా శాంతి సౌఖ్యాలు బాసిల్లగా, అభయమివ్వుతల్లీ మాతఅన్నపూర్ణదేవి. దీపావళి పాముకాటు జాతర శుభాకాంక్షలతో హిమబిందు (డికె) వీపనగండ్ల

## తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

-జిల్లా కలెక్టర్.కోయ శ్రీ హర్ష

-ఈనెల 25 తో ముగియనున్న సర్వే

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 21 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం “తెలంగాణ రైజింగ్ - 2047 “ సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం

-మహాసభలకు సహకరించిన వారికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు...

సదాశివపేట, అక్టోబర్ 21,(తెలంగాణ పత్రిక )







సదాశివపేట ప్రాంతం నుండి జిల్లా ఉపాధ్యక్షులుగా వి. ప్రవీణ్ కుమార్ ఎన్నిక.. జిల్లా కమిటీ సభ్యులుగా ఏ. నర్సింలు నీలం మల్లేశం ఎన్నిక. మహాసభల స్ఫూర్తితో రాబోయే కాలంలో కార్మిక వర్గ సమస్యలపై ఉద్యమిస్తాం... సదాశివపేట ప్రాంతంలో ఆదివారం రోజు నిర్వహించిన సిఐటియు సంగారెడ్డి జిల్లా నాలుగో మహాసభలు జయప్రదంగా జరిగాయని. ఈ మహాసభల్లో కార్మిక వర్గ సమస్యలపై అనేక తీర్మానాలు చేయడం జరిగిందని. ఈ మహాసభలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేయడం జరుగుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ అన్నారు.. ఈ సందర్భంగా వి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సదాశివపేట పట్టణంలో అత్యంత విజయవంతంగా సిఐటియు జిల్లా మహాసభలు జయప్రదం అయ్యాయని అన్నారు ఈ మహాసభల్లో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై తీర్మానాలు చేయడం జరిగింది అన్నారు పాలకవర్గాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ పెట్టుబడుదాలకు అనుకూలంగా చట్టాలు తయారు చేస్తున్నారు అన్నారు.. ఈ మాసవల్లో మహాసభల్లో జిల్లా నలుమూలల నుండి కార్మిక వర్గ ప్రతినిధులు అత్యంత ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది అన్నారు. భవిష్యత్తులో ఈ మహాసభల స్ఫూర్తితో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు... ఈ మహాసభల్లో సదాశివపేట ప్రాంతం నుండి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుగా వి ప్రవీణ్ కుమార్ ను ఎన్నుకోవడం జరిగింది .. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులుగా ఏ నర్సింలు . నీలం మల్లేశం ను ఎన్నుకోవడం జరిగింది..జిల్లా కమిటీ లోకి అవకాశం కల్పించిన వారికి ప్రతి ఒక్కరికి ధన్యవాదములు వారు తెలియజేశారు.

## అఖిలభారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడిగా కృష్ణ కాంత్ యాదవ్

-జిల్లా అధ్యక్షుడు ఏటి యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేత

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 21



అఖిలభారత యాదవ మహాసభ మండల అధ్యక్షుడిగా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామానికి చెందిన దోమకొండ కృష్ణకాంత్ యాదవ్ ను నియమించారు. ఇటీవలే మండలంలోని అన్ని గ్రామాల యాదవ సంఘం సభ్యులచే మండల యాదవ సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బోయిన తిరుపతి యాదవ్ (ఏటి యాదవ్ ) సిరిసిల్ల లో మండల అధ్యక్షుడిగా దోమకొండ కృష్ణకాంత్ యాదవ్ ను ఏకగ్రీవం చేస్తూ నియామక పత్రం అందించారు. దోమకొండ కృష్ణకాంత్ యాదవ్ నియామకానికి సహకరించిన జిల్లా మండల నాయకత్వానికి యాదవ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా యాదవ సంఘాల కన్వీనర్ సౌగాని కొమురయ్య యాదవ్ రాష్ట్ర నాయకులు వాసం మల్లేశం యాదవ్ వీరవేణి మల్లేష్ యాదవ్ పెద్ద వేణి వెంకట్ యాదవ్ మాజీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చెవుల మల్లేశం యాదవ్ మండల కోశాధికారి గొడుగు దేవయ్య యాదవ్ మండల ఉపాధ్యక్షులు చేకూటి మహేష్ యాదవ్ ఎలుక మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాదు నివాసి మేర్గు సుగుణమ్మ గుండెపోటుతో మృతి

-నేత్రదానంకు అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులు

-అభినందనలు తెలిపిన పట్టణ ప్రముఖులు, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు

పెద్దపల్లి,జిల్లా ఆర్సి అక్టోబర్ 20 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని గాంధీనగర్ నివాసి మేర్గు.సుగుణమ్మ గుండెపోటుతో సోమవారం రాత్రి మృతి చెందగా బాధలో ఉండి కూడా,నేత్రాలను దానం చేస్తే,ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని కుమారుడు మెరుగు శ్రీనివాస్, మెరుగు యాదగిరి కుటుంబ సభ్యులకు,అవగాహన కల్పించారు.పుట్టెడు దుఃఖంలో కూడా స్పందించి నేత్రాలను దానం చేయడానికి అంగీకరించగా,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డా. మేరుగు భీష్మాచారి ఆధ్వర్యంలో మృతురాలి నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ఐ.బ్యాంక్ టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో సేకరించి హైదరాబాదుకు తరలించడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారుడు కోడలు మేర్గు మాధవి శ్రీనివాస్,జ్యోతి-యాదగిరి,కూతుర్లు అల్లుండ్లకు,జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మహేందర్, గాంధీనగర్ మాజీ కౌన్సిలర్ అనుమాల అరుణ- బాబూరావు, బిజెపి జిల్లా నాయకులు సామాజిక వేత్త మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, మాజీ వార్డు సభ్యులు ఆమీర్ శెట్టి తిరుపతి,గాంధీనగర్ యువత పాల్గొని నేత్ర దాతకు నివాళులు అర్పించి కుటుంబానికి అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.విషాదంలో కూడా ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి నేత్రాలను దానం చేయడానికి అంగీకారం తెలిపిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్,అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి అభినందనలు తెలిపారు.

## పేలుతున్న ధరలు మూడు రోజులుగా జోరుగా వ్యాపారం ఏది కొందామన్నా రూ.100 పైనే

-టపాసులు కొనేందుకు బెంబేలెత్తుతున్న ప్రజలు

వనపర్తి జిల్లా పెబ్బేరు అక్టోబర్21 (తెలంగాణ పత్రిక):



ఈ ఏడాది టపాసుల ధరలు పెరిగిపోవడంతో పెబ్బేరు మండల పట్టణ ప్రజలు కొనేందుకు బెంబేలెత్తుతున్నారు. కనీసం 30శాతానికి పైనే ధరలు పెరిగినట్లు వాపోతున్నారు. ఏ టపాసు కొందామన్న రూ.వంద పైనే ఉందని, రూ.వెయ్యి తీసుకెళ్లినా చిన్న బ్యాగ్ కూడా నిండడం లేదంటున్నారు. దుకాణాలకు వెళ్లితే ధరలు చూసి చెమటలు పడుతున్నాయి. అగ్గిపెట్టె నుంచి థౌజండ్ వాలా వరకు అన్ని ధరలు పేలుతున్నాయి. ల్యాబర్, ట్రాన్స్పోర్టు, పన్నులు, దుకాణ అద్దెలు, కెమికల్స్ ధరల పెరుగుదల టపాసులపై పడిందని, ఆందుకే ధరలు పెరిగాయని వ్యాపారులు చెప్పుతున్నారు. అయితే ప్రస్తుతం లెసెన్స్ దుకాణాల్లోనే విక్రయాలు సాగుతున్నాయి. తాత్కాలిక లెసెన్స్తో గ్రామాలు, పట్టణాల్లో అమ్మే దుకాణాలు ఒక్కోక్కటిగా పెడుతున్నారు. ఈ వ్యాపారులంతా హొల్సేల్ దుకాణదారుల నుంచి కొనుగోలు చేసి దుకాణాలు వేసి అమ్ముతున్నారు.

**గతేడాది, ఈ ఏడాది ధరలు ఇలా..,**

కాకర పువ్వొత్తుల ధర గతేడాది రూ.60 ఉండగా, ఈ ఏడాది రూ.90నుంచి రూ.110ల వరకు చిచ్చుబుడ్లు చిన్నవి పది ఉండే బాక్స్ రూ.60ల నుంచి రూ.80లు ఉండగా, గతేడాది రూ.40 నుంచి 60 మధ్య ఉండేది. పెద్ద బాక్స్ రూ.300వరకు పలుకుతోంది. తాళ్లు చిన్న పెట్టె రూ.40, పెద్దవి రూ.80, సీమటపాసులు చిన్నది బాక్స్ రూ.50లు పలుకుతోంది. భూ చక్రాలు గతేడాది రూ.70నుంచి రూ.80 ఉండగా, ఇప్పుడు రూ.100 నుంచి 120 దాకా పెరిగింది. 5000వాలా బాంబు దండ గతంలో రూ.1,200లు నుంచి రూ.1300లు ఉండేది, ఇప్పుడది ఏకంగా రూ.1,800 ల వరకు పలుకుతోంది 10 వాలా మంచి రకం గతంలో రూ.2వేలు ఉండేది ఇప్పుడు రూ.2500 ఉంది.

## ఆలయ చైర్మన్ పద్ధతి మార్చుకోకపోతే ఊరుకునే ప్రసక్తే లేదు రాగి శ్రీనివాస్ రెడ్డి

ఓదెల అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక



ఓదెల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకుడి పై. ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య అనుచిత వ్యాఖ్యలు చేసి అవమానించడం తీవ్రమైన చర్యని దీనికి నిరసనగా బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్ర సంజీవరెడ్డి ఆదేశాలతో ఆలయ అర్చకుడు వీరభద్రయ్య కు సాంఘిక భావం తెలిపిన బిజెపి నాయకులు ఈ సందర్భంగా బిజెపి నాయకులు రాగిణి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చైర్మన్ కేవలం ఆలయ అభివృద్ధి అదేవిధంగా స్వామివారికి పూజలు చేసే విషయాల్లో తల దూర్చి మేము చెప్పిన విధంగానే మేము చెప్పిన సమయానికి పూజలు చేయాలని లేకపోతే వేరే అర్చకుడు తీసుకొచ్చి పూజ చేయిస్తామని నువ్వేం చేయలేవని ఏం చేసుకుంటావో చేసుకో అని ఇష్టం వచ్చినట్టు అసభ్య పదజాలం నీ ఉపయోగించి మాట్లాడడం సరైనటువంటి పద్ధతి కాదని ఇలాంటి పద్ధతిని ఆలయ చెర్మన్ మార్చుకోవాలని చైర్మన్ బాధ్యత ఏందో అది తెలుసుకొని అది సక్రమంగా నిర్వహించాలని కానీ దేవుడికి చేసే పూజల విషయంలో తలదూర్చితే ఊరుకునే సమస్య లేదని హెచ్చరించారు . ఆలయ చైర్మన్ కి చిత్తశుద్ధి ఉంటే గుడికి వివిధ రకాల రూపంలో నిధులు తెప్పించి ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని పూజల విషయంలో పెత్తనాలు చేయకూడదని చైర్మన్ గ్రహించాలని అన్నారు అదేవిధంగా ఈ విషయం లో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు. చొరువాతీసుకొని గుడి చైర్మన్ ని హద్దుల్లో పెట్టాలని అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు రాగిడి శ్రీనివాస్ రెడ్డి రాంనేని రాజేంద్రప్రసాద్ దాత రాకేష్ పటేల్ ఆది సతీష్ అనిల్ రావు చర్లపల్లి రాజు సత్యనారాయణ తోట్ల సతీష్ కరెంగుల నవీన్ లింగాల గోపాల్ రెడ్డి బిక్షపతి సాయి వర్షిత్ రాపర్తి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం

**-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 21 ( తెలంగాణ పత్రిక )

శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు త్యాగం, సేవకు నిజమైన ప్రతీకలు పోలీసులు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కుంటూ ముందుకు వెళ్లే యోధులు. విధినిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని రామగుండం పోలీస్ కమిషనర్ తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191 మంది పోలీస్ అమరవీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్ చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న రామగుండం పోలీస్ కమిషనర్ తో పాటు మంచిర్యాల జిల్లాల కలెక్టర్ కుమార్ దీపక్ పెద్దపల్లి డిసిపి కరుణాకర్, ఆర్ జి వన్ జి ఎం లలిత్ కుమార్, ఏన్టీపీసీ , ఆర్.ఎఫ్ సి.ఎల్ అధికారులు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు ఎస్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు పోలీస్ అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ మల్లేశం





సారధ్యంలో సాయుధ పోలీసులు శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహానుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కొరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నితీ, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుం బాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయం లో అమరవీరుల కుటుంబ సభ్యులకు అందించారు. అమరవీరుల కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ పోలీస్ అండగా ఉంటుందని ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చినట్లైతే సంబంధించిన ప్రభుత్వ శాఖ అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, పెద్దపల్లి డీసీపీ కరుణాకర్, గోదావరిఖని ఏ సీపీ ఎం రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఎవో శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇన్స్పెక్టర్లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్లు ఎస్సైలు ఆర్ఐలు ఆర్ఎస్ఐలు సిపిఓ సిబ్బంది స్పెషల్ పార్టీ ఏఆర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని దాబాలపై అధికారుల నిర్లక్ష్యం ఎందుకు?







**- దాబాల్లో జోరుగా మద్యం సెట్టింగులు**

**- దాబాలపై కానరాని సంబంధిత శాఖ అధికారుల దాడులు**

మంగపేట,అక్టోబర్ 21( తెలంగాణ పత్రిక):

మండల పరిధిలోని కమలాపురం హైవే పక్కన రాము, రుచి ధాబా పూర్తి అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారు ప్రజలు ఆరోపిస్తున్నారు. దాబా నడపాలంటే గ్రామపంచాయతి లైసెన్సు అలాగే ఫుడ్ లైసెన్సు తప్పని సరిగా తీసుకోవాలి. ఇవన్నీ ఏమి లేకుండా నే ఇష్టం వచ్చినట్లు వ్యవహారిస్తున్నారు అని ప్రజలు అనుకుంటున్నారు. పంచాయతీ అధికారులకు తెలిసినా తెలవనట్టు వ్యవహరించడం వెనుక అంతర్యమేమిటో వారికే తెలియాలి అని ప్రజలు అనుకుంటున్నారు.సామాన్య ప్రజలనుండి పన్నులు ముక్కుపిండి వసూలు చేసే అధికారులు ఈ దాబాల పై అంత ప్రేమ ఎందుకు చూపిస్తున్నారు అని చర్చించుకొంటున్నారు. ధాబా ఏర్పాటు కోసం గతంలో షెడ్డు ఏర్పాటు చేశారు. దీనికి ఎలాంటి పంచాయతీ అనుమతులు తీసుకోకుండానే కొన్ని నెలల నుండి దాబా నిర్వహిస్తున్నారు. నేషనల్ హైవే పక్కన పూర్తి అనుమతులు లేకుండా యదేచ్ఛగా దాబా నిర్వహిస్తుంటే నిత్యం మండలానికి వెళ్లే అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం వెనుక అక్రమ నిర్మాణాలకు అధికారులు సహకరిస్తున్నారని ఆరోపణలు కూడా వస్తున్నాయి.

**- దాబాల్లో జోరుగా మద్యం సిట్టింగ్‌లు**

పగలూ రాత్రి అనే తేడా లేకుండా ధాబాల్లో మద్యం సిట్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. దీనివలన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదాలకు దాబాల్లో మద్యం సిట్టింగ్ లే కారణమని ఆరోపణలు ఉన్నాయి. దాబాల్లో మద్యం తాగడానికి ఎలాంటి అనుమతులు లేవు. గత కొన్ని సంవత్సరాలుగా దాబాల్లో మద్యాన్ని పూర్తిగా నిషేధించారు. కానీ, ఈ మధ్య కాలంలో దాబాల్లో జోరుగా మద్యం సిట్టింగ్‌లు కొనసాగుతున్నాయి. దాబాల నిర్వాహకులు స్థానిక గ్రామాల్లో ఉన్న మద్యం దుకాణాల నుంచి మద్యాన్ని తీసుకొస్తున్నట్లు సమాచారం. అంతే కాకుండా కొంత మంది వాహనదారులు మద్యం బాటిళ్లను బయట నుంచి తెచ్చుకొని తాగుతున్నారు. ఆ తర్వాత వారు మద్యం మత్తులో వాహనాలను అతివేగంతో జాతీయ రహదారిపై నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఈ ప్రమాదాలలో ప్రాణనష్టం జరగడమే కాకుండా అనేక మంది క్షతగ్రాతులు అవుతున్నారు.

**- అంతంతమాత్రంగానే సంబంధిత అధికారుల తనిఖీలు**

దాబాల్లో మద్యం సిట్టింగ్‌లు గానీ, మద్యం అమ్మకాలు గానీ లేకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే. కానీ రాష్ట్ర రహదారికి పక్కన ఉన్న దాబాల్లో సంబంధిత అధికారులు అడపాదడపా తనిఖీలు చేసి చేతులు దులుపుకొంటున్నారు. దాబాలోకి సంబంధిత అధికారులు గానీ తనిఖీలకు వేళ్తే ముందుగానే సమాచారం చేరవేస్తున్నారు. దీంతో దాబాల నిర్వాహకులు అప్రమత్తం అవుతున్నారు. రాత్రి సమయాల్లో దాబాల నిర్వాహకులు మద్యం సిట్టింగ్‌లను జోరుగా కొనసాగిస్తున్నట్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ వారు పట్టించుకోవడం లేదని, చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. దాబాల నిర్వాహకులు ఇచ్చే మామూళ్లకు ఆయా శాఖల అధికారులు తలొగ్గుతూ సక్రమంగా తనిఖీలు నిర్వహించడం లేదని విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ దాబాల్లో మద్యంలో తాగిన వాహనదారులు అతివేగంగా వాహనాలను నడుపుతూ ప్రమాదాలకు కారకులవుతున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు.

# కమిషనర్ సార్ ఒకసారి 1వ వార్డు లోని గల్లీలు చూడండి

**-రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు.**

**- దంపింగ్ యాడ్ ను తలపిస్తున్న చెత్త చెదారం.**

**-దుర్వాసనతో డ్రైనేజీలు.**

**-పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు.**

**-మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం.**

నర్సంపేట అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక

గత కొంతకాలంగా ఎక్కడి చెత్త అక్కడే...రోడ్డు కు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి.. చెత్త పేరుకుపోయి ఆడవిల తలపిస్తున్న 1వ వార్డు గల్లీలు..డ్రైనేజీ కాలువలు తీయక.. మురికితో నిండిపోయి..ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోయి.దుర్వాసన వెదజల్లుతున్న డ్రైనేజ్ కాలువలు.. కనీసం పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది..అపరిశుభ్రతతో దోమలు తయారయ్యి అనారోగ్య పాలవుతున్న వార్డు ప్రజలు..వర్షానికి మట్టి రోడ్లన్నీ బురుదమయం మయి కనీసం నడవడానికి కూడా వీలు లేకుండా..కాలు వేస్తే కాలు తీయలేని పరిస్థితి నెలకొంది.. గత 2 సంవత్సరల నుండి కనీసం మొరమైన పోయండి %ఆ% నడవటానికి తగిన మరమతులైనా చేయండి అని మొరపెట్టుకున్న ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదు..మున్సిపల్ సిబ్బంది లోపమా..లేక అధికారుల లోపమా ఇప్పటివరకు అర్థం కాని



పరిస్థితి... ఒకరోజు తప్పి ఒక రోజు రావాల్సిన చెత్త బండి.. వారానికి ఒకసారి వస్తే .. చెత్త ఎక్కడ పోయాలో చెప్పగలరు..డ్రైనేజ్ కాలువ పక్కనే వేసిన మిషన్ భగీరథ పైపులైన్లు లీకేజై.. మిషన్ భగీరథ వాటర్ వదిలినప్పుడల్లా డ్రైనేజీ నీటిలో కలిసి కలుషితం అవడం జరుగుతుంది.. తమరీ దృష్టికి తీసుకువచ్చిన కానీ ఇప్పటివరకు మరమ్మతులు మాత్రం జరగలేదు..వార్డులో పలుచోట్ల వీధి దీపాలు కాలిపోయి గత కొన్ని నెలలు అవుతుంది.. ఇప్పటివరకు కొత్త దీపాలు అమరచలేదు.. రాత్రి సమయంలో ఈ చెత్తాచెదారానికి.. పిచ్చి మొక్కలు పెరిగి.. ప్రజలు బయటికి రావడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారు...ఇప్పటికైనా తమరు వార్డులో పెరిగిన పిచ్చి మొక్కలను మున్సిపల్ సిబ్బంది చేత తొలగించి.. డ్రైనేజ్ కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పూర్తిగా శుభ్రం



చేయించి..డ్రైనేజ్ కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి..వార్డులో ప్రతి గల్లీకి ఫాగింగ్ కొట్టించగలరని తెలియజేస్తున్నాను..

## అట్టహాసంగా ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగ పోటీలు

పెద్దపల్లి,ప్రతినిధి అక్టోబర్ 21 ( తెలంగాణ పత్రిక ) :

కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి చదరంగ పోటీలు పెద్దపల్లి జిల్లా కేంద్రం రిక్రియేషన్ క్లబ్లో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. 69వ ఎస్ జి ఎఫ్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి 14,సంవత్సరాల బాలబాలికల చదరంగ పోటీలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రిక్రియేషన్ క్లబ్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను పెద్దపల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ పోటీలకు ఉమ్మడి నాలుగు కరీంనగర్, పెద్దపల్లి,సిరిసిల్ల,జగిత్యాల జిల్లాలోని 40 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ జి ఎఫ్ కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ చదరంగం గొప్ప ఆలోచనా శక్తిని ఇస్తుందన్నారు. విద్యార్థుల్లో ఏకాగ్రత, పట్టుదల, జ్ఞాపకశక్తి పెరుగుతుందని చెప్పారు. మేధో సంపత్తికి చెందిన క్రీడ కావడంతో విద్యార్థినీ విద్యార్థులు ఈ క్రీడపై ఎక్కువ దృష్టి సారించాలని, క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, ఓడిపోతే కసి పెంచుకొని మళ్లీ గెలవడానికి ప్రయత్నించాలే గానీ, కుంగిపోవద్దని సూచించారు.ఇందులో గెలుపొందిన క్రీడాకారులు వచ్చేనెల పెద్దపల్లి జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గడ్డాలా శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా పేట అధ్యక్షులు వేల్పుల సురేందర్,అర్బీటర్ కర్ణాకర్ రెడ్డి ఓదెల, ఎలిగేడ్ మండలాల చెస్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, సతీష్ బాబు, భరోసా నాగరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ,వెంకటేష్, ఖాజాబీ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఇచ్చోడ పోలీస్ స్టేషన్ నందు మెగా రక్తదాన శిబిరం ...

**-సీఐ బండారి రాజు..-ఎస్సై పురుషోత్తం**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 21 :-



, ఆదిలాబాద్ ఏ.ఆర్. హెడ్ క్వార్టర్స్ నందు... అమరవీరుల స్మారక దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 22.. బుధవారం రోజున ఉదయం 10 గంటల నుండి రక్తదాన శిబిరం నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా ఇచ్చోడ మండలంలోని వివిధ స్వచ్ఛంద సంస్థల అధ్యక్ష, ఉపాధ్యక్ష, సభ్యులు....గ్రామ ప్రజలు మరియు గ్రామ యువత అందరూ చురుకుగా పాల్గొని రక్తదానం చేయవలసిందిగా కోరడమైనది. ఉదయం 9 గంటల నుండి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుంది... మనం చేసే రక్త దానం అత్యవసర సమయంలో మరొకరి ప్రాణాన్ని రక్షించగలదు అందువలన ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేసి మన అమరవీరుల త్యాగాలకు నిజమైన నివాళి అర్పించవలసిందిగా కోరడమైనది. రక్తదానం చేయడం వల్ల వ్యక్తిగత ఆరోగ్యానికి మేలు చేస్తుందిజై హింద్ రక్తదానం చేయాలనుకున్న ఇచ్చోడ మండల ప్రజలు,యువకులు... ఈ క్రింది సంబర్ల లో సంప్రదించి తమ తమ పేర్లను నమోదు చేసుకోగలరు.

## ఘనంగా దీపావళి పండుగ వేడుకలు



ఇల్లంతకుంట, అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలో గ్రామస్తులు దీపావళి పండుగను ఘనంగా నిర్వహించారు. సోమవారం వ్యాపారులు లక్ష్మీదేవి పూజలు నిర్వహించగా, మంగళవారం కేదారేశ్వర వ్రతం, సత్యనారాయణ స్వామి వ్రతాలు నిష్ఠగా ఆచరించారు. సాయంత్రం యువకులు బాణసంచాలు పేల్చి పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు.

## శ్రీ భగలాముఖి అమ్మవారిని దర్శించుకున్న గంగుల రజిని రామ్ రెడ్డి.

శివంపేట/తెలంగాణ పత్రిక 21



శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గంగుల రజిని రామ్ రెడ్డి దంపతులు కుటుంబ సమేతంగా శివంపేట మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా అనతి కాలంలోనే వెలుగొందుతున్న శ్రీ బగలాముఖి శక్తిపీఠం అమ్మవారి దర్శనానికై రావడం జరిగింది. ఆలయ స్థల దాత జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్తా, ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారి ఉపాసకులు శ్రీ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి గంగుల రజిని రామ్మోహన్ రెడ్డి దంపతులకు తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిలుట్ల గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బుర్ర ఆంజనేయులు గౌడ్, సంద్ర సుదర్శన్, పెద్దపులి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బాలికల వసతి గృహంలో పోలీసుల ఆధ్వర్యంలో దీపావళి సంబరాలు



యాచారం అక్టోబర్ 21(తెలంగాణ పత్రిక):-

దీపావళి పండుగ పురస్కరించుకొని యాచారం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నందీశ్వర్ రెడ్డి,సిబ్బందితో కలిసి బీసీ బాలికల వసతి గృహంలో ఘనంగా దీపావళి వేడుకలు జరుపుకున్నారు.అనంతరం విద్యార్థులకు సీట్లు పంచి క్రాకర్స్ కాల్చి అందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.దీపావళి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సై మధు,సత్య నారాయణ,ప్రియాంక, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి లకు

-దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మందముల పరమేశ్వర్ రెడ్డి





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు "మహేష్ కుమార్ గౌడ్" కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు" వేం నరేందర్ రెడ్డి " కి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి దీపావళి పండుగ సందర్భంగా మహేశ్ గౌడ్ ను వారి స్వగృహం లో కలిసి శుభాకాంక్షలు తెలిపిన పరమేశ్వర్ రెడ్డి వజ్రేష్ యాదవ్ నర్స రెడ్డి బూపతి రెడ్డి.

## గ్రీన్ స్టార్ హాస్పిటల్ లో ఆప్తమాలజీ యూనిట్ ప్రారంభం



నర్సంపేట అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక

గ్రీన్ స్టార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆప్తమాలజీ కంటి వైద్య యూనిట్ ను ప్రారంభించినట్లు గ్రీన్ స్టార్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. మంగళవారం రోజు నుండి స్టార్ హాస్పిటల్ లో కంటి వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని కంటి ఆపరేషన్లు కంటిలో పోరా, లెన్స్ లాంటి ఆపరేషన్లు కూడా చేయబడును అని డయాబెటిక్ పేషెంట్లకు కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించబడును అని తెలిపారు ఈ కార్యక్రమంలో కాకతీయ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డెర్మటాలజిస్ట్ డాక్టర్ విద్య కంటి వైద్య నిపుణులు నామాల అనిల్, గ్రీన్ స్టార్ హాస్పిటల్ డైరెక్టర్లు బీరం నాగిరెడ్డి, నాయుడు శ్రీనివాస్, అనంతగిరి రవి ,గోనె యువరాజు, పిఆర్ఓ రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో లక్ష్మీమాత పూజ



ముధోల్:21అక్టోబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ తోపాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం దీపావళి పండుగను పురస్కరించుకొని లక్ష్మి దేవికి భక్తులు ప్రత్యేక పూజలను చేపట్టారు. వివిధ దుకాణాల్లో, వ్యాపార సముదాయాల్లో, ఇండ్లల్లో లక్ష్మీదేవి చిత్రపటానికి ప్రత్యేకంగా అలంకరించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూజలను జరిపించి హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం టపాసులను కాల్చి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అష్టైశ్వర్యాలు, పిల్లాపాపలతో, ఆయురారోగ్యాలు, పాడి పంటలు సమృద్ధిగా పండాలని లక్ష్మీదేవికి మొక్కులను చెల్లించుకున్నారు. చిన్న, పెద్ద తేడా లేకుండా బాణాసంచను కాల్చి పండుగను ఘనంగా జరుపుకున్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం







- జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఏఎస్.

-విధి నిర్వహణలో అసువులు బాసిన ప్రతి ఒక్క పోలీసు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

-ప్రస్తుత జిల్లా ప్రశాంత వాతావరణానికి కారణం ఒకప్పటి అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితమే

-విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు.

-ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్.

-ఘనంగా పుష్పగుచ్చాలతో నివాళులర్పించిన అమరవీరుల కుటుంబ సభ్యులు,పోలీసు అధికారులు.

-ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ నందు నిర్వహించిన స్మృతి పరేడ్.

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 21 :-

శాంతి భద్రతల పరిరక్షణ మరియు దేశ సరిహద్దు రక్షణ కోసం విది నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం మంగళవారం జిల్లాలోని ఏఆర్ హెడ్ క్వార్టర్స్ లో గల అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ అమరవీరుల స్తూపం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అమరులైన పోలీసుల ముఖ చిత్రాలతో ఏర్పాటు చేయడం తెలంగాణలోనే ప్రథమంగా ఉండటం విశేషం. స్తూపం వద్ద జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు, కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే అనిల్ జాదవ్, ఇతర శాఖల ఉన్నతాధికారులు పోలీసు ఉన్నతాధికారులు ముఖ్యంగా అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి పుష్పగుచ్చాలతో స్తూపం వద్ద నివాళులర్పించడం జరిగింది. జిల్లా పోలీసు యంత్రాంగం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఫ్లాగ్ డే సందర్భంగా భారీ ఏర్పాట్ల మధ్య అమరవీరులను మనస్ఫూర్తిగా స్మరించుకోవడం జరిగింది. దేశవ్యాప్తంగా ఈ సంవత్సరం, దేశ రక్షణలో విధి నిర్వహణమే ముఖ్యంగా అసువులు బాసిన 191 మంది పోలీసు సిబ్బంది, అధికారుల పేర్లను అదనపు ఎస్పీ ఆపరేషన్ బి సురేంద్రరావు చదువుతూ స్మరించుకోవడం జరిగింది. మొదటగా ఉన్నతాధికారులు అందరూ కలిసి స్తూపం వద్ద జ్యోతి వెలిగించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం సాయుధ పోలీసులు అమరవీరులకు సలామి శస్త్ర ద్వారా గౌరవ వందనాన్ని సమర్పించి, ఆయుధాలను తలకిందులుగా చేసి శోక్ శస్త్ర శ్రద్ధాంజలి ఘటించి, ద్వారా రెండు నిమిషాలు మౌనం పాటించి అమరవీరులను స్మరించుకున్నారు. తదుపరి అమరవీరుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించే దిశగా జిల్లా పరిపాలన మరియు పోలీసు యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తాందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఐఏఎస్ మాట్లాడుతూ తమ కుటుంబ సభ్యులను సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణలో ఒక పోలీసు వ్యవస్థనే ఇతరుల కోసం ప్రాణాలను సైతం అర్పిస్తుందని తెలియజేశారు. పోలీసులు నిస్వార్థమైన సేవలను అందిస్తారని వారికి ప్రతి ఒక్కరూ సహకరిస్తూ నేర నియంత్రణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. ప్రతి సంవత్సరం అమరవీరులను స్మరించుకుంటూ వారికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేయాలని వారి కుటుంబ సభ్యులను సమాజంలో ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేయాలని తెలియజేశారు. జిల్లా అడ్మినిస్ట్రేషన్ తరఫున ఎలాంటి సహాయ సహకారాలైన అందిస్తామని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో పోలీసులు చేసిన త్యాగాలను నిరంతరం స్మరించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ మాట్లాడుతూ అక్టోబర్ 21న ప్రతి సంవత్సరం జరుపుకునే అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) 65 సంవత్సరాల క్రితం లడక్ సమీపంలో భారత సరిహద్దుల్లో పహారకాస్తున్న మన పోలీసు సిబ్బందిపై చైనీయులు దాడి చేశారని, ఈ ప్రదేశాన్ని హాట్ స్ప్రింగ్ గా పేర్కొంటారని,1959 అక్టోబర్ 21న ఆ సమయంలో విది నిర్వహణలో వీరోచితంగా పోరాడి చేయనీయుల చేతులు అసువులు బాసిన పదిమంది సిఆర్పిఎఫ్ జవాన్ల వీరమరణం సందర్భంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా ఫ్లాగ్ డే దినోత్సవాన్ని అమరవీరుల ను స్మరించుకుంటూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వారి సంస్మరణ ఆదిలాబాద్ జిల్లా నందు పది రోజులపాటు, ప్రజా హిత కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా నార్త్ తెలంగాణ లోని ఆదిలాబాద్ జిల్లాలో పోలీసులు సంఘవిద్రోహశక్తులతో పోరాడి చిరస్మరణీయులైన విషయం గుర్తు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నందు 50 మంది పోలీసు అధికారులు సిబ్బంది సంఘవిద్రోహశక్తులతో ప్రాణాలను కోల్పోయారని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది యొక్క కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తూ ఎలాంటి అవసరాలైన జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలని సూచించారు. అసువులు బాసిన పోలీసు ప్రతి ఒక్కరి స్ఫూర్తి బాటలో జిల్లా పోలీసు యంత్రాంగం కొనసాగుతుందని తెలియజేశారు. జిల్లాలోని అమరవీరులను, వారి త్యాగాలను స్మరించడానికి రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జిల్లా హెడ్ క్వార్టర్స్ నందు వారి ముఖ చిత్రాలతో అమరవీరుల స్థూపాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు అదనపు ఎస్పి ఆపరేషన్ బి సురేందర్ రావు,డీఎస్పీలు ఎల్ జీవన్ రెడ్డి, పోతారం శ్రీనివాస్, హసీబుల్లా, కమతం ఇంద్ర వర్ధన్, డిఎంహెచ్వో నరేంద్ర రాథోడ్, రిమ్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్, ఆర్టీసీ ఆర్ఎం భవాని ప్రసాద్, రెండవ బెటాలియన్ అధికారులు, ఇతర శాఖల ఉన్నతాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మా ఇలాకాల ఇతర నియోజకవర్గ నాయకుల పెత్తనం ఏంది..

-బీఆర్ఎస్ పార్టీ గచ్చిబౌలి డివిజన్ మాజీ కొమిరిశెట్టి సాయిబాబా..

-హరీశ్ రావు, బస్తి దావఖాన సందర్శన వేళ కారు టైర్లకు తూట్లు పడే విధంగా వర్గపోరు..

-జూబ్లీహిల్స్ ఉపఎన్నిక వేళ బీఆర్ఎస్ పార్టీలో లుకలుకలు ఎవరికి మేలు చేసేందుకు..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 21, (తెలంగాణ పత్రిక)



మాజీమంత్రి, బీఆర్ఎస్ పార్టీ సిద్ధిపేట నియోజకవర్గ ఎమ్మెల్యే హరీశ్ రావు, సూర్య నెంబర్ నియోజకవర్గం లింగంపల్లి డివిజన్ లోనీ బస్తి దావఖాన సందర్శన వేళ కారు టైర్లకు తూట్లు పడే విధంగా వర్గపోరు. స్థానిక నాయకుల మధ్య అంతర్గత కుమ్ములాటలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. హరీశ్రావు బస్తీ దవాఖానకు వచ్చిన సమయంలో ఆయన తోపాటు పార్టీ నాయకులు ఆస్పత్రిలోకి వెళ్లబోయారు, అయితే ఆసుపత్రి ఇరుకుగా ఉండడంతో కొందరు సీనియర్లు మినహా మిగతావారు బయట ఉండాలని హరీశ్రావు కోరారు, ఈ క్రమంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్, ఉద్యమకా రుడు కొమిరిశెట్టి సాయిబాబా లోపలికి వెళ్తుండగా డోర్ దగ్గర అడ్డంగా ఉన్న పటాన్చెరు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి ఆదర్శరెడ్డి సాయిబాబాను అడ్డుకున్నారు. లోపలికి రావాలంటూ హరీశ్రీవు పిలుస్తుండగా అలాగే అడ్డుపడ్డారు. దీంతో సాయిబాబా తీవ్ర ఆగ్రహంతో అక్కడి నుంచి బయటకు వెళ్లిపోయారు. మా ఇలాకాల ఇతర నియోజకవర్గ నాయకుల పెత్తనం ఏంది అని. హరీశ్రావు కారు దిగిన ప్ప టి నుంచి తనను పటాన్చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ రెడ్డి, పక్కకు తోసే స్తూ అడ్డుకున్నారని ఆరోపించారు. తన పక్క నే ఉన్నవారిని పరిచయం చేస్తూ హడావుడి చేసిన ఆయన మమ్మల్ని కావాల నే పక్కకు పెట్టే ప్రయత్నం చేశారని సాయి బాబా తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పార్టీ పిలుపునిచ్చిన ఏ కార్యక్రమం అయినా తాను భుజాన ఎత్తుకుని పనిచేస్తు న్నానని, ఆ విషయం ఆదర్శ రెడ్డి,కి తెలియదా అని ప్రశ్నించారు. వేరెవరినో తీసుకువచ్చి ఇక్కడ పెద్దరికం చేస్తానంటే సహించబోమని ఫైర్ అయ్యారు. బస్తీ దవాఖాన సందర్శన సందర్భంగా హరీశ్రరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో బస్తీ దవాఖానలకు సుస్తీ పట్టిందని మాజీమంత్రి, ప్రస్తుత సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్రవు అన్నారు ఇక్కడ పనిచేసే సిబ్బందికి ఆరు నెలల నుంచి జీతాలు రావడంలేదని, ఈ పరిస్థితిలో వారు పని ఎలా చేస్తారని ప్రశ్నించారు, ఒకటో తేదీన అందరికీ జీతాలు ఇస్తున్నామని సీఎం చెప్తున్నా అలా జరగడం లేదన్నారు. కేసీఆర్ మీద కోపంతో గత పథకాలను బంద్ చేయడంతో పేద ప్రజలు ఇబ్బందులు పడుతు న్నారు. జనం తాగాలే.. ఊగాలే. రేవంత్ రెడ్డి, కిట్టీ నిండాలె అన్న విధంగా పాలన సాగుతోందని హరీశ్ రావు, మండిపడ్డారు. ఒక్కనాడైనా ప్రజా ఆరోగ్య వ్యవస్థ పై రివ్యూ చేశారా అని ప్రశ్నించారు. ఉద్యోగులకు, జర్నలిస్టులకు వారి కుటుంబాలకు ఆరోగ్య సేవలు అందడం లేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపాలంటే జూబ్లీహిల్స్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఓడించాలని పిలుపునిచ్చారు..

# ప్రెస్ క్లబ్ లో దీపావళి సంబరాలు

-అధ్యక్షులు అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 21



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో హిందువులకు ప్రత్యేక పండగ "దీపావళి"సందర్భంగా గంభీరావుపేట ఐజేయు 2 ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో గ్రామ పురోహితులు రాచర్ల పార్థసారథి శర్మ రాజు పంతులు వేదమంత్రాలతో పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు అనంతరం అధ్యక్షుడు రహీం మాట్లాడుతూ దీపావళి సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు నింపాలని, అందరూ బాగుండాలని దేవుని కోరుకున్నట్లు తెలిపారు అనంతరం రాచర్ల పార్థసారథి రాజు పంతులు మాట్లాడుతూ,, దీపావళి అంటే చీకటినీ పారదోలి వెలుగును నింపడమే దీపావళి పండగ అంటూ పాత్రికేయుల జీవితాలు మాత్రం ఇంకా చీకటిగానే మిగిలిపోయాయని వారి జీవితాలు వెలుగులోకి రాలేకపోతున్నాయని తెలిపారు, ఈ సంవత్సరంలోనైనా పాత్రికేయుల కుటుంబాల్లో వెలుగులు నిండాలని కోరారు, ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహీంతోపాటు, ఉపాధ్యక్షులు బొంగు మల్లేశం, సిరిపురం అంజయ్య, పల్లె శ్రీనివాస్, పెరియా రామస్వామి, రమేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం

-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

ఉమ్మడి వరంగల్ జిల్లా అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక

శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయం నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోఅమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 191మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు,వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద , స్నేహ శబరిష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి వరుణ్ రెడ్డి,ఎన్ సి సి గ్రూప్ కమాండర్ కర్నల్ సచిన్ అన్నారావు, కర్నల్ రవి,డిసిపి అంకిత్ కుమార్, అదనపు డిసిపిలు సురేష్ కుమార్, ప్రభాకర్ రావు శ్రీనివాస్, బాలస్వామి,రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈ. వి శ్రీనివాస్





రావుతో పాటు ఏ.సి.పిలు, ఇన్స్ స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్. ఐలు పోలీస్ . అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ స్పర్జన్ సారధ్యంలో సాయుధ పోలీసులు 'శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను ఆర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కోరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నీతి, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం: జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి మిషన్ హస్పటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో శాసన సభ్యులు, పోలీసులు, అధికారులు, సిబ్బంది పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు పోలీసు జాగృతి కళాబృందం సభ్యులు పాల్గోని పోలీసు అమరవీరులకు జోహర్లు అర్పించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయము

# తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

-జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పిలుపు

-ఈనెల 25 తో ముగియనున్న సర్వే

సంగారెడ్డి అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......

తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు.భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర



ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ – 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలియ చేశారు.

# జాతీయ స్థాయి అథ్లెటిక్స్ లో స్వర్ణపథకం సాధించిన శ్రీతేజ కు సన్మానం

పినపాక ఆర్ సి,, అక్టోబర్ 21(తెలంగాణ పత్రిక)

కరకగూడెం మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన తోలెం.వెంకటేశ్వర్లు-మల్లేశ్వరి దంపతుల కుమార్తె శ్రీతేజ డిగ్రీ చదువుతూ,చదువుతో పాటు జాతీయ స్థాయి క్రీడల్లో రాణిస్తుంది.ఇటీవల ఒడిస్సా రాష్టంలోని భువనేశ్వర్ లో జరిగిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ లో సత్తా చాటి స్వర్ణ పథకం సాధించటం జరిగింది.మంగళవారం కరకగూడెం ఆటో యూనియన్ ఆధ్వర్యంలో శ్రీతేజను ఘనంగా సన్మానించారు.మన ప్రాంతానికి చెందిన శ్రీతేజ క్రీడల్లో మరిన్నో పతాకాలు సాధించి,ఉన్నతమైన స్థానాలకి ఎదగాలని,మన దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో





యూనియన్ ప్రెసిడెంట్ కొమరం సాంబశివరావు, వైస్ ప్రెసిడెంట్ నిట్టా సౌందర్య రావు,సెక్రటరీ గుడ్ల రంజిత్ కుమార్,క్యాషియర్ సాధనపెల్లి లక్ష్మి నారాయణ,ఆటో యూనియన్ సభ్యులు రావుల వేణు,కాటి సాంబశివరావు,ముత్యాల మధు,నిట్టా వెంకన్న,తోట శివ,బాదె సాగర్,ఓంకార్,శ్రావణ్,అదే విధంగా కరకగూడెం పంచాయితీ సెక్రెటరీ రామక్రిష్ణ తదితదులు పాల్గోన్నారు.

# కూరగాయల దోపిడీని అరికట్టండి

-పాట కొట్టు పేరు తో ప్రజలను దోసుకు తింటున్న వ్యాపారులు

-వ్యాపారుల సిండికేట్ దోపిడిపై చర్యలు తీసుకోవాలి

-సామాన్య ప్రజానీకానికి అందు బాటులో ఉండే విధంగా ధరలను చర్యలు చేపట్టాలి

-తాహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి

పినపాక ఆర్ సి, అక్టోబర్ 21, (తెలంగాణ పత్రిక)

మున్సి పాలిటీ పరిధిలోని కూరగాయ దుకాణాల వ్యాపారులు అధిక ధరల తో ప్రజలను జలగల దోసుకుంటున్నారని, సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం కూరగాయ దుకాణాలలో వ్యాపారుల దోపిడీని అరికట్టాలని తాహసిల్దార్ అద్దంకి. నరేష్, మున్సిపల్ కమిష నర్ ప్రసాదు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. మండలంలో కొందరు దుకాణదారులు, కూరగాయల వ్యాపారస్తులు పాట కొట్టు పేరుతో అధికరేట్లకు కూరగాయలను వికరిస్తున్నారని, ప్రజలను అడ్డంగా దోచుకొని





ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని మండిపడ్డారు. అధికారుల పర్యవేక్షణ లోపంతో దుకాణ దారులు ఇష్ట రాజ్యాంగ అధిక రేట్లతో సామాన్య ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. పండుగ సందర్భాలలో కూరగాయల మార్కెట్ లో అధిక ధరలతో ఇష్టం వచ్చినట్లు రేట్లు పెంచుతూ, ప్రజలను ఆర్థిక దోపిడీ చేస్తున్నారని, సంబంధిత అధికారులు ఈ దోపిడిని అరికట్టడంలో విఫలమయ్యారని విమర్శించారు. తక్షణ మే అధికారులు వ్యాపారస్తుల ఆర్థిక దోపిడీని నిలవరించాలని, ధరల నియంత్రణ చట్టం అమలు పరచాలని, వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా ధరలను ఉంచాలని, డిమాండ్ చేశారు. ప్రతి దుకాణంలో ధరల పట్టికను ఏర్పాటు చేసే వి ధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రభలుతున్న వీధి కుక్కల చర్మ వ్యాధి

-ప్రమాదంలో ప్రజల ఆరోగ్యం, నివారణ చర్యలు చేపట్టాలి - దమ్మపేట పట్టభద్రులు):

తెలంగాణ పత్రిక దమ్మపేట అక్టోబర్ 21

వీధి కుక్కలు చర్మ వ్యాధితో కనపడుతూ రోజు రోజుకు వికృత రూపంలో కనపడుతున్నవి. కుక్కల చర్మంపై వెంట్రుకలు ఊడి, మచ్చలు పడి, పుండ్లు పడి, పురుగులతో కనిపిస్తున్నాయి. ఈ వ్యాధి ఒక కుక్క నుంచి మరొక కుక్కకు సోకడంతో వీధి కుక్కల అన్నింటికి ప్రబలింది. కుక్కలకు సోకిన వ్యాధి నెలల తరబడి కావస్తున్న నివారణకు ప్రభుత్వ ఆరోగ్య శాఖ చేసిన చర్యలు శూన్యంగా ఉంది. కుక్కలకు సోకిన వ్యాధి వలన ప్రజలకు ఎటువంటి అనారోగ్యం కు గురి కాకుండా చర్యలు చేపట్టాలి అని గ్రామస్తులు కోరుతున్నారు. వ్యాధి బారిన పడిన



కుక్కలను జన సంచారం లేని ప్రాంతాల్లో విడిచిపెట్టే ఆలోచన వెంటనే చేయాలని, ఇప్పటికే పలుమార్లు పత్రికలలో కుక్కలకు సోకిన చర్మ వ్యాధి పై కథనాలు వచ్చిన నివారణ చర్యలలో ఫలితం లేదు అని. వృద్ధులకు, పిల్లలకు సోకే ప్రమాదం ఉంది అని వార్తా కథనాలలో రావడం పిల్లల తల్లి తండ్రులకు భయాందోళన కల్గిస్తుంది. కావున అధికారులు చర్యలు వెంటనే చేపట్టి, ప్రజల ఆరోగ్య ప్రమాదాన్ని అరికట్టాలి అని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

# కారును ఢీ కొట్టిన బైక్ - ఇద్దరు మృతి



గంగాధర, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక):

గంగాధర మండలంలోని కొండన్నపల్లి శివారులో మంగళవారం ఉదయం జరిగిన రోడ్డుప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. మంగళవారం ఉదయం 7:30 గంటల సమయంలో, కొండన్నపల్లి గ్రామానికి చెందిన తొర్రికొండ మల్లయ్య (వయసు 55) తన భార్య, మేనత్తతో కలిసి కారులో (%ఝా 15 ూూ% 9792) స్వగ్రామానికి వెళ్తున్నాడు. ఈ సమయంలో జగిత్యాల వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం (TS 08 GW 2730) ను ఉత్తరప్రదేశ్కు చెందిన ఇమ్రాన్ షాప్ (వయసు 30) అతి వేగంగా నడుపుతూ వెనుక నుంచి కారును ఢీ కొట్టడం వల్లదకారు అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. దీంతో మల్లయ్య తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. అలాగే, బైక్ డ్రైవర్ ఇమ్రాన్ షాప్ కు కూడా తలపై తీవ్ర గాయాలవడంతో అతడూ అక్కడికి అక్కడే మృతిచెందాడు.పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.

# శ్రీ గంగా భవాని సమేత వైద్యనాథ శివాలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు చేసిన

-నిమ్స్ అనుసంధాన అధికారి డాక్టర్ మార్త రమేష్ దంపతులు

పరకాల నియోజకవర్గం అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక

గీసుకొండ మండలం ఎలుకుర్తి హవేలీ గ్రామంలోని శ్రీ గంగాభవాని సమేత వైద్యనాథ శివాలయంలో నిమ్స్ అనుసందాధికారి డాక్టర్ మార్త రమేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అర్చకులు భాగవతుల ఉమామహేశ్వర శర్మచే ప్రత్యేక ఆశీర్వాదం చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రజలందరికీ దీపాల పండుగ శుభాకాంక్షలు తెలిపి పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకునేట్లు వారు తెలిపారు.



# ఇచ్చోడ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికలో రైతులకు సబ్సిడీ శనగ విత్తనాల పంపిణీ..

-ఆత్మ చైర్మన్ అశోక్, వ్యవసాయ అధికారిని తిరుమల ఏఈఓ సంజీవ్ నాయక్





బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 21 :-

ఇచ్చోడ మండలంలోని స్థానిక రైతు వేదిక నందు మంగళవారం రోజున ఆత్మ చైర్మన్ అశోక్, వ్యవసాయ అధికారిని తిరుమల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ... మండలానికి ఎన్ బి ఈజి 47 అనే వెరైటీ గల 261 సబ్సిడీ శనగ విత్తనాల బ్యాగులు అందుబాటులో ఉన్నాయన్నారు. సబ్సిడీ 25 కేజీ శనగ బస్తా రూ 1500 ఉందన్నారు. కావలసిన రైతులు పట్టా పాస్బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ తో అగ్రికల్చర్ ఆఫీసుకు రావాలన్నారు..ఐ

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరు మృతి ఒకరికి తీవ్రమైన గాయాలు

గొల్లపల్లి అక్టోబర్ 21తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండలం కేంద్ర శివారులో సోమవారం సాయంత్రం సుమారు జగిత్యాల నుండి ధర్మారం వైపు వెళుతున్న బిదారి శ్రీకాంత్ తన టు వీలర్ అతి వేగంగా నడుపుకుంటూ గొల్లపల్లి గ్రామ శివారుణ వద్దకు రాగా,ఎదురుగా గోవిందపల్లి గ్రామం నుండి ఇంటి పనులు పూర్తిచేసుకుని అల్లూరు రాఘవరెడ్డి, భార్య అల్లూరు సుగుణ తిరిగి గోవిందపల్లి నుండి గొల్లపల్లిలో కిరాయి ఉంటున్న ఇంటికి తన టూవీలర్ మీద వస్తుండగా , బిడారి శ్రీకాంత్ టువీలర్ తో గోవింద్ పల్లె కు చెందిన రాఘవరెడ్డి,60సం భార్య సుగుణ, వెల్కటూర్ మండలం రాంనూర్ చెందిన బిదారి శ్రీకాంత్ 29సం ఇద్దరు అక్కడి కక్కడే మరణించగా, అల్లూరి సుగుణ జగిత్యాల హాస్పిటల్ చికిత్స పొందుతున్నట్టు తెలిపారు సంఘటన స్థలాన్ని పరిశీలించిన సిఐ, రామ్ నరసింహారెడ్డి మాట్లాడుతూ హనదారులు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించి నడపాల్సింది గా సూచిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని తెలియజేశారు. రాఘవరెడ్డి కూతురు రమ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ, కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.



# జాతిని జాగృతం చేసే పండుగ దీపావళి

-సమాజ సేవకులు... పులి రాజశేఖర్




పరకాల నియోజకవర్గం అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక

నరకాసురుడనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడి పీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళిని చేసుకుంటారు. చీకటి పార ద్రోలుతూ వెలుగులు తెచ్చే పండుగ , విజయానికి ప్రతికంగా దీపావళి పండుగ జరుపుకుంటారని సమాజ సేవకులు పులి రాజశేఖర్ అన్నారు . గత 9 సంవత్సరాలనుండి సంగెం మండలం లో చుట్టుపక్క గ్రామాల భక్తులకు దీపావళి పర్వదినం సందర్భంగా కేదారేశ్వర నోములు నోముకునే వారికి ఉచితంగా ఆవు పాలు, పేడ, పంచకం, అందజేయడం జరిగిందని, ఈ సంవత్సరం నోములు నోముకునే 303 కుటుంబలకు ఉచితంగా ఆవు పాలు, పేడ, పంచకం, అందించామని పులి రాజశేఖర్ తెలిపారు... ఇంతటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పులి రాజశేఖర్ ను ప్రజలు అభినందించిన్నారు.

# యువత క్రీడారంగంలో రాణించాలి



పినపాక ఆర్ సి,, అక్టోబర్ 21(తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, జానంపేట పంచాయతీలో మంగళవారం రోజున స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచనల మేరకు మాజీ ఎంపీటీసీ సభ్యులు పోలిశెట్టి హరీష్ ఆధ్వర్యంలో జానంపేట పంచాయతీ పరిధిలో గల ముకుందాపురం, దుబ్బ గుంపు, జానంపేట ఎస్సీ కాలనీ, జానంపేట కొత్త గుంపు గ్రామ యువతకు వాలీబాల్ మరియు నెట్టు వితరణ అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరం వెంకటేశ్వరరావు, దాట్ల రాజేష్ మాట్లాడుతూ యువత క్రీడారంగంలో రాణించాలని క్రీడా స్పోర్ట్స్ తో స్నేహభావం మెరుగుపడుతుందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా క్రీడలపై మక్కువ పెంచుకోవాలని అన్నారు. యువత మంచిగా ప్రాక్టీస్ చేసి ఇకముందు జానంపేట పంచాయతీ పరిధిలో నిర్వహించు వాలీబాల్ టోర్నమెంట్లో మన పంచాయతీ టీములు పాల్గొని టోర్నమెంట్లో విజయం సాధించి మన పంచాయతీకి, మీకు క్రీడా సామాగ్రి అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రత్యక్షతలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జానంపేట యువత తదితరులు పాల్గొన్నారు

## అమరవీరుల కుటుంబాలకు సన్మానం చేసి గిఫ్టులు అందించిన కలెక్టర్ ప్రావీణ్యం జిల్లా ఎస్పీ పరదోషి పంకాజ్



సంగారెడ్డి అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.....

అమరవీరుల త్యాగాలను మరువలేమని వారి కుటుంబాలను ఆదుకునే ఒదుకు ముందుకు వచ్చినటువంటి గవర్నమెంట్ కు సంగారెడ్డి జిల్లా నుంచి ఐదు మందికి సన్మానం చేయడం జరిగినది. వారికి ఉన్నటువంటి దుఃఖం మరెవరికి రాకూడదని పోలీస్ శాఖలో మనిషి ఆ పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని, ఇలాంటి అప్పుడు అమరులైనటువంటి పోలీస్ ఆఫీసర్ల కుటుంబాలకు సన్మానం చేసి గిఫ్ట్ లు అందజేయడం జరిగినది. అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని అందరికీ సన్మాన కార్యక్రమాలు చేయడం సంతోషకరమని ఆమె తెలిపారు. పోలీస్ శాఖలో పనిచేసిన అమరులకు పోలీసు వారు ఎప్పుడు మర్చిపోలేరని ఇలాంటప్పుడు అందరూ కలిసి వారికి మేమున్నాము అనే ముందుకు వస్తున్నారు కాబట్టి అందరం కలిసి సోదర భావంతో సత్కరించడం జరిగినది.

# సింగరేణి కార్పొరేట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో అవనీతి మయం

-గత ఇరువై అయిదు సంవత్సరాలు గా ఒకే కాంట్రాక్టర్ కి టెండర్ దక్కుతున్న వైనం

-భారీగా ముడుపులు అందుకుంటున్న ఫారెస్ట్ అధికారులు

`సి అండ్ ఎండి దృష్టి సారించకపోతే ఇంకా ఎంత అవినీతి జరుగుతుందో అని కాంట్రాక్టర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తక్షణం చర్య తీసుకోవాలని కోరుతున్నారు

-కాంట్రాక్టర్స్ నీ కూడా సింగరేణి మైన్ కర్ర సప్లై టెండర్ లో పాల్గొనే అవకాశం కల్పించాలి

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం సింగరేణి కార్పొరేట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అంత అవినీతిమయం అవుతుందని టెండర్ వేద్దాం అనుకున్న కాంట్రాక్టర్స్ వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొత్తగూడెం ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో అవినీతిమయంలో కూరుకుపోయిందని సింగరేణి లో మైన్ కర్ర సప్లై సంబంధించి టెండర్ కు పిలుస్తారు కానీ అసలు కదా ఇక్కడే మొదలైంది ఒకే ఒక కాంట్రాక్టర్ కి గత ఇరువై అయిదు సంవత్సరాల నుండి టెండర్ కాంట్రాక్ట్ దక్కుతుంది అది ఎలా సాధ్యపడుతుంది అంటే టెండర్ కమిటీలో ఉన్న ఫారెస్ట్ అధికారులు సదర కాంట్రాక్టర్ తో కుమ్మక్కై ఎక్స్పీరియన్స్ ఉండాలి అన్న నెపంతో వేరే కాంట్రాక్టర్స్ నీ టెండర్లో పాల్గొనకుండా చేసి ఒకె కాంట్రాక్టర్ కి టెండర్ సప్లై కాంట్రాక్ట్ ను ఇస్తున్నారు సదరు కాంట్రాక్ట్ నుండి భారీగా ముడుపులు కూడా అందుకుంటున్నారంట అమ్ముడు పోవుచున్నారు వేరే కాంట్రాక్టర్స్ నీ టెండర్ వేయకుండా చేసి సదరు కాంట్రాక్ట్ ఇచ్చే డబ్బులకు కక్కుర్తి పడి వేరే కాంట్రాక్టర్స్ నీ దరి చేరకుండా అవినీతికి ఆజ్యం పోస్తున్నారు దీనికి ప్రాజెక్ట్ మరియు ప్లానింగ్ డిపార్ట్మెంట్ వారి హస్తం ఉన్నట్టు తెలుస్తుంది కేవలం ఎక్స్పీరియన్స్ పేరుతో వేరే కాంట్రాక్టర్స్ ను టెండర్ వేయకుండా చేస్తున్న వారిపై సి అండ్ ఎండి దృష్టి సారించి వేరే కాంట్రాక్టర్స్ నీ కూడా టెండర్ లో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కాంట్రాక్టర్స్ కోరుతున్నారు.

# చట్టాన్ని చేతిలోకి తీసుకొనే అధికారం ఎవ్వరికీ లేదు

-ఇష్టారీతిగా ప్రవర్తిస్తే పోలీసు చర్యలు తప్పవు.

-ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉండాలి.

-కొందరు వ్యక్తులు పోలీస్ చేయవలేసిన పనులు చేస్తూ చట్టాన్ని చేతిలోకి తీసుకొనే చర్యలు చేశారు.

-అమ్మాయిల ఫోటోలు, అభ్యంతరం గా ఉన్న ఫోటోలు ఉన్నాయని ఫోన్ లాక్కున్న వ్యక్తులు

-ఇతరుల మొబైల్ ఫోన్లను బలవంతంగా చెక్ చేసి దౌర్జన్యం చేసిన ఇద్దరు పై మావల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.

-ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.

అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక

ఆదిలాబాద్ పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులు రాళ్ల బండి మహేందర్, బండారి సంతోష్ లపై మావల పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

**వివరాలలో**

అక్టోబర్ 20, 2025 రాత్రి 9:30 గంటలకు, ఫిర్యాదుదారు షేక్ సల్మాన్, తండ్రి మోయిన్, వయసు 25 సంవత్సరాలు, మావల పోలీస్ స్టేషనులో ఫిర్యాదు నమోదు చేశారు.



**ఘటన వివరాలు:**

20-10-2025 ఉదయం 11:30 గంటల సమయం, షేక్ సల్మాన్ తన స్నేహితుడు ఇమ్రాన్ ఖాన్ తో ఆదిలాబాద్ లోని ఎం.ఎస్. బేకరీ, దస్నపూర్ వద్ద స్నేహితులైన అమ్మాయిలను కలిసేందుకు వెళ్లారు. అక్కడకి రాళ్లబండి మహేందర్, సంతోష్ మరియు మరికొందరు వ్యక్తులు వచ్చి, అమ్మాయిలకు సంబంధిన అభ్యంతరకరమైన ఫోటోలు మీ ఫోన్ లో ఉన్నాయి అని వారి సెల్ ఫోన్ లాక్కొని, వారిని దుర్భాషలాడి, చేతితో కొట్టడం చేశారు. తదుపరి పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. తదుపరి వారు అమ్మాయిలను బేకరీ నుండి బయటకు పంపించారు. ఈ ఘటనపై మావల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి మావల సీఐ కర్ర స్వామి ఆధ్వర్యం లో దర్యాప్తు కొనసాగుతుంది. చట్టం ప్రతి ఒక్కరికి సమానమేనని,ఎవరైనా ఎలాంటి సమాచారం అయినా పోలీస్ లకు అందజేయాలి, పోలీస్ చేయవలసిన పనులు మీరు చేయరాదు అని తెలిపారు. ఇష్టారీతిగా ప్రవర్తిస్తూ ఇతరులకు ఇబ్బందులు కలగజేస్తూ ఉంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. ఇతరుల మొబైల్ ఫోన్లను బలవంతంగా లాక్కొని చెక్ చేయడం, చట్టం ఉల్లంఘనలకు పాల్పడినట్లే, వారిపై పోలీసు చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని ప్రైవేటు వ్యక్తులు ఎవరైనా మీ వ్యక్తిగత స్వేచ్ఛ కు భంగం కలిగించి నేరాలకు పాల్పడితే వారిపై పోలీస్ చర్యలు తీసుకుంటూ ప్రజారక్షణలో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.

## దీపావళి పర్వదినం సందర్భంగా పాత పాల్వంచ షిరిడి సాయిబాబా దేవాలయంలో జరిగిన దీప సేవలో పాల్గొన్న

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

-భక్తులకు బహుమతులు ప్రధానం చేసిన కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,దీపాల పండుగ,దీపావళి, పర్వదిన సందర్భంగా పాత పాల్వంచలోని శ్రీ షిరిడి సాయిబాబా, దేవాలయంలో ప్రత్యేక పూజలు తోపాటు సోమవారం రాత్రి,దీపసేవ, నిర్వహించారు. దేవాలయం పూజారి దాసోజు సతీషాచార్యులు,వ్యవస్థాపక ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో,షిరిడి సాయిబాబాకు, ప్రత్యేక అభిషేకాలు,పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు,



ముఖ్యఅతిథిగా పాల్గొని పూజలు చేశారు.

**భక్తులకు బహుమతులు పంపిణీ చేసిన కొత్వాల,**

దీపసేవ, లో పాల్గొన్న ఏడుగురు మహిళా భక్తులకు బహుమతులుగా చీరలను,కొత్వాల, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ ప్రతి ఇంట దీపాలు పెట్టే పండుగ,దీపావళి, అని చీకటిని తరిమికొట్టి ప్రజలందరి జీవితాల్లో వెలుగులను సరికొత్త కాంతులు నింపాలని అన్నారు.

ఈ కార్యక్రమాల్లో దేవాలయం వ్యవస్థాపక ధర్మకర్త ముత్యాల కోటేశ్వరరావు,ముదిగొండ శ్రీనివాసరావు, పాశం నాసరయ్య, పెద్దింటి రాంబాబు,పాశం నరసింహారావు,గూడపాటి ప్రసన్న, ముత్యాల కృష్ణవేణి,కట్ట కృష్ణకుమారి,ఆవుల శైలజ,రాణి అరుణ,పద్మ,పుష్పావతి,రమ్యశ్రీ వీర రాఘవమ్మ,సూర్యకాంతం, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు జడ్జి గవాయి పై జరిగిన దాడిని, తీవ్రంగా ఖండించిన

-డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు వారసుల ఐక్యవేదిక

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచ అల్లూరు సెంటర్ వరలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు వారసుల ఐక్యవేదిక సమక్షంలో సుప్రీంకోర్టు జడ్జి గవాయి, పైన జరిగిన షూ దాడి ఐపీఎస్ పురుణ్ కుమార్ ఆత్మహత్య ఘటనపై చర్చా వేదిక ఏర్పాటు చేయడం జరిగినది. ఈ ఒక్క సమావేశంలో బహుజన వాదులు దళిత మేధావులు అంబేద్కర్ ఆలోచన విధానం నాయకులు పాల్గొని తీవ్రంగా ఈ ఒక్క సంఘటనలను ఖండించడం జరిగినది దీని మీద భవిష్యత్తులో దళిత



మేధావులు దళిత ఉన్నతమైన వ్యక్తుల పైన ఈవక్షతలు దాడులు దారుణాలు కొనసాగిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొని ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేసి వెంటనే జైలుకు పంపి శిక్షించాలని చెప్పి ప్రభుత్వాలు స్పందించి వారి కుటుంబాలకు వాళ్ళ ఆత్మ గౌరవానికి న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగినది. ఈ ఒక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బహుజన వాది రాణి,పి డి ఎస్ యు,తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కాంపాటి పృథ్వి ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మెంతిన సంజీవరావు సి పి ఎం పట్టణ కార్యదర్శి తులసీరామ్ కత్తి వెంకట్ బహుజనవాది అల్లూరి సాంబ ఎమ్మార్పీఎస్ కొత్తపల్లి సోమయ్య అన్నారపు సత్యనారాయణ కొండబోయిన వెంకటేశ్వర్లు చదలవాడ కృపాకరు షెడ్యూల్ కులాల హక్కుల అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ తదితరులు అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు వారసుల ఐక్యవేదిక వ్యవస్థాపకులు వానపాకుల రాంబాబు ఆధ్వర్యంలో చర్చలో పాల్గొని తీవ్ర నిరసన తెలుపడం జరిగినది బహుజనులు చైతన్యంతో పోరాటాలు చేయాలని పిలుపునివ్వడం జరిగినది.

# దీపావళి పండగను ఘనంగా జరుపుకున్న

-టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండల కేంద్రంలోని, వారి నివాసంలో,దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని లక్ష్మి పూజ చేసిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



దంపతులు, కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని, ప్రజల జీవితాల్లో అందకార చీకట్లు పోయి వెలుగులు నిండాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని నాగా సీతారాములు తెలిపారు...

# సింగరేణి సహోద్యోగికి 70 వేల ఆర్థిక చేయుత ...

**-సింగరేణి సహోద్యోగికి 70 వేల ఆర్థిక చేయుత ...**

**-డంపర్ సెక్షన్ ఉద్యోగుల సేవలు స్ఫూర్తిదాయకం , వూకంటి ప్రభాకర్ రావు ప్రశంస**

మణుగూరు అక్టోబర్ 21,తెలంగాణ పత్రిక.

సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా పీకే ఓసి డంపర్ సెక్షన్ కార్మికుడు మడి రామారావు జనరల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్నాడు. అయితే గత కొంత కాలంగా తీవ్ర ఆరోగ్యంతో బాధపడుతున్నా అతనికి వైద్య పరంగా సింగరేణి సంస్థ సహకారం అందిస్తోంది. ఇతర ఆర్థిక అవసరాల రీత్యా తోటి కార్మికుడి ఇబ్బందులను తెలుసుకున్న డంపర్ సెక్షన్ అధికారులు సూపర్వైజర్లు కార్మికులు మానవతా దృక్పథంతో తోటి కార్మికుని ఆదుకోవాలని తలంపుతో



శుక్రవారం నాడు డంపర్ సెక్షన్ లో జరిగిన కార్యక్రమంలో ఖర్చులకు డబ్బయి వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్మిక నాయకులు సామాజిక కార్యకర్త వూకంటి ప్రభాకర్ రావు మాట్లాడుతూ సహోద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, సమీప గ్రామాల ప్రజలు, అనాధలు, వృద్ధులు, నిరుపేద విద్యార్థులు వరద బాధితులు అగ్ని ప్రమాద బాధితులు ఇలా ఎవరికి ఏ కష్టం వచ్చినా "మేము సైతం" అంటూ వారిని ఆదుకోవడంలో సింగరేణి ఉద్యోగులు ఎల్లప్పుడూ ముందుంటారని అలాంటి సామాజిక సేవా కార్యక్రమాలలో డంపర్ సెక్షన్ ఉద్యోగుల సామాజిక సేవా స్ఫూర్తి చాలా గొప్పదని ఆయన కొనియాడారు. వైద్య పరంగా మెరుగైన వైద్యంతోపాటు సానుకూల దృక్పథంతో రామారావు త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయనకు భరోసా ఇచ్చి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో డంపర్ సెక్షన్ ఉద్యోగులు నక్కా వసంతరావు, పెద్ద నాగయ్య, శివ, దాల వెంకటేశ్వర్లు, ఎన్ విల్సన్ రాజ్, డి వెంకటేశ్వర్లు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ప్రకటనలో తెలిపారు.**

వరంగల్ జిల్లా అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన తెలంగాణ రైజింగ్ - 2047 సిటిజన్ సర్వేకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వేలో వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారని అన్నారు. భారతదేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో



ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047" సిటిజన్ సర్వేను చేపట్టిందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈ నెల 25 వ తేదీ తో ముగుస్తుందని, ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి జిల్లా ప్రజలు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ కోరారు.

# సమీకృత వ్యవసాయ పద్ధతుల ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యం

**-ములకలపల్లి మండలంలో విస్తృత పర్యటన.**

**-జిల్లా కలెక్టర్ జితీష్ వి పటేల్**

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సమీకృత వ్యవసాయం ద్వారా రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు . మంగళవారం ఆయన ములకలపల్లి మండలంలోని పలు గ్రామాలను విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా రాజుపేట గ్రామంలో చింతకాయల నాగేశ్వరరావు, కుమారి దంపతులు నిర్వహిస్తున్న కౌజు పిట్టల యూనిట్‌ను కలెక్టర్ పరిశీలించారు. మండల సమైక్య సహాయంతో రుణం పొందిన రైతు, కౌజు పిట్టలతో పాటు నాటు కోళ్లు మరియు మేకల పెంపకం చేపడుతున్నట్లు కలెక్టర్‌కు వివరించారు. రైతు తెలిపిన ప్రకారం, 300 కౌజు పిట్టల పెంపకం చేపట్టామని ఇప్పుడు పంట చేతికి వచ్చిందని దీని ద్వారా నెలకు సుమారు 15,000 ఆదాయం పొందుతామని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న సంవత్సరంలో జిల్లాలో 500 చేపల పెంపక యూనిట్లు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, చేపల పెంపకంతోపాటు అదే ప్రాంగణంలో కౌజు పిట్టలు, నాటు కోళ్లు, మేకల పెంపకం వంటి సమీకృత వ్యవసాయ విధానాలను అమలు చేయడం ద్వారా చేపల పంట చేతికి వచ్చేంతవరకు రైతులు నెలవారీ ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. ఈ ఆదాయాన్ని రైతులు చేపల పెంపకానికి తీసుకున్న రుణాలకు



ఈఎంఐగా చెల్లించడం ద్వారా ఆర్థికభారం తగ్గుతుందని పేర్కొన్నారు. అలాగే, రైతు పామాయిల్ సాగులో అంతర్పంటగా మునగ సాగు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. తదుపరి పూసగూడెం గ్రామంలోని డంపింగ్ షెడ్లో గ్రామపంచాయతీ వర్కర్లు తయారు చేస్తున్న బయోచార్ (జీవ బొగ్గు) తయారీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఎండిన చెట్ల కొమ్మలు, తుమ్మ వంటి పదార్థాలను చిన్న ముక్కలుగా చేసి మంట ద్వారా బయోచార్ తయారుచేసే విధానాన్ని సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఈ విధంగా తయారైన బయోచార్‌ను గోమూత్రం మరియు గోవుపేడలో కొన్ని రోజులు నానబెట్టి ఆరబెట్టి పొడిచేసి పంటలకు సేంద్రియ ఎరువుగా వాడితే భూసారం మెరుగుపడి అధిక దిగుబడులు సాధ్యమవుతాయని తెలిపారు. గ్రామపంచాయతీలు చెత్త సేకరణ సమయంలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలని ఆయన ఆదేశించారు. డంపింగ్ యార్డుల్లో తయారైన కూరగాయ వ్యర్థాల కంపోస్ట్ ఎరువును కూడా పరిశీలించారు.అనంతరం కలెక్టర్ పాతగంగారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన పోషణవాటికను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలతో ముచ్చటించి, వారికి అందిస్తున్న ఆహారం గురించి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో పోషణవాటిక ఏర్పాటు చేసి, పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు సేంద్రియ పద్ధతిలో పండించిన ఆకుకూరలు, కూరగాయలు ఉచితంగా అందిస్తున్నారని సిబ్బంది వివరించారు.కేంద్రంలో పెంచిన ఆరు రకాల ఆకుకూరలను పరిశీలించిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని ఆకుకూరలు ఒకేసారి కాకుండా వారానికోసారి మారుస్తూ అందుబాటులో ఉంచాలని సూచించారు. మునగ, వెలగా, చింత, ఉసిరి, కరివేపాకు వంటి మొక్కలను కూడా పెంచాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ, గర్భిణీల కోసం ప్రత్యేకంగా పోషకవాటికలను అభివృద్ధి చేయడం ద్వారా వారికి సమృద్ధమైన పోషకాహారం అందించవచ్చని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, తాసిల్దార్ గన్యా నాయక్ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ రాయబారపు స్వాతి- రమేష్ రాంబాబు లను పరామర్శించిన కందళ

(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 21కూసుమంచి

కూసుమంచి మండలం జక్కేపల్లి ఏస్సీ కాలనీ రాయబారపు రమేష్ తల్లి కొండమ్మ అనారోగ్య కారణాలను చనిపోయిన విషయం తెలుసుకుని హైదరాబాద్ నుంచి హుటాహుటిన బయలుదేరి వారి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని ఇచ్చిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి సతీమణి కందాళ విజయమ్మ

ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ



అధ్యక్షు కార్యదర్శులు వేముల వీరయ్య ఆసిఫ్ పాషా,మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, సొసైటీ చైర్మన్ చంద్రారెడ్డి జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న,మాజీ ఎంపీటీసీ కందుల వెంకట్ నారాయణ,మాజీ సర్పంచ్ బానోత్ కిషన్,పడిశాల గోపి,సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్యా బాలకృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షులు వడ్యా సైదులు దాసరి వెంకన్న,నాయకులు చట్టు కనకానయ్య,తంగేళ్ల లక్ష్మయ్య,కోడిరక్క శివ,అలేటి ప్రసాద్ దార సత్యనారాయణ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ దాడితో మహిళ ఆత్మహత్య

రఘునాధపాలెం, అక్టోబర్ 20 ( తెలంగాణ పత్రిక):

రఘునాధపాలెం మండలంలోని వి వెంకటపాలెం (జగ్య తాండ)లో విషాద ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బోడ సుశీల (26) అనే మహిళ అదే గ్రామానికి చెందిన రౌడీ షీటర్ వినయ్ కుమార్ వేధింపులు, దాడికి గురై తీవ్ర మనస్థాపానికి లోనై ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం సుశీలపై గత కొన్ని రోజులుగా వినయ్ కుమార్ వేధింపులు కొనసాగుతున్నట్లు సమాచారం. సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో సుశీల ఉరి వేసుకొని జీవితాన్ని ముగించుకుంది. సూచన అందుకున్న వెంటనే రఘునాధపాలెం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వినయ్



కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. స్థానికుల కథనం ప్రకారం, ఈ ఘటనపై గ్రామంలో వివిధ రకాల చర్చలు జరుగుతున్నాయి. కొందరు దాడి ఘటనను ప్రస్తావించగా, మరికొందరు వ్యక్తిగత మనస్తాపం కారణమని చెబుతున్నారు. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సుశీల మరణంతో వి వెంకటపాలెం (జగ్య తాండ)లో విషాద ఛాయలు అలుముకున్నాయి. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ -వర్కర్స్ యూనియన్ నూతన జిల్లా కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ములకలపల్లి అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండల కేంద్రము లోని రాయల్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ - వర్కర్స్ యూనియన్ జిల్లా మహా సభలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ మహా సభకి ముఖ్య అతిథిగా బండ్ల అప్పిరెడ్డి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎజె రమేష్ హాజరయ్యారు.మహా సభ హాజరైన ప్రతినిధులు జిల్లా నూతన జిల్లా కమిటీ ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు గా వెంకటప్పయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గా శివ క్రిష్ణ, కోశాధికారి గా సాయి రత్న, వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిక్కుల శ్రీను, ఆర్గనైజింగ్ కార్యదర్శి గా తోకల నరేష్,గౌరవ అధ్యక్షులు గా ఎజె రమేష్, ఉపాధ్యక్షులుగా గంటా శ్రీనివాసరావు, కళ్యాణ్,విజయ లక్ష్మి, సహాయ కార్యదర్శులు గా రంగా,ఈర్యా, జిల్లా కమిటీ సభ్యులు గా విజయ,కొడిమి,వినోద్,సోడి కన్నారావు, రామకృష్ణ, భవానీ, యాకుబ్, రమేష్,అనిల్,తేజవత్ సింగ్,నల్లగట్ల వెంకన్న, లక్ష్మీ, నరేష్,రమేష్, శంకర్ లు ఎన్నికయ్యారు.

## కాలనీ వాసుల ఆత్మీయ సన్మానం

పెద్దపల్లి,జిల్లా ఆర్సి అక్టోబర్ 20 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని టీచర్ కాలనీలో నివాసముండే డొంకెన రవి పెద్దపల్లి జిల్లా కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్గా నియమితులైన సందర్భంగా,అదేవిధంగా పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ కల్చరల్ సెక్రటరీగా నియమితులైన ఎడ్ల మహేందర్, ఈసి మెంబర్గా నియమితులైన బండ లింగారావును కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జుల కుమార్ ఆధ్వర్యంలో ఆత్మీయంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారికి శాలువాతో సన్మానించి,అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఇన్సూరెన్స్ 5 లక్షల చెక్కును అందజేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 21కూసుమంచి

కూసుమంచి మండలంలోని పెరిక సింగారం గ్రామంలో గత కొన్ని సంవత్సరాల క్రితం దేవల కొండలరావు అను వ్యక్తి విద్యుత్ షాక్ తోలి మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని స్థానిక మాజీ ఎంపీపీ శ్రీ జూకూరి గోపాల్ రావు సంబంధిత విద్యుత్ అధికారుల మంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లి ఇన్సూరెన్స్ ఐదు లక్షల చెక్కును మంజూరు చేయించడం జరిగింది మరణించిన కొండలరావు భార్య అయిన దేవల దుర్గకు ప్రభుత్వం ద్వారా మంజూరైన విద్యుత్ ఇన్సూరెన్స్ చెక్కును తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును కూసుమంచి క్యాంపు కార్యాలయంలో అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డి ఈ నాగేశ్వరరావు ఏడిఏ కోకియా నాయక్ కూసుమంచి మండల మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు మండల నాయకులు చాట్ల పరుశురాం గ్రామ కాంగ్రెస్ పార్టీలి నాయకులు కందునూరి ఏడుకొండలు కందునూరి లక్ష్మీనారాయణ ఏర్ల నరేష్ దేవల వెంకటస్వామి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## -ఘనంగా దీపావళి సంబరాల వేడుకలు .



చిట్యాల,అక్టోబర్ 21( తెలంగాణ పత్రిక):

మండలంలోని గ్రామాలలో మంగళవారం అంగరంగ వైభవంగా దీపావళి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఇంట్లో దీపాలతో వెలుగులు విరజిమ్మాయి. భక్తిశ్రద్ధలతో లక్ష్మీ పూజలు నిర్వహించి, పిండి వంటల విందులతో సందడి చేశారు. సాయంత్రం టపాసుల సందడి మొదలైంది. చిన్నపిల్లల దగ్గర నుంచి ముసలి వరకు, టపాసులు పేల్చి సంతోషించారు. సాయంత్రం దీపాల కాంతుల్లో ప్రతి గృహం దేదీప్యమానంగా అలంకరించబడ్డాయి.

## "పేకాట స్థావరాలపై పోలీసుల మెరుపు దాడులు'

సదాశివనగర్, అక్టోబర్21(తెలంగాణ పత్రిక): సదాశివనగర్ మండలంలో పలు గ్రామాల్లో పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు.మండల పరిధిలోని పేకాట స్థావరాలపై మంగళవారం ఎస్సై పుష్పరాజ్ ఆధ్వర్యంలో సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు.కుప్రియల్,భూంపల్లి,ఉత్తునూర్ గ్రామాలకు చెందిన 17మందిని పేకాడుతుండగా అదుపులోకి తీసుకున్నారు.వారి దగ్గర నుంచి నగదు,బైకలు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసులో నమోదు చేసుకుని దర్యాప్తులకు ప్రారంభించడం జరిగిందని అన్నారు.

## సబ్సిడీ యంత్రాల దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం



ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 21: ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద రైతులకు సబ్సిడీతో వివిధ రకాల వ్యవసాయ యంత్రాలు అందించేందుకు ఏన్కూర్ మండలంలోని రైతు వేదిక కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ మంగళవారం ప్రారంభమైనదని మండల వ్యవసాయ అధికారి ఏ. నరసింహారావు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా రైతులకు 50 శాతం, పెద్ద రైతులకు 40 శాతం సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు జతచేసి అక్టోబర్ 24వ తేదీలోపు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. మండలంలోని రైతులందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని నరసింహారావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బాలకృష్ణ, భాగ్యలహరి, కమలాకర్, నవ్య, భవ్య, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23 న యువతకు మోటివేషన్ అవగాహన సదస్సు

సత్తుపల్లి, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)



భారతీయ యువ సేవా సంఘ్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలోని వి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల 23 న యువత మోటివేషన్ అవగాహన సదస్సు నిర్వహించబడుతుందని భారతీయ యువ సేవా సంఘ్ జాతీయ యువమోర్చా అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఎం ఎస్ ఎం ఈ నేషనల్ వైస్ చైర్మన్గా డ్లర్ పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ హాజరవుతారని, అలాగే ఈ సదస్సుకు భారతీయ యువ సేవా సంఘ్ జాతీయ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు, కర్ణాటక స్టేట్ నుండి యశ్ పవర్, ప్రముఖులు, జాతీయ నాయకులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తదితరులు హాజరు కానున్నారని, కార్యక్రమ సమయం: మధ్యాహ్నం 12:00 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు ఉంటుందని ప్రతి ఒక్క యువకుడు ఈ కార్యక్రమంలో పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అదే సమయంలో డాక్టర్ పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ కి ఘన సన్మాన కార్యక్రమం కూడా నిర్వహించబడుతుందని తెలిపారు.

## ఎస్ జిఎఫ్ మండల స్థాయి అండర్- 14 -17 విభాగంలో సత్తా చాటిన ఎంజెపి వైరా విద్యార్థులు

అక్టోబర్ 21 కొణిజర్ల తెలంగాణ పత్రిక



కొణిజర్ల మండల స్థాయి ఎస్ జిఎఫ్ మండల అండర్- 14 -17 విభాగంలో రాణించిన తనికెళ్లలోని వైరా మహాత్మ జ్యోతిరావు పూలే విద్యార్థులు రెండు రోజులుగా సెయింట్ ఆలోసిస్ పాఠశాలలో జరుగుతున్న క్రీడలలో సత్తా చాటిన వైరా విద్యార్థులు. త్వరలో రెబ్బవరంలో జరగబోయే జోనల్ స్థాయి ఆటలకు ఎంపిక కావడం జరిగింది వీరందరిని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బొడ్డు నాగమణి, ఏటీపీ రంజిత్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయుడు తప్పెట భాస్కర్ మరియు పాఠశాల సిబ్బంది అభినందించారు.ం

## పోలీస్ అమరవీరుల దినోత్సవ శుభాకాంక్షలు

సత్తుపల్లి ,అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)



పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా, దేశ భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరులకు జాతీయ యువమోర్చా అధ్యక్షులు భారతీయ యువ సేవా సంఘ్ మద్దిశెట్టి సామేలు పోలీస్ అమరవీరుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారి త్యాగం ఎల్లప్పుడూ మన దేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతుంది అన్నారు. మనం అందరం వారి సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని, దేశ భద్రతకు, సమాజ సేవకు కట్టుబడి ఉండాలి.అన్నారు

# పత్తి మద్దతు ధర అమ్ముకొనుటకు కొత్త నిబంధన

నర్సంపేట/దుగ్గొండి అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కేంద్ర ప్రభుత్వము వారు, ఈ వానాకాలం పండించిన పత్తిని కనీస మద్దతు ధరకు అమ్ముకొనుటకు కొత్త నిబంధనను ప్రవేశ పెట్టుట జరిగింది. కపాస్ – కిసాన్ అనే యాప్ లో, ప్రభుత్వానికి పత్తి అమ్ముకొనుటకు, మార్కెట్ కు వెళ్లే, మూడు రోజుల ముందుగా విధిగా స్లాట్ బుక్ చేసి కొనవలెను.దీని కొరకు రైతు సోదరులు పాటించవలసిన కొన్ని ముఖ్యమైన నియమ నిబంధనలు ఈ సంవత్సరం, 8% తేమ ఉన్నటువంటి పత్తికి కేంద్రప్రభుత్వం నిర్ధారించిన కనీస మద్దతు ధర 8,110 రూపాయలు. ఈ వాన కాలం 2025లో పండిన పత్తి పంటను .. కనీస మద్దతు ధరకు, ప్రభుత్వానికి అమ్ముకొనుట కొరకు, ముందుగా, 1. వ్యవసాయ శాఖ ఏఈవో లు పంట నమోదుచేసే పోర్టల్ లో %ల% రైతుకు ఇదివరకే పంపిణీ చేసిన, పంట ఆరోగ్య దీపిక కార్డులు లలో భూమిలో సాగు చేస్తున్న పత్తి పంట వివరాలు నమోదయి ఉండాలి. 2. ఈ విధంగా నమోదైనటువంటి, పత్తి పంట వివరాల రైతుల జాబితా, సెల్ ఫోన్ నెంబర్లతో సహా, మీ యొక్క గ్రామపంచాయతీ నోటీస్ బోర్డులో వ్యవసాయ శాఖ సిబ్బంది, అతికించడం జరుగుతుంది. అట్టి జాబితాలో, ఉన్నటువంటి సెల్ ఫోన్ నెంబర్, ప్రస్తుతం కూడా పనిచేయుచున్నట్లయితే , సరే…, ఒకవేళ అట్టి సెల్ ఫోన్ నెంబర్ ప్రస్తుతం పని చేయకపోతే, మీ గ్రామ పంచాయతీకి, వ్యవసాయ శాఖ ఏఈవో, షెడ్యూల్ ప్రకారం వచ్చినప్పుడు, ఏఈఓ వద్ద,ఆ రైతు, తన యొక్క ప్రస్తుతం పనిచేయుచున్న సెల్ ఫోన్ నెంబర్ను , ఖచ్చితంగా కపాస్ – కిసాన్ యాప్ లో మార్చుకోవాలి. 3. ఇలా , ఇప్పటికీ పనిచేస్తూ వస్తున్న పాత సెల్ ఫోన్ నెంబర్ లేదా ఏఈఓ వద్ద, కపాస్ – కిసాన్ యాప్ లో మార్చుకున్న సెల్ ఫోన్ నెంబర్ను ఉపయోగించి, స్మార్ట్ ఫోన్లో, గూగుల్ ప్లే స్టోర్ లో నుండి, కపాస్– కిసాన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని, ప్రభుత్వానికి కనీస మద్దతు ధర తో.. మార్కెట్కు అమ్ముకునే



3 రోజుల ముందు ప్రస్తుతం పని చేయుచున్న, రైతు యొక్క సెల్ నెంబర్ ను ఎంటర్ చేసి, అదే సెల్ నెంబర్కు వచ్చిన ఓటీపీని, తిరిగి ఎంటర్ చేసి విధిగా స్లాట్ ను బుక్ చేసుకొనవలెను. 4.మార్కెట్కు తీసుకుని పోయే క్రమంలో.. పత్తి రైతులు ఖచ్చితంగా పాటించవలసినవి.పిరిన పత్తిని,బాగా ఎండబెట్టుకొని తేమ శాతం ఖచ్చితంగా 8% నుండి 12% ఉండే విధంగా చూసుకుని, చెత్తాచెదారం లేకుండా ఉండే విధంగా చూసుకోవాలి. అలాగే ఎట్టి పరిస్థితుల్లోను యూరియా/ డిఏపి ఇతర ఎరువుల యొక్క లేదా ఇతర ప్లాస్టిక్ సంచులలో… ఎట్టి పరిస్థితుల్లోనూ పత్తిని మార్కెట్ కి తీసుకుపోరాదు. పత్తిని లూజుగా మాత్రమే వాహనాలలో తీసుకువెళ్లాలి . లేనిచో, తప్పనిసరి పరిస్థితిలో, పాత చీరలలో గాని/నూలుతో తయారుచేసిన దుప్పట్లలో గాని కట్టి తీసుకొని వెళ్ళాలి. పత్తి ఏరుతున్నపుడు కూలీలు తప్పనిసరిగా నూలు బట్టలు లేదా పాత చీరలు ఉపయోగించి పత్తి తీసి ఇంటికి తెచ్చినప్పుడు కూడా తప్పనిసరిగా నూలు చీరలు/ దుప్పటలు వాడవలెను . లేకపోతే, ప్లాస్టిక్ సంచులకు సంబంధించిన, చిన్న చిన్న ముక్కలు, పత్తిలో కలిసిపోయి , తద్వారా నాణ్యత తగ్గిపోయి, రైతుకు చెల్లించే పత్తి ధర తగ్గించబడి ,రైతుకు నష్టం వాటిల్లును.మంచి నాణ్యత ఉన్నటువంటి పత్తిని, నాణ్యత లేనటువంటి పత్తిని ఎట్టి పరిస్థితుల్లోనూ, కలపకుండా, విడిగా తీసుకెళ్లినట్లయితే, మంచి నాణ్యత ఉన్నటువంటి పత్తికి మంచి ధర వచ్చి, రైతుకు లాభం వచ్చును. రెండింటినీ కలిపినట్లయితే, మంచి నాణ్యత ఉన్నటువంటి పత్తికికూడా, నాణ్యత లేనటువంటి పత్తి యొక్క ధర రైతుకు చెల్లించబడి, రైతు నష్టపోవును. పై విధంగా నాణ్యమైన పత్తిని రైతు సోదరులు మార్కెట్కు తీసుకువెళ్లినట్లయితే, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్ణయించినటువంటి 8% తేమ కలిగిన, పత్తికి కనీస మద్దతు ధర క్వింటాలుకు, 8110? రైతుకు లభించును.పత్తిని,రైతు మార్కెట్ కు తీసుకు వెళ్లే కంటే ముందే, ఖచ్చితంగా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి(ఏ ఈ ఓ)ని, సంప్రదించి , పంట నమోదు వివరాలలో.. ( కౌలు తదితర వివరాలు సరిచూసుకొని), తర్వాత కపాస్ – కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత మాత్రమే, తదుపరి పత్తి మార్కెట్ కు పత్తిని తీసుకొని వెళ్లవలసినదిగా విజ్ఞప్తి. రైతు పత్తి అమ్మిన తర్వాత, ఆధార్కు లింక్ అయినటువంటి, బ్యాంకు ఖాతాకు మాత్రమే డబ్బులు జమ చేయబడతాయి కాబట్టి, బ్యాంకు ఖాతాకు, ఆధార్ ను ముందస్తుగానే లింక్ చేసుకుని ఉండవలెను.పత్తిని ప్రభుత్వానికి రైతు అమ్మేటప్పుడు, పై నాణ్యత ప్రమాణాలను,నియమ నిబంధనలను.. రైతు సోదరులు ఖచ్చితంగా పాటించి ప్రభుత్వానికి సహకరించవలసిందిగా కోరుచున్నాము.వ్యవసాయ శాఖ వరంగల్ జిల్లా

# శ్రీ ఉగ్ర నరసింహ స్వామి సేవా సొసైటీ"ని స్థాపించిన

-సొసైటీ ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహుని సేవలో నిత్యం నిమగ్నమైనారు

వనపర్తి జిల్లా అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)

పెబ్బేరు మండలం: స్థల పురాణం ఆలయ ప్రత్యేకత ఈ పవిత్ర స్థలంలో శ్రీ ఉగ్ర నరసింహ స్వామి స్వయంగా హిరణ్యకశ్యపుని సంహార సమయంలో తన పాదమును మోపినారని విశ్వసించబడుతుంది. స్వామి పాదం మోపిన ఈ స్థానంలోనే ఆయన శిలారూపంలో ప్రతిష్ఠితుడై దర్శనమిస్తున్నాడు. అనంతరం ఆయన సతీమణులు శ్రీ చెంచు లక్ష్మి, శ్రీ ఆది లక్ష్మి దేవియలు కూడా ఇక్కడే శిలారూపం ధరించి భక్తులను అనుగ్రహిస్తూ క్షేమంగా కాపాడుతున్నారు. ఈ ఆలయం సహజసిద్ధంగా ఏర్పడిన పెద్ద పెద్ద బండరాళ్లతో గోపురం ఆకారంలో నిర్మితమై ఉంది. ఆ గోపురం క్రింద ఉన్న గుహలో శ్రీ ఉగ్ర నరసింహ స్వామి వారు శ్రీ లక్ష్మీ దేవితో సమేతంగా స్వయంభూ రూపంలో దర్శనమిస్తున్నారు. స్వామివారు ఎనిమిది



చేతులతో హిరణ్యకశిపుని సంహరిస్తూ ఉన్న ఉగ్రరూపంలో వెలసి, భక్తుల కోరికలను తీరుస్తూ క్షేమంగా కాపాడుతున్నారు. ఈ విధమైన అరుదైన స్వయంభూ నరసింహ స్వామి దర్శనం మొత్తం



తెలంగాణ రాష్ట్రంలో మరెక్కడా లభించదు. అందుచేత ఈ దేవాలయం అత్యంత పవిత్రమైనదిగా, భక్తులకు అపారమైన ఆధ్యాత్మిక శక్తి ప్రసాదించే స్థలంగా పరిగణించబడుతుంది. సంగినేనిపల్లి గ్రామానికి చెందిన కొంతమంది యువకులు భక్తి భావంతో కలిసి "శ్రీ ఉగ్ర నరసింహ స్వామి సేవా సొసైటీ"ని స్థాపించి, సొసైటీ ఆధ్వర్యంలో లక్ష్మీ నరసింహుని సేవలో నిత్యం నిమగ్నమై ఉన్నారు. ప్రతి అమావాస్య రోజున భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.

# ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తలిస్తున్న వారిపై కఠిన చర్యలు తప్పవు

-: అక్రమ వ్యాపారాన్ని అడ్డుకట్టడమే తమ ఉద్దేశం

-: అక్రమ ఇసుక వ్యాపారంపై ఉక్కు పాదం వేస్తాం

-: పుల్కల్ తాసిల్దార్ వంశీకృష్ణ

( తెలంగాణ పత్రిక న్యూస్ సంగారెడ్డి జిల్లా

పుల్కల్ మండలంలో పలు గిరిజన ప్రాంతాల్లో ప్రభుత్వ భూములనుంచి రాత్రి పగలు తేడా లేకుండా కొందరు దళారులు భార్య ఎత్తున ఇసుక రవాణాల్లో తరలిస్తున్నారు అట్టి విషయాన్ని స్థానిక పుల్కల్ తాసిల్దారు ఈ విషయాన్ని తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన మాట్లాడుతూ వారు ఎంతటి వారైనా ప్రభుత్వ భూముల్లో నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే వారు ఎంతటి వారైనా సహించేది లేదని ఆయన అన్నారు అంతే కాకుండా పుల్కల్ మండల పరిధిలోని ఇసోజిపేట కోదూరు. మిన్పూర్ . తాండ లక్ష్మి సాగర్ గ్రామాల్లో ఉన్న వందల ఎకరాల్లో ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ అట్టి భూముల్లో నుంచి కొందరు దళారులు కలిసి రాత్రి పగలుతేడా లేకుండా ప్రభుత్వ భూముల్లో నుంచి అక్రమంగా ఇసుకను అక్రమంగా విక్రయించి అధిక లాభాలు



పొందడంతో పాటు అట్టి వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా వెదజల్లుతుంది ఒక్కో ట్రాక్టర్కు 6000 నుండి 8 వేల వరకు ఇతర గ్రామీణ ప్రజలకు విక్రయించి అధిక లాభాలు పొందుతున్నారు కావున ఇప్పటికైనా అట్టి దళారులు అక్రమ ఇసుక రవాణాను నిలిపివేయాలని పుల్కల్ ఎమ్మార్వో అన్నారు లేని ఎడల అట్టి అక్రమ ఇసుక వ్యాపారస్తులపై కఠిన చల్లులు తీసుకోవడమే కాకుండా వారిపై కేసులు నమోదు చేసి అట్టి వాహనాలను స్వాధీనం చేసుకుంటామని పుల్కల్ ఎమ్మార్వో అన్నారు కావున ఇప్పటికైనా అక్రమ ఇసుక రవాణా వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని నిలిపివేసి భూగర్భ జలాలను పెంచే విధంగా ప్రయత్నించాలన్నారు లేని యెడల తమ మండలంలో ఉన్న ఫారెస్ట్ లో ఏ ఒక్కరు



కూడా అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండ ఇసుకను తరలిస్తే వారిపై కేసులు నమోదు చేసి వారి వాహనాలను అదుపులోకి తీసుకొని జోగిపేట పట్టణంలో ఉన్న సబ్ కోర్టులో అట్టి వాహనాలను మరియు వాహనదారులపై కేసులు నమోదు చేస్తామని పుల్కల్ తాసిల్దార్ వంశీకృష్ణ అన్నారు కావున ఇప్పటికైనా అక్రమ ఇసుక వ్యాపారస్తులు తన వ్యాపారాన్ని నిలిపివేయాలని ఆయన అన్నారు లేనియెడల వారిపై చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు.

# బుగ్గపాడు సమస్యలు పరిష్కారం కోసం

**-స్వయంగా ప్రజలు, అధికారులతో కలిసి పరిశీలించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్**

సత్తుపల్లి, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)

మండల పరిధిలోని బుగ్గపాడు పంచాయతీ గాంధీనగర్ కాలనీ లో ఆదివాసీ గిరిజన కుటుంబ సోదరుడు బయట కృష్ణ, లక్ష్మి నివాసం లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మంగళవారం సహచరులు, కాంగ్రెస్ నాయకులు కిసర రాంబాబు, బుగ్గపాడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి అల్పాహారం తిన్నారు. డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ శిధిలాస్థలో వున్న క్లస్టర్ బిల్డింగ్ ను అధికారులు తహసీల్దార్, ఎంపీడీఓ ప్రభుత్వ అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు



.బుగ్గపాడు, గాంధీనగర్ కాలనీ,నేపాల్ కాలనీ లో స్లాబులు నుంచి నీరు కురుస్తున్న ఇళ్ల పరిస్థితులను పరిశీలించారు. కనీసం ఇళ్ల స్థలాలు లేని నిరుపేద ప్రజల వివరాలు, వారి సమస్యలు తెలుసుకోవటం జరిగింది. గాంధీనగర్ కాలనీలో ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ సెంటర్ ను పరిశీలించారు. బుగ్గపాడు పంచాయతీ ల్లో ఏళ్ల తరబడి పెండింగ్ లో వున్న పోడు భూమి భూ సమస్యలు పై స్వయంగా రెవిన్యూ అధికారులు, అటవీ శాఖ అధికారులు వివాదం లో వున్న సర్వే నెంబర్ గల భూములు పై సరైన నివేదిక ప్రభుత్వం కు అందించాలి అని అధికారులను ఆదేశించారు. అభివృద్ధిలో వెనకబడ్డ బుగ్గపాడు గ్రామ పంచాయతీ అభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకారం ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి, మంత్రి తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘు రాం రెడ్డి సహకారంతో, సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో అందుతుందని తెలిపారు.

# మంచి మనసున్న వైరా ఎమ్మెల్యే రామదాస్ నాయక్

ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 21:

ఖమ్మం జిల్లా ఏన్కూర్ మండలం రేపల్లెవాడ గ్రామం భగవాన్ నాయక్ తండ నుండి రేపల్లెవాడ గ్రామ సమీపంలోని బిటి రోడ్డు వరకు ఉన్నటువంటి రహదారి సమస్య గురించి గత ప్రభుత్వంలో ఉన్నటువంటి శాసనసభ్యులకు ఎన్ని పర్యాయలు విన్నవించుకున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు గ్రామానికి వచ్చినప్పుడల్లా నేను చేసి పెడతా అని చెప్పుకుంటూ వారి పదవి కాలాన్ని పూర్తి చేసుకున్నారు కానీ రోడ్డు పని మాత్రం పూర్తి చేయలేక పోయారు ఇప్పుడున్న వైరా శాసనసభ్యులు అయినటువంటి మాలోత్ రామదాస్ నాయక్ అన్న నీ



గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి ఒకే ఒక్కసారి తమ గ్రామ సమస్యలను తెలియపరచగా చెప్పిన మరుక్షణమే నేనున్నాను మీ సమస్య కాదు అది నా సమస్య అని చెప్పి మరి అట్టి పనిని రెండు కోట్ల పది లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది ప్రజా నాయకుడు మా రాందాస్ నాయక్ అన్న అని గ్రామ ప్రజలందరూ ఆనందాన్ని వ్యక్తపరచడం తోపాటు గ్రామ ప్రజలందరూ రామదాస్ నాయక్ అన్నకు రుణపడి ఉంటారు అని గ్రామస్తులందరూ తెలియపరచడం జరిగింది ఈ కార్యక్రమంలో అజ్మీర సురేష్ నాయక్ నిమ్మల నరేందర్ నిమ్మల నాగేశ్వరావు తంబళ్ల సామిల్ శాంతారావు ప్రకాష్ సభస్టిన్ విజయరావు భూక్య బద్దు కిషోర నరేష్ కృష్ణ భువనేశ్వర్ రాజు శర్మ కర్యావుల నరసింహారావు వీరభద్రం నిమ్మల రాము గ్రామ యువకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేజీ బీవీలో హెడ్ కుక్ అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నర్సంపేట/ దుగ్గొండి అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక

హెడ్ కుక్-1 అసిస్టెంట్ కుక్-1 పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం. కేజీబీవి దుగ్గొండి. దుగ్గొండి మండలం లోని కేజీబీవి పాఠశాల లో హెడ్ కుక్ పోస్టు అసిస్టెంట్ కుక్ రెండు పోస్టులకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నవి అని ఎం.ఈ. ఓ తెలిపారు. హెడ్ కుక్ పోస్టు-1 పదవ తరగతి పాస్ అయి ఉండాలి. తప్పకుండా స్థానిక మండలం వారు అయి ఉండాలి. 18 నుండి 45 సంవత్సరాలు లోపు ఉండాలి. మహిళలు మాత్రమే అప్లై చేయాలి. సామూహిక వంటలో అనుభవం కల్గి ఉండాలి,అసిస్టెంట్ కుక్ పోస్టు-1 ఏడవ తరగతి పాస్ అయి ఉండాలి. తప్పకుండా స్థానిక మండలం వారు అయి ఉండాలి.18 నుండి 45 సంవత్సరాలు లోపు ఉండాలి.మహిళలు మాత్రమే అప్లై చేయాలి. సామూహిక వంటలో అనుభవం కల్గి ఉండాలి .ఇట్టి దరఖాస్తులకు జత చేయవలసిన ధ్రువీకరణ పత్రములు :హెడ్ కుక్కకు ఎస్ఎస్ సి మెమో ఉండాలి. అసిస్టెంట్ కుక్ కు ఏడవ తరగతి మెమో ఉండాలి,రెసిడెన్సి సర్టిఫికెట్ స్టడీ సర్టిఫికెట్స్ ఆధార్ కార్డు జిరాక్స్,క్యాస్ట్ ఎక్స్రైన్ సర్టిఫికెట్ దరఖాస్తు పై ఫోటో అంటించవలెను,ఈ పోస్టులకు దరఖాస్తులు చివరి తేది 25 అక్టోబర్ 2025, సాయంత్రం 4.00 గంటల లోగా స్పెషల్ ఆఫీసర్ కేజీబీవీ దుగ్గొండి కి అందజేయగలరు. మండల విద్యాశాఖ అధికారి: దుగ్గొండి

# చిన్నారులతో దీపావళి సంబరాలు జరిపిన ప్రిథ్వీరాజ్

పటాన్‌చెరు నియోజకవర్గం అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక

దీపావళి పండుగ సందర్భంగా ప్రేమ, పంచుకోవడమే నిజమైన ఆనందమని తెలియజేస్తూ ప్రిథ్వీరాజ్ చిన్నారులతో కలిసి దీపావళి సంబరాలు జరిపాడు. %వీణ=% ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి దీపావళి పండుగ రోజున అనాధ పిల్లలతో పండుగను జరుపుతూ వస్తున్న ఆయన, ఈ సంవత్సరం కూడా అదే ఆనందాన్ని పునరావృతం చేశాడు.పటాన్‌చెరు నియోజకవర్గంలోని బొల్లార ప్రాంతంలోని డిజైర్ సొసైటీలో నివసిస్తున్న అనాధ చిన్నారులకు




టపాకాయలు పంపిణీ చేసి, వారు ఉత్సాహంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించాడు. ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, "చిన్నారుల చిరునవ్వుకన్నా విలువైనది ఈ ప్రపంచంలో ఏదీ లేదు. వారి ఆనందం నాకు దీపావళి వెలుగుల్లా అనిపిస్తుంది" అన్నాడు. చిన్నారులు కూడా హర్షం వ్యక్తం చేస్తూ, "థాంక్యూ అన్నా హ్యాపీ దీపావళి!" అంటూ కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ఆనందం, సానుకూలతను పెంపొందించడంలో MDR ఫౌండేషన్ చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శప్రాయమని పలువురు అభిప్రాయపడ్డారు.

# పోలీసులు ధైర్యంగా ఉండండి.. అండగా నిలుస్తాం

**-రాష్ట్ర డీ.జీ.పీ శివధర్ రెడ్డి**
**-నిజామాబాద్ లో కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబీకులను పరామర్శించిన డీ.జీ.పీ**
**-పోలీసు అమరవీరుల కుటుంబాలకు ఇళ్ళ పట్టాలు అందజేత**

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)

ప్రభుత్వం, పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా నిలుస్తుందని, ధైర్యంగా ఉండాలని రాష్ట్ర డీ.జీ.పీ శివధర్ రెడ్డి బాధిత కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబీకులకు భరోసా కల్పించారు. నిజామాబాద్ నగరంలో ఇటీవల రియాజ్ అనే నేరస్థుడిని అరెస్టు చేసి తీసుకువస్తున్న క్రమంలో హత్యకు గురైన సీ.సీ.ఎస్ కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ కుటుంబీకులను డీ.జీ.పీ శివధర్ రెడ్డి మంగళవారం సాయంత్రం మల్టీ జోన్ ఐ.జీ ఎస్.చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తదితరులతో కలిసి వారి నివాసానికి వెళ్ళి పరామర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక ఆదేశాల మేరకు తాను వచ్చానని వారికి వెల్లడించారు. కానిస్టేబుల్ ప్రమోద్ కుమార్ హత్యకు గురైన సంఘటన దురదృష్టకరమని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తపర్చారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం కోటి ఎక్స్ గ్రేషియాతో పాటు 300 గజాల ఇంటి స్థలం, పెన్షన్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని ప్రకటించిందని డీ.జీ.పీ గుర్తు చేశారు. అందరితో కలిసి మెలిసి ఉండే సిన్సియర్ పోలీసు ప్రమోద్ కుమార్ ను కోల్పోవడం బాధ కలిగించిందని, బాధిత కుటుంబానికి ప్రభుత్వ పరంగా, తమ శాఖ తరపున అవసరమైన అన్ని సదుపాయాలు, సహాయ సౌకర్యాలు అందేవిధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కమిషనరేట్




కార్యాలయంలో పోలీసు అమరవీరుల 9 కుటుంబాలకు డీ.జీ.పీ బి.శివధర్ రెడ్డి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిలతో కలిసి ఇళ్ళ పట్టాలను పంపిణీ చేశారు. నిజామాబాద్ జిల్లాలో 1989 నుండి ఇప్పటివరకు 18 మంది పోలీసులు అమరులయ్యారని, వారిలో 9 కుటుంబాలకు ఇందల్వాయి మండలం గన్నారం శివారులో 300 గజాల చొప్పున ఇంటి స్థలాలు అందించడం జరుగుతోందని డీ.జీ.పీ వెల్లడించారు. మిగతా 9 కుటుంబాలు కూడా ముందుకు వస్తే, వారికి సైతం అదే ప్రాంతంలో నివేశన స్థలాలు అందించడం జరుగుతుందని సూచించారు. ఈ మేరకు సంసిద్ధత తెలిపిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డికి పోలీసు శాఖ తరపున డీ.జీ.పీ కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలను పరిరక్షించే విధుల్లో నిమగ్నమవుతూ ప్రాణాలు త్యాగం చేసిన పోలీసులు, వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఇందులో భాగంగానే గత ఎంతో కాలం నుండి పెండింగ్ లో ఉంటూ వస్తున్న పోలీసు అమరవీరుల కుటుంబాలకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం గాజులరామారంలో 200 గజాల చొప్పున ఇళ్ళ స్థలాలను పంపిణీ చేసిందని హర్షం వ్యక్తం చేశారు. 2008లో ఆంధ్రా %-% ఒడిశా సరిహద్దు ప్రాంతంలో చోటుచేసుకున్న దుస్సంఘటనలో 33 మంది పోలీసులు అమరులయ్యారని డీ.జీ.పీ గుర్తు చేశారు. ఆ అమరవీరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నివేశన స్థలాలను అందించి, పోలీసు అమరుల త్యాగాలను స్మృతి పథంలో నిలిచిపోయేలా తోడ్పాటును అందించిందని అన్నారు.

**ఆసిఫ్ కు హోంగార్డు ఉద్యోగం ఇవ్వాలి : ఎమ్మెల్యే భూపతిరెడ్డి**

అనేక కేసుల్లో నిందితుడిగా ఉన్న కరుడుగట్టిన నేరస్తుడు రియాజ్ ను పట్టుకునే ప్రయత్నంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సారంగాపూర్ యువకుడు సయ్యద్ ఆసిఫ్ కు వీలైతే పోలీసు శాఖలో హోంగార్డు ఉద్యోగం కల్పించాలని ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రతిపాదించారు. దీనిపై డీ.జీ.పీ శివధర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే రాష్ట్ర పోలీసు శాఖలో హోంగార్డు పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ వెలువరించనుందని, ఆ సందర్భంగా సయ్యద్ ఆసిఫ్ కు హోంగార్డు ఉద్యోగం కల్పించేలా కృషి చేస్తామని అన్నారు. అంతకుముందు సుభాష్ నగర్ లోని పోలీస్ విశ్రాంతి గృహం వద్దకు చేరుకున్న డీ.జీ.పీ శివధర్ రెడ్డిని ఐ.జీ చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, సీ.పీ సాయి చైతన్య తదితరులు పూల మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలుకగా, డీ.జీ.పీ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

# యాచారంలో ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవ వేడుకలు



యాచారం అక్టోబర్ 21(తెలంగాణ పత్రిక):-

మంగళవారం యాచారంలో పోలీస్ అమరవీరుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పునస్కరించుకొని యాచారం పోలీస్ సిబ్బంది,యాచారంలోని జోవియల్ స్కూల్ యాజమాన్యం,వారి విద్యార్థులతో కలిసి యాచారం పోలీస్ స్టేషన్ నుంచి యాచారం చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి పోలీసు అమరుల యొక్క ప్రాణ త్యాగాలను గుర్తించుకుని వారి యొక్క ఆశయాలు ఫలించే విధంగా సమాజానికి దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ఐలు సత్యనారాయణ,ప్రియాంక,పోలీసు సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

**-కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వా న్ పిలుపు**



కామారెడ్డి ,అక్టోబర్ 21, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సింగా జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలియ చేశారు.

# పేకాట ఆడితే కఠిన చర్యలు

**-చిరాగ్ పల్లి ఎస్ ఐ**




మొగుడంపల్లి మండల పత్రిక ప్రతినిధి,తెలంగాణ పత్రిక అక్టోబర్ 21,

సోమవారం జహీరాబాద్ నియోజకవర్గం లోని మొగుడంపల్లి మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో అర్థం రాత్రి బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడేవారి పైన చర్యలు తీసుకొన్నట్లుగా ఎస్ ఐ రాజేందర్ రెడ్డి గారు తెలియజేస్తూ పేకాట ఆడినట్లు తెలిసిన వారి పైన కఠిన చర్యలు తీసుకొని,అవసరం అయితే వారిపైన కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా యువత ఇలాంటి పేకాటలు మరియు ఆన్ లైన్ జూదం, క్రికెట్ బెట్టింగ్ లు ఆడుతూ అత్యాశకు పోయి జీవితాలు పాడుచేసుకోవద్దని సూచించారు. వీటి ద్వారా ఆర్థికంగా నష్ట పోతారన్నారు. అంతేకాకుండా కేసులు నమోదయితే ఉద్యోగ అవకాశాలు, ఇతర అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. పేకాట, ఆన్ లైన్ మట్కా, జూదం, ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడే వారి సమాచారం ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా యువత చెడు అలవాటులకు దూరంగా ఉండాలని అయన తెలియచేసారు.

## ‘ అంబరానంటిన దీపావళి సంబరాలు..



సదాశివనగర్, అక్టోబర్21(తెలంగాణ పత్రిక):

సదాశివ నగర్ మండలం గ్రామాల్లో దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి.సోమవారం దీపావళి పండుగ అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రత్యేక పూజలు,పిండి వంటల విందులతో జనం సందడి చేశారు.సాయంత్రం నుంచి టపాసుల సవ్వడి మొదలైంది.చిన్న పిల్లల దగ్గరి నుంచి ముసలి వారి వరకు టపాసులు పేల్చి సంతోషించారు.ఇక,దీపాల కాంతుల్లో ప్రతీ హిందూ గృహం దేదీప్యమానంగా వెలిగిపోయింది.

## మాజీ జెడ్పీటిసి వారి ఇంట్లో దీపావళి సంబరాలు



ములకలపల్లి అక్టోబర్ 21 తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లిమండల , గ్రామం పరిధి నందు దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని లక్ష్మి పూజ చేసిన మాజీ జెడ్పిటిసి మరియు జిల్లా నాయకులు బత్తుల అంజి బాబు దంపతులు ములకలపల్లి లోని తన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. మాట్లాడుతూ ములకలపల్లి మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని, ప్రజల జీవితాల్లో అందకార చీకట్లు పోయి వెలుగులు నిండాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి బాబు తెలిపారు ఈ కార్యక్రమంలో బత్తుల అంజిబాబు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ం

## క్రికెట్ పోటీ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన జీవన్ రెడ్డి



జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 21

జగిత్యాల రూరల్ మండలం చలిగల్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో పాల్గొన్నారు. మాజీ మంత్రి. జీవన్ రెడ్డి మాట్లాడుతూ మానసిక వికాసానికి తోడు అయ్యేది.దానికి అనుగుణంగా భవిష్యత్ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా జాతీయస్థాయిలో తెలంగాణ రాష్ట్రం క్రీడలు ఆటల పట్ల ప్రాధాన్యత ఇస్తుంది అని తెలియజేసే విధంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగింది.వ్యవసాయ మార్కెట్ రావడం చలిగల్ గ్రామానికి కలిసి వచ్చింది వాణిజ్య కేంద్రంగా మారింది.2009 లో రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి రఘువీరా రెడ్డి విజ్ఞప్తితో ఆరోజు 200 ఎకరాలలో ఒక 25 ఎకరాలలో రాజీవ్ పండ్ల మార్కెట్ ఏర్పాటు ఆరంభం చేయడం జరిగింది. విద్యాలయాలలో కూడా జగిత్యాల నియోజకవర్గంలో చలిగల్ ఒక ప్రాధాన్యత ఉన్నది.ఎడ్యుకేషన్ హబ్ గా చలిగల్ గ్రామం మారుతుంది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయడానికి చలిగల్ గ్రామం లో ఏర్పాటు చేయాలని ప్రతిపాదన పంపడం జరిగింది.చలిగల్ గ్రామానికి క్రీడా మైదానం అవసరం ఉంది.చలిగల్ క్రీడా మైదానం కల్పించే విదంగా కృషి చేస్తాను.చలిగల్ గ్రామం జిల్లా కేంద్రానికి ఒక కూడలిగా మారింది అన్నారు.టోర్నమెంట్ ఏర్పాటు చేసిన ఆర్గనైజర్స్ బృందాన్ని అభినందించారు.యువత మద్యం డ్రగ్స్ లాంటి చెడు అలవాట్లకు బానిస కాకుండ క్రీడల వైపు ప్రోత్సాహించడం అభినందనీయం. రన్నర్ టీమ్ నిరుత్సాహ పొందకుండా భవిష్యత్ లో విన్నర్ గా మారే విదంగా పోటీలో నిలవాలని అన్నారు.విన్నర్ టీమ్ భవిష్యత్ లో ఇంకా ఎన్నో విజయాలు సాధించే విదంగా పట్టుదలతో కొనసాగాలని అన్నారు.

# అధికారుల నిర్లక్ష్యం

-అంతా తన ఇష్టం అంటున్న చిన్నగూడూరు ఎస్ఐ..!

డోర్నకల్ అక్టోబర్ 21 (తెలంగాణ పత్రిక)

ఒకప్పుడు ప్రశాంతంగా ఉన్న చిన్నగూడూరు మండలం ఇప్పుడు వివాదాలకు కేరాఫ్ అడ్రెస్‌గా మారిపోయింది. ఈ పరిణామాలన్నీ ఒకే వ్యక్తి చుట్టూ తిరుగుతున్నాయనే చర్చ మండల వ్యాప్తంగా వినిపిస్తోంది. మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి అధికార దుర్వినియోగం, అనుచిత ప్రవర్తన, మరియు ప్రజలతో అమర్యాద – ఇవన్నీ కలసి చిన్నగూడూరును కాంట్రవర్సీ మండలంగా మలుస్తున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**కాంట్రవర్సీని తానే సృష్టిస్తున్న ఎస్సై?**

ప్రజల వాదన ప్రకారం, ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి తాను చేసే తప్పులను కప్పిపుచ్చుకోవడానికే ఈ మండలాన్ని ఉన్నతాధికారుల దృష్టిలో “కాంట్రవర్సీ మండలం”గా చూపించే ప్రయత్నం చేస్తున్నాడట. ఇక్కడ ఏది చేసినా తప్పే... ఇక్కడ ప్రజలే సమస్య అని అబద్ధపు ఇమె సృష్టించి తన తప్పులను కవరింగ్ చేసుకుంటున్నాడు అని స్థానికులు విమర్శిస్తున్నారు.

**పోలీస్ స్టేషన్లో సీజ్ చేసిన ఇసుక మాయం**

ఠాణా లో సీజ్ చేసిన ఇసుక మాయమైంది, వేలం లేకుండా అమ్మకాలు జరుగుతున్నా చర్యలు కనిపించడం లేదు. ఇక ఆశ్చర్యకరంగా ం పోలీస్ స్టేషన్లో సీజ్ చేసి ఉంచిన ఇసుక కూడా మాయమైందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సీజ్ రికార్డులు లేకుండా ఆ ఇసుక బయటికి వెళ్ళడం, విక్రయమవడం ప్రజల్లో అనుమానాలను రేకెత్తించింది.పోలీస్ స్టేషన్లో సీట్ చేసిన ఇసుకే కనిపించడం లేదు ఇది ఏ చట్టం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.



**వృద్ధ రైతు నీలం శంకరయ్య, తన భార్య నిర్మల కు అన్యాయం**

ఈ వ్యవహారాల మధ్య మరో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. వృద్ధ రైతు నీలం శంకరయ్య అన్యాయం జరిగిందని ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కి వెళ్లగా, అతనిపైనే, అతని భార్యపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహం రేపింది. న్యాయం కోసం వెళ్లిన నేను నిందితుడిని అయ్యాను.

నా భార్యపైన కూడా కేసు పెట్టారు. ఇంత అవమానం జీవితంలో చూడలేదు”అని బాధితుడు నీలం శంకరయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

**భూమి పంచాయతీలో అట్రాసిటీ కేసు ఎలా వర్తిస్తుంది?” –పబ్లిక్ టాక్**

భూమికి సంబంధించిన పంచాయతీల్లో ఎస్సీ, ఎస్టీ చట్టం వర్తింపజేయడాన్ని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. భూ వివాదం అంటే రెవెన్యూ లేదా సివిల్ అంశంఅట్రాసిటీ చట్టం ఇక్కడ ఎలా వర్తిస్తుంది?”అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**జిల్లా ఎస్పీకి ఫిర్యాదు – చర్యలు లేవు**

బాధితుడు నీలం శంకరయ్య ఇప్పటికే జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. ఎస్పీకి కూడా ఫిర్యాదు చేశా కానీ ఇప్పటికీ ఎలాంటి స్పందన లేదు.ఎస్సై మాటే చట్టం అయిపోయింది”అని శంకరయ్య వ్యాఖ్యానించారు.




**ప్రజల్లో ఆగ్రహం – ఉన్నతాధికారుల మౌనం**

మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఎన్ని ఆరోపణలు వచ్చినా ఈ ఎస్సైపై ఎందుకు చర్యలు లేవు?” ఉన్నతాధికారులు కళ్ళు మూసుకున్నారా? లేక మరేదైనా అంతర్యాయం ఉందా? అనే అనుమానాలు గాలిలో తేలుతున్నాయి. ప్రజా సంఘాలు, గ్రామస్థులు, ప్రజా ప్రతినిధులు కలసి ఉన్నతాధికారులు తక్షణ విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**పోలీసులపై ప్రజల నమ్మకం క్షీణిస్తోంది**

ఇటీవలి సంఘటనలతో మండల ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పూర్తిగా తగ్గిపోతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్య చెప్పుకోవడానికి స్టేషన్‌కి వెళ్లిన వారినే ఇబ్బంది పెడితే ప్రజలు ఎవరిపై నమ్మకం పెట్టుకోవాలి? ఇలా కొనసాగితే పోలీసుల పట్ల ప్రజా విశ్వాసం పూర్తిగా కోల్పోతారు” అని ప్రజలు అంటున్నారు. మండల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ప్రజలు మనవి చేస్తున్నారు.

# చదువుతోనే సమాజంలో గుర్తింపు

– సరదాగా మొదలుపెట్టిన అలవాటు వ్యసనం గా మారుతుంది

– యువత దేశానికి పట్టుకొమ్మలు ...వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలి

– డ్రగ్స్ రహిత సమాజానికి యువత, విద్యార్థులు సహకరించాలి

– మణుగూరుడీఎస్పీ వంగా రవీందర్ రెడ్డి

పినపాక, అక్టోబర్ 21(తెలంగాణ పత్రిక)

విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాల సేవనం వల్ల కలిగే అనర్థాలపై పోలీస్ శాఖ నేతృత్వంలో అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల శ్రీవిద్య జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి హాజరై మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్ వినియోగించడం వల్ల కుటుంబాలు రోడ్డున పడుతున్నట్లు తెలిపారు. ఇలాంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. ఉన్నత లక్ష్యంతో విద్యార్థులు, యువత ముందుకు వెళ్లాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించినా, సేవించినా పోలీసులకు గాని, కుటుంబ సభ్యులకు గానీ సమాచారం ఇవ్వాలని కోరారు. డ్రగ్ సేవించే వారిపై అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ వాడకం వల్ల వచ్చే దుష్పరిణామాలు, ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల గురించి హితవు పలికారు.యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు. ఒక వ్యక్తి డ్రగ్స్ కి అలవాటు అయితే మాన్పించడం చాలా కష్టమని డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని, మత్తులో నిద్రిస్తాడని, క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన పోలీసులకు సమాచారం అందివాలని అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు, సామాన్య ప్రజలు పోలీసు వారికి తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని తెలియజేశారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకటేశ్వరరావు , ఎస్సై సురేష్, శ్రీవిద్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నిరోషా రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ రవి ప్రసాద్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ధాన్యం కుప్పను ఢీ కొని తీవ్రంగా గాయపడిన వాహనదారుడు

– రోడ్డుకు అడ్డంగా ధాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు తప్పవు

– లోకేశ్వరం ఎస్సై అశోక్ హెచ్చరిక, సదరు యజమానిపై కేసు నమోదు

లోకేశ్వరం అక్టోబర్ 21 ( తెలంగాణ పత్రిక):

రైతులు రోడ్డుకు అడ్డంగా ధాన్యం ఆరబోయడంతో ధాన్యం కుప్పను ఢీ కొని వాహనదారుడు తీవ్రంగా గాయపడిన ఘటన లోకేశ్వరం మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పిప్రి గ్రామానికి చెందిన పాడిద వినోద్ లోకేశ్వరం మండల కేంద్రంలో జనరల్ స్టోర్ నిర్వహిస్తున్నాడు. ఆదివారం రాత్రి తన షాపు మూసివేసి భార్యాపిల్లలతో ద్విచక్ర వాహనంపై పిప్రికి వస్తున్న క్రమంలో మొహాల సమీపంలో రోడ్డుకు అడ్డంగా ఆరబోసిన మొక్కజొన్న కుప్ప చీకట్లో కనిపించకపోవడంతో అట్టి కుప్పను ఢీ కొని వాహనం అదుపుతప్పి కింద పడిపోయాడు. దీంతో వినోద్ కాలికి తీవ్ర గాయం కాగా భార్య పిల్లలకు స్వల్ప గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వినోద్ ను నిర్మల్ లోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయమై బాధితుని భార్య లత మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో రోడ్డుకు అడ్డంగా దాన్యం ఆరబోసి ప్రమాదానికి కారణమైన నగర్ తండా గ్రామానికి చెందిన రాథోడ్ సుభాష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అశోక్ తెలిపారు. ఇలా రోడ్డుకు అడ్డంగా రైతులు దాన్యాన్ని ఆరబోయటంతో వాటికి అడ్డంగా రాళ్లు, కర్ర మొద్దులు అడ్డం పెట్టటంతో చీకట్లో అవి కనిపించక అమాయకులు ప్రమాదాల బారిన పడుతున్నారని, అంతేకాకుండా ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయని అన్నారు. ఇకనైనా రైతులు ఆలోచించి ధాన్యాన్ని వారి వారి వ్యవసాయ భూమిలో కల్లాలు ఏర్పాటు చేసుకొని ఆరబోసుకోవాలని సూచించారు. లేనియెడల కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



